ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 230 పేజీలు: 10+4 వెల: 6.50




కొత్త రేషన్ కార్డులకు అక్టోబరు నుంచి దరఖాస్తులు

పిసిసి జట్టు కూర్పుపై మహేష్ దృష్టి సారింపు 7


## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు పదేళ్లు సరిపోలేదా?

### డిసెంబర్ 9న మేం ఆవిష్కరిస్తాం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్16:** కెసిఆర్ కుటుంబ సభ్యులంతా ఫామ్‌హౌజ్‌లు కట్టుకున్నారని, వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌజ్‌లు, ఇంకొకరికి పదిఎకరాల్లో ప్రగతి భవన్.. వాస్తు సక్రమంగా లేదని కొత్త సచివాలయం... లక్ష కోట్లు దిగమింగి కాళేశ్వరం, ఇవన్నీ కెసిఆర్ కుటుంబ చరిత్ర అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు అంశం తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. >>2



# రాజీవ్ గాంధీ విగ్రహం ఎవడు తీస్తాడో చూస్తా..

ఈ స్థలం కెసిఆర్ విగ్రహం కోసం ఉంచుకున్నాడు.. బుద్ధుని పక్కన బుద్ధిలేని వాడా..? -సిఎం రేవంత్

సోమవారం సెక్రటేరియట్ ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి, ఉత్తమ్, పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ తదితరులు

### నోరు జారితే మీ ఫామ్‌హౌస్‌లలో జిల్లేళ్లు మొలిపిస్తా

**గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ**

సెక్రటేరియట్ వద్ద రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్



# మహా నిమజ్జనం నేడే

'సాగర్' వైపు కదులుతున్న భారీ గణనాథులు

## హైదరాబాద్‌లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ ఆంక్షలు

### విస్తృత ఏర్పాట్లు చేశాం: సిపి సివి ఆనంద్

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):** హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం సందర్భంగా మంగళ, బుధవారాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలోని పలు ప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున గణేష్ విగ్రహాలు హుసేన్ సాగర్ వైపు రానుండడంతో నగర వ్యాప్తంగా ట్రాఫిక్‌ఆంక్షలను అమలు చేయబోతున్నారు.సిటీలో ట్రాఫిక్ రద్దీని తగ్గిండానికి సహకరించాలని సిటీ సీపీ ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తులు చేశారు. బాలాపూర్ >>2

## ప్రజా పాలన దినోత్సవంగా సెప్టెంబర్ 17

### యేటా నిర్వహణకు గెజిట్ జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 16:** ప్రజాపాలనా దినోత్సవంగా సెప్టెంబర్ 17వ తేదీని ప్రకటిస్తూ ప్రభుత్వ సోమవారం గెజిట్ జారీ చేసింది.1948, సెప్టెంబర్ 17న తెలంగాణ భారత సమాఖ్యలో భాగమైప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలనా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు గెజిట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఇక యేటా సెప్టెంబర్17న ప్రజాపాలనా దినోత్సవం వేడుకలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది.



### వచ్చే పదేళ్లలో 40 వేల మె.వా

# గ్రీన్ పవర్

### సమగ్ర ఇంధన విధానం అభివృద్ధి చేస్తున్నాం

**గుజరాత్ విద్యుత్ సదస్సులో డి. సిఎం భట్టి**

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** వచ్చే 10 ఏళ్ల నాటికి తెలంగాణ రాష్ట్రంలో 40 వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు డిప్యూటీ సిఎం, విద్యుత్ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క తెలిపారు. 300 రోజులకు పైగా ఉండే సూర్యరశ్మితో సుమారుగా 26.4 గిగావాట్ల సామర్థ్యం అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. గుజరాత్‌లో సోమవారం జరిగిన ప్రపంచ 4వ పునరుత్పాదక విద్యుత్ పెట్టుబడిదారుల సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ >>2



# దేశంలో 17 సోలార్ సిటీలు

### ప్రపంచంలో మూడో స్థానానికి భారత్‌ను తేవడమే లక్ష్యం

### అయోధ్యను మోడల్ సోలార్ సిటీగా మారుస్తున్నాం..

**గ్లోబల్ రెన్యువబుల్ ఎనర్జీ సదస్సులో ప్రధాన మంత్రి మోడీ**

**గాంధీనగర్,సెప్టెంబరు 16:** ప్రజలు ఎంతో నమ్మకంతో మాకు మూడోసారి అధికారాన్ని కట్టబెట్టారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచంలోని ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను మూడోస్థానంలో నిలబెట్టే సంకల్పంతో 140 కోట్ల మంది భారతీయులు పనిచేస్తున్నారని అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో గ్లోబల్ రెన్యువబుల్ ఇన్వెస్టర్స్ సదస్సును ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. దేశ మిషన్ విజన్‌లో ఈకార్యక్రమం ఒకభాగం అని 2047కు భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా చేయాలనే మా కార్యాచరణలో ఇదికూడా ఒకటని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో తీసుకున్న నిర్ణయాల్లో మా ప్రణాళికకు సంబంధించినట్రైలర్ కనిపిస్తుందని దేశప్రగతికి సంబంధించి ప్రతిరంగానికి చెందిన సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించామని మోడీ అన్నారు. దేశంలో మొట్టమొదటి సోలార్ పవర్‌పాలసీని రూపొందించిన రాష్ట్రం గుజరాత్ అన్నారు. ఈపాలసీని జాతీయ స్థాయికి తీసుకెళ్లామని, కొన్ని రాష్ట్రాల్లో సోలార్‌పవర్‌గురించి చర్చలుకూడా జరగని సమయంలో ఈరాష్ట్రం సోలార్‌ప్లాంట్లను >>2





సోమవారం అహ్మదాబాద్‌లో మెట్రోను ప్రారంభించిన అనంతరం రైలులో ప్రయాణించిన ప్రధాని మోదీ

# మహా నిమజ్జనం నేడే

>> నుంచి గుర్రం చెరువు ట్యాంక్‌పై కట్టమైసమ్మ ఆలయం దగ్గర గణేష్ విగ్రహ ఊరేగింపు హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశిస్తుందని కమిషనర్ తెలిపారు. చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్, ఎంబీఎన్ఆర్ ఎక్స్‌రోడ్డు మీదుగా మొహంజామార్కెట్, అబిడ్స్ ఎక్స్ రోడ్, బషీర్‌బాగ్, లిబర్టీ ఎక్స్‌రోడ్స్,ఎన్టీఆర్‌మార్గ్, పీవీఎన్ఆర్‌మార్గ్‌లో అంబేద్కర్ విగ్రహం వైపు వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే సికింద్రాబాద్ వైపునుంచి వచ్చే వినాయక విగ్రహ ఊరేగింపులు సంగీత్, ప్యాట్నీ, ప్యారడైజ్, ఎంజీరోడ్డు, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లెస్ రోడ్డుకు వెళ్ళనున్నాయి. ఇక చిలకలగూడ కూడలి నుంచి వచ్చే విగ్రహాలు గాంధీ ఆసుపత్రి, ఆర్టీసీ క్రాస్‌రోడ్డు, నారాయణగూడ ఫ్లైఓవర్, వైజంక్షన్,హిమాయత్‌నగర్ నుంచి లిబర్టీ వైపు వెళతాయని పోలీసులు సూచించారు. దీంతో పాటు ఉప్పల్ నుంచి వచ్చే గణేష్ ఊరేగింపులు రామంతపూర్, శ్రీరమణ జంక్షన్,6 నంబర్, తిలక్‌నగర్, ఓయూ, విద్యానగర్ జంక్షన్, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పుర జంక్షన్ మీదుగా వెళ్తారి. ఈ ఊరేగింపులు నారాయణగూడ వైఎంసిఏ జంక్షన్‌కు చేరుకుని ఆర్టీసీక్రాస్ రోడ్డునుంచి వచ్చే ఊరేగింపుతో కలవనుంది.దీంతో పాటు దిల్‌సుఖ్‌నగర్ నుంచి వచ్చే గణేష్ విగ్రహాలు ఐఎస్‌సదన్, సైదాబాద్,చంచల్‌గూడ నుంచి వచ్చే ఊరేగింపుతో నల్గొండ ఎక్స్‌రోడ్డులో కలువనుందని పోలీసులు తెలిపారు. ఇక తార్నాక వైపు వచ్చే విగ్రహాలు ఉస్మానియా విశ్వవిద్యాలయం, దూర విద్యాకేంద్రం రోడ్డు, అడిక్‌మెట్ వైపు వెళ్లి విద్యానగర్ మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు వెళ్ళనున్నాయి. ఇక ఎర్రగడ్డ నుంచి వచ్చే విగ్రహాలు ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట,పంజగుట్ట, ఖైరతాబాద్ మీదుగా మొహిదీపట్నం వైపునుంచి వచ్చే ఊరేగింపు నిరంకారిభవన్ వద్ద చేరి ఎన్టీఆర్ మార్గ్ వరకు వెళ్లనున్నాయి. అలాగే టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్ ప్రాంతాలనుంచి వచ్చే గణేష్ విగ్రహాలు సీతారాంబాగ్, బోయిగూడ కమాన్, గోషామహల్, మాలకుంట జంక్షన్ మీదుగా వెళ్లి ఎంజెఎం దగ్గర ప్రధాన ఊరేగింపులో కలుస్తాయని పోలీసులు తెలిపారు. ఆయా ప్రాంతాలలో వినాయక విగ్రహాల ఊరేగింపులు నేపథ్యంలో సాధారణ ప్రజలు ఆ రహదారులకు వెళ్లకుండా ప్రత్యామ్నాయ రహదారులలో ప్రయాణించేలా చూసుకోవాలన్నారు...

వరుసగా సెలవులు రావడంతో గత రెండు రోజులుగా ఖైరతాబాద్ గణనాథుడిని రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు దర్శించుకున్నారు. వినాయకుని షెడ్ తొలగించడంతో పాటు చుట్టూ ఉన్న పందిరితొలగించే క్రమంలో రక్షణ చర్యలలో భాగంగా సోమవారం దర్శనం నిలిపివేస్తున్నట్లుగా ప్రకటించి నప్పటికీ కొంతమందికి సమాచారం అందక వేలాదిగా ఖైరతాబాద్‌కు సోమవారం కూడా తరలివచ్చారు. దీంతో ఖైరతాబాద్, లక్డీకాపూల్ ప్రాంతాలన్నీ జనాలతో నిండిపోయాయి.అలాగే వినాయకుని నిమజ్జనం త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు ఏ ఒక్క అవకాశాన్ని విడవకుండా అన్ని ఏర్పాట్లు యుద్ధప్రాతి పదికన పూర్తిచేశారు.ఇప్పటికే మండపంతో పాటు వినాయకుని చుట్టూ ఉన్న కర్రలను పూర్తిగాతొలగించారు. నిమజ్జనం సందర్భంగా ఎన్టీఆర్‌మార్గ్, పీపుల్స్ ప్లాజాతో పాటు ట్యాంక్‌బండ్‌లోనూ అన్ని ఏర్పాట్లు అధికారులు చేశారు. ట్యాంక్‌బండ్‌కు దగ్గరగా వచ్చిన తర్వాత ఆయా శోభాయాత్ర నిర్వాహకులు సంగీత సాధనాలను బంద్ చేయాలని సూచిస్తున్నారు. పోలీసులు, నిమజ్జన అధికారులు చేసే విన్నపాలు సరిగ్గా చేరాలంటే ఖచ్చితంగా వీటిని బంద్ చేయాలని అధికారులు కోరుతున్నారు. శోభాయాత్ర ఉత్సవాలలో భాగంగా మండపాల వద్ద విగ్రహాలను లిఫ్ట్‌చేసేందుకు ఒక్కో ఏసీపీ డివిజన్‌కు మూడు క్రేన్‌ల చొప్పున అధికారులు కేటాయించారు. మొత్తం నగరంలో 64 చోట్ల ట్రాఫిక్ డైవర్షన్లు ఉంటాయని ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్ వెల్లడించారు. ట్యాంక్‌బండ్ దగ్గర 8 చోట్ల ట్రాఫిక్ సదుపాయం కల్పించామన్నారు. ఉదయం 6 గంటల నుంచి బుధవారంఉదయం 8 గంటల వరకు ఆంక్షలు ఉంటాయని తెలిపారు.సిటీలోకి భారీ వాహనాలకు అనుమతిలేదని ఆయన వివరించారు.

## రాజీవ్‌గాంధీ విగ్రహం ఆవిష్కరణపై నిరసనలకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్

### నేడు తెలంగాణ తల్లి విగ్రహాల పాలాభిషేకాలకు పిలుపునిచ్చిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్16:** రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణ తల్లి విగ్రహాలకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పాలాభిషేకాలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో రాజకీయ దురుద్దేశంతోనే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచారని ఆయన ఆరోపించారు. తెలంగాణ తల్లిని అవమానించేలా సిఎం రేవంత్‌రెడ్డి వైఖరి ఉందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి,సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలే బుద్ది చెబుతారన్నారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్‌రెడ్డి గుర్తించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

## వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి

### సిఎంకు హరీష్ బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్16:** తెలంగాణలోని విద్యా వ్యవస్థ, గురుకులాలు,సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు ప్రాధాన్యత ఇచ్చిన కెసిఆర్, రాష్ట్రంలో విద్యావ్యవస్థ,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. పేద,మధ్యతరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్న ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేశారన్నారు. అందుకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి నాణ్యమైన విద్య అందించిందని పేర్కొన్నారు. కానీ, 9 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకుందన్నారు.

# ఎవడు తీస్తాడో చూస్తా..

>> తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహమా? అంటూ కెటిఆర్ సహా బిఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో బదులిచ్చారు. అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా? అని బిఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు? కెసిఆర్‌కు తీరిక లేదా? ఆయన విగ్రహం పెట్టడానికి ఇక్కడ స్థలం ఉంచుకున్నాడు. బుద్దిని పక్కన బుద్ధి లేని వాని విగ్రహం పెట్టాలని ఈ స్థలాన్ని రిజర్వ్ చేసి పెట్టిర్రు, రాజీవ్ విగ్రహాన్ని ఎవరు తొలగిస్తారో రండీ చూసుకుందాం. తొలగించే టైంచెప్పండీ అని సిఎం సవాల్ చేశారు. రాజీవ్‌గాంధీ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాను, డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో ఆవిష్కరిస్తామని వెల్లడించారు. తెలంగాణను మొత్తం దోచుకోవాలని కెసిఆర్ కుటుంబం భావిస్తోందని, కానీ కాంగ్రెస్ కార్యకర్తలు బండకేసి కొడతారని వాళ్లు ఊహించలేదని అన్నారు. 'ఆయన ఇంకా షాక్ నుంచి తేరుకోలేదు. ఫాంహౌస్‌లో ఆయనకు రెగ్యులర్‌గా షాక్ ట్రీట్‌మెంట్‌లు జరుగుతున్నాయి. ఎందుకంటే... అధికారం పోయింది. ప్రజాపాలన వచ్చింది. గడీలు బద్దలైపోయాయి. ఇవాళ వాళ్ల బతుకులు దివాళా తీశాయి అనే వాస్తవాలు ఆయనకు ఇంకా అర్థం కావడం లేదు, కొంతమంది చిల్లరమల్లరగాళ్లను రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై మాట్లాడిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలారా అప్రమత్తంగా ఉండాలి,ఈ కాలకేయ ముఠా మిడతల దండుగా మళ్లీ గ్రామాల మీదికి రాబోతోంది, మిడతల దండును తెలంగాణ పొలిమేరకు తరమాలి అని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

అధికారం పోయినా బిఆర్ఎస్ నేతలకు మదం దిగలేదని వ్యాఖ్యానించారు. కొందరు సన్యాసులు, కుటుంబ రాజకీయాలు, వారసత్వ రాజకీయాలు అని పదే పదే అంటున్నారు.తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదవులు పొందలేదా?. కెసిఆర్ సిఎంగా, కొడుకు,అల్లుడు మంత్రులుగా వ్యవహరించలేదా? అని ప్రశ్నించారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ఇందిరాగాంధీ ఏ పదవి కూడా తీసుకోలేదని వివరించారు. బ్యాంకులను ప్రభుత్వపరం చేసి పేదలకు ఇందిరాగాంధీ మంచి చేశారు' అని పేర్కొన్నారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా? దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా? అని అన్నారు. రాజీవ్‌గాంధీ దేశానికి టెక్నాలజీని పరిచయం చేసి సాంకేతిక విప్లవం తీసుకురావడం వల్లే ఇప్పుడు మనం ప్రపంచంతో పోటీ పడగలుగుతున్నాం. ఆయన వల్లే కెటిఆర్ ఐటీ చదివి అమెరికా వెళ్లారు' అని పేర్కొన్నారు. కంప్యూటర్లు రాకపోతే గుంటూరులో ఇడ్లీ,వడ అమ్ముకునేవాడివి లేకపోతే సిద్దపేటలో చాయ్ అమ్ముకునేవావడివి అని ఎద్దేవా చేశారు. నువ్వు ఐటీ శాఖ మంత్రిని అయ్యావు అంటే అది రాజీవ్‌గాంధీ చొరవే, రాజీవ్‌గాంధీ మరణం తర్వాత సోనియా గాంధీ,రాహుల్‌గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియాగాంధీ కాదా? గాంధీ కుటుంబం గురించి కెసిఆర్ కుటుంబానికి తెలుసా? అని ప్రశ్నించారు.త్యాగం అంటే సోనియాగాంధీది... వీళ్లు చేసింది కూడా ఓ త్యాగమేనా అని పేర్కొన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో రాజీవ్ విగ్రహం సాక్షిగా చెబుతున్నా... మీ ఫామ్ హౌస్‌లలో జిల్లేళ్లు మొలవాల్సిందే,. అప్పటి వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరని హెచ్చరించారు.

దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అన్నారు.'రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మాగాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్‌గాంధీ, 72,73 రాజ్యాంగ సవరణల ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చింది రాజీవ్‌గాంధీ అని, ఐదేళ్లపాటు మహిళలకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వని సన్నాసులకు మహిళల ఆత్మగౌరవం గురించి ఎలా తెస్తుంది? అని ప్రశ్నించారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారు. త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది.

రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు,స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి,స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ, ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. నెహ్రూ నేతృత్వంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ హోంమంత్రిగా పనిచేశారని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అవినీతి పరులకు గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత లేదని, ఎక్స్‌లో ట్వీట్ చేసేవాళ్లు ఈ విషయాలు గుర్తు పెట్టుకోవాలని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు,సీతక్క,కొండా సురేఖ,రాజనర్సింహ,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ప్రభుత్వ సలహాదారులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, పిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు.


సోమవారం కమాండ్ కంట్రోల్‌లో నిమజ్జనంపై సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో సిపి ఆనంద్

## నిమజ్జనం ఏర్పాట్లు, పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్‌లో సిఎం రేవంత్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్16:** సోమవారంనాడు హుస్సేన్‌సాగర్‌లో గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లు,పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిఎంరేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు. హైదరాబాద్ సీపీ ఆనంద్,ఇతర పోలీసు అధికారులు హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు సిఎంకు పోలీసు అధికారులు వివరించారు. ట్యాంక్ బండ్‌తో పాటు ప్రధాన మండపాలు,చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సిఎం సూచించారు. పర్యవేక్షణతో పాటు ప్రతి గంటకు ఒకసారి సిబ్బందికి కమాండ్ కంట్రోల్ నుంచి సూచనలు ఇచ్చి అప్రమత్తం చేయాలని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టాలని సిఎం పేర్కొన్నారు. బ్లైండ్ స్పాట్స్,హాట్ స్పాట్స్‌లకు సంబంధించి రికార్డ్ మెయింటెన్ చేయాలని సిఎం ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.


సోమవారం గాంధీనగర్‌లో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నుంచి ఎంఒయు మార్చుకుంటున్న డి.సిఎం భట్టి

## వచ్చే పదేళ్లలో 40 వేల మె.వా గ్రీన్ పవర్

>> గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సమగ్ర ఇంధన విధానాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. బలమైన గాలులు వీచే మొదటి 8 రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని, 150 మీటర్ల వద్ద సుమారు 54 గిగావాట్ల గాలి సామర్థ్యం కలిగి ఉందన్నారు. వీటితో పాటు, రిజర్వాయర్లు, గనులు తదితర వాటి ద్వారా పంపుడ్ స్టోరేజీ ప్రాజెక్టులను చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ఇతర గ్రీన్ పవర్ సంభావ్యతలో హైడ్రోజన్, జియో థర్మల్ దాదాపు 1500 నుండి 3000 మెగావాట్లు, 250 మెగావాట్ల మినీ హైడల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి వీలుందని పేర్కొన్నారు. స్థిరమైన, విశ్వసనీయమైన గ్రీన్ పవర్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు గ్రీన్ పవర్ ఎనర్జీ పాలసీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి వివిధ రంగాల్లోని ఇన్వెస్టర్లు, ఆవిష్కర్తలను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ డైనమిక్ ఆర్థిక వ్యవస్థ, ఐటీ, ఫార్మసిటికల్స్ తయారీ వంటి అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలతో రాష్ట్ర ప్రభుత్వం నాయకత్వం వహించే లక్ష్యంగా కలిగి ఉందన్నారు. పెరుగుతున్న ఇంధన అవసరాలను సమతుల్యం చేయడం స్థిరత్వానికి ఒక నిబద్ధతగా తెలిపారు. రాష్ట్రంలో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సిటీ, ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్‌ను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇవి గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవకాశం కల్పిస్తాయన్నారు. తెలంగాణలో ఉన్న వనరులు, నైపుణ్య కార్మికులు, టి పాస్ వంటి వ్యాపార అనుకూల సంస్థలు గ్రీన్ పవర్ రంగంలో కంపెనీలు అభివృద్ధి చెందడానికి మంచి అవకాశాలను అందిస్తున్నాయని వెల్లడించారు.

**ఔత్సాహికులతో భేటీ**

అనంతరం దాదాపు 40 మంది ఔత్సాహిక పెట్టుబడిదారులు, కంపెనీల ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో మరో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ఇందులో నిర్ణయించారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు జర్మనీ, టాటా పవర్, సెం కార్ప్, వెల్‌స్పన్, రెన్యూ పవర్, ఇండియన్ ఆయిల్, ఐఐటి బాంబే వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు ఆసక్తి కనపరచారు.

## వారం - వర్జ్యం

తేది : 17-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి ఉ.11.44
శతభిష మ.1.53
వర్జ్యం : రా.7.30-8.55
దు.ఉ.8.31-9.20, (2) రా.11.10-11.59
శుభసమయం : ఉ.7.30-9.00,
(2) సా.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగ సమస్యలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**వృషభం :** అనుకున్న పనులు నిదానంగా పూర్తిచేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా వుండవు.

**మిథునం:** తొందరపాటు మాటలతో సన్నిహితులను దూరం చేసుకుంటారు. వివాహ ప్రయత్నాలు సాగిస్తారు.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలుతీరి ఊరటచెందుతారు. వృత్తి- వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** అన్ని విషయాలలో మౌనంగా వుండటం అన్నివిధాల శ్రేయస్కరం. ప్రయాణాలు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలుపొందుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**తుల :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడతాయి.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు కొంతవరకు పరిష్కరించుకుంటారు.

**మకరం:** రుణబాధలు ఎక్కువై చికాకులుపెడతాయి. ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం తగదు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన సౌఖ్యం.

**మీనం :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## దేశంలో 17 సోలార్ సిటీలు

>> ప్రారంభించిందని ప్రధాని పేర్కొన్నారు. అయోధ్యరాముడి జన్మస్థానం ఆయనది సూర్యవంశం. అక్కడ భారీ ఆలయం నిర్మించాం. ఇపుడు ఆ నగరాన్ని మోడల్ సోలార్ సిటీగా మార్చేలా అడుగులు పడుతున్నాయని అన్నారు. అలాగే మేం దేశవ్యాప్తంగా మరో 17 నగరాలను గుర్తించామని అవికూడా సోలార్ సిటీలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. వాతావరణ మార్పు అనే అంశం ప్రచారంలో లేకముందే దీనిపై మహాత్మాగాంధీ ప్రపంచాన్ని అప్రమత్తంచేసారని, మన అవసరాలు తీర్చడానికి తగినన్ని వనరులు ఈపుడమి మనకు అందిస్తోందని, కానీ దురాశను తీర్చడానికి కాదని మహాత్ముడు చేసే బోధనలను ఆయన గుర్తుచేసారు. గ్రీన్ ఫ్యూచర్, నెట్ జీరో అనేవి కేవలం పదాలుకాదు. అవిభారత్‌నిబద్ధత. ఒక అభివృద్ధిచెందుతున్న దేశంగా మేం వాటిని విస్మరించవచ్చని, అయితే మానవాళి భవిష్యత్తు గురించి చింతించే మనుషులం మనం అని అన్నారు. నేటిభారతం రాబోయే వెయ్యిసంవత్సరాలకు పునాది వేస్తోందన్నారు. మా లక్ష్యం అగ్రస్థానానికి వెళ్లడం మాత్రమేకాదు అక్కడ కొనసాగడంకూడా అని పునరుత్పాదక ఇంధనవనరుల ఆవశ్యకత గురించి మోడీ వివరించారు. అంతకుముందు సూర్యఘర్ లబ్దిదారులతోప్రధానిమోడీ ముచ్చటించారు. పీఎం సూర్యఘర్‌గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆ పథకం ద్వారా ప్రతి ఇల్లు విద్యుదుత్పత్తిచేయాలని దాంతోప్రతి ఇంట్లో ఏటా రూ.25వేలు ఆదాచేయవచ్చని కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు. గ్లోబల్ రెవన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. తెలంగాణనుంచి డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోడీ చంద్రబాబు ఇతరప్రతినిధులవద్దకు వెళ్లి పలకరించారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 16/09/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 783667
2nd Prize Rs.7000/- 57214
3rd Prize Rs.3500/-
06837 11104 37335 51409 52170
57952 70376 79166 89762 98329
4th Prize Rs.200/-
0914 3384 4450 4474 6610
6723 6731 6904 8832 9700
5th Prize Rs.100/-
1106 2125 5235 6017 6054
6370 7326 7631 7877 8219
6th Prize Rs.50/-
0222 1603 3553 4717 7290 8476
0327 1787 3611 4912 7339 8607
0404 1846 3803 5204 7457 8742
0405 1890 3825 5326 7464 8782
0416 1943 3947 5440 7470 8921
0492 2082 3985 5600 7527 9001
0544 2124 4126 5632 7539 9022
0576 2278 4165 5906 7636 9055
0723 2451 4205 5999 7652 9252
0831 2515 4274 6352 7739 9261
0857 2667 4503 6398 7742 9516
0895 3033 4509 6512 7829 9578
0988 3157 4569 6759 8120 9754
1111 3162 4573 6772 8189 9850
1195 3357 4578 6922 8203 9879
1381 3366 4597 7035 8278
1396 3462 4669 7112 8456

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 393461
2nd Prize Rs.7000/- 87989
3rd Prize Rs.3500/-
02864 05098 12330 15777 25082
53544 62793 66657 69407 71417
4th Prize Rs.200/-
0188 0422 0986 1153 3097
3425 3804 7451 7814 9530
5th Prize Rs.100/-
0401 0910 2396 5314 6135
6414 6678 7353 7584 9462
6th Prize Rs.50/-
0040 1577 3814 6078 7208 8698
0074 1681 3836 6104 7223 8705
0152 1900 3875 6193 7303 8739
0522 1925 3917 6225 7346 9030
0548 1941 4110 6368 7444 9209
0569 2090 4200 6379 7504 9310
0577 2202 4245 6420 7505 9436
0805 2327 4503 6540 7602 9451
0841 2436 4809 6555 7683 9554
1143 2717 5211 6628 8044 9627
1220 2774 5324 6662 8113 9641
1257 3003 5405 6705 8146 9733
1276 3121 5625 6721 8280 9789
1324 3526 5786 6790 8315 9841
1452 3563 5804 6843 8519 9946
1453 3591 5979 7022 8576
1507 3651 6050 7111 8583

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 197514
2nd Prize Rs.7000/- 17887
3rd Prize Rs.3500/-
07952 31239 40018 49784 52216
77884 94443 94752 96372 97047
4th Prize Rs.200/-
0078 0215 0483 2414 2637
2859 4600 5577 7593 9275
5th Prize Rs.100/-
1360 2862 3489 4551 4702
5193 5393 7305 8143 8874
6th Prize Rs.50/-
0048 2204 3834 5688 7341 8664
0129 2517 4031 5746 7549 8710
0293 2671 4094 5921 7603 8734
0308 2681 4155 5995 7642 8840
0312 2711 4229 6030 7828 8962
0584 2799 4271 6060 7869 9098
0612 2805 4765 6139 7898 9213
0621 2808 4966 6141 7902 9357
0641 2839 5171 6160 7942 9397
0677 3233 5282 6171 8051 9444
0751 3330 5302 6316 8334 9470
1046 3365 5480 6410 8402 9547
1158 3388 5493 6643 8459 9576
1217 3406 5507 6830 8520 9597
1280 3495 5603 6862 8591 9977
1679 3568 5611 6889 8617
1847 3789 5672 7084 8630

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 255293
2nd Prize Rs.7000/- 11068
3rd Prize Rs.3500/-
12040 14908 20702 26704 34488
46290 57785 61430 69908 87174
4th Prize Rs.200/-
0029 0506 2707 3958 5892
6068 6830 8271 8354 9563
5th Prize Rs.100/-
1192 1561 2325 3181 4011
4623 5457 5533 6719 9200
6th Prize Rs.50/-
0038 1347 3031 5016 6734 8382
0119 1375 3059 5138 6828 8397
0125 1858 3279 5192 6877 8600
0315 1921 3479 5273 7024 8629
0379 1938 3510 5692 7048 9030
0434 2141 3539 5836 7183 9121
0525 2220 3764 5902 7237 9142
0695 2447 3811 6080 7262 9231
0718 2493 4255 6114 7309 9261
0892 2507 4358 6118 7579 9293
0957 2716 4518 6243 7689 9393
0969 2719 4526 6278 7800 9656
1002 2759 4550 6370 7978 9707
1109 2765 4604 6399 8052 9740
1117 2828 4607 6409 8105 9978
1132 2839 4754 6653 8232
1211 2962 4847 6666 8282

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 507008
2nd Prize Rs.7000/- 03396
3rd Prize Rs.3500/-
06952 09223 25898 30384 32525
38180 38429 43680 58100 84536
4th Prize Rs.200/-
0541 2653 4819 5636 5859
6638 7282 8057 8580 8650
5th Prize Rs.100/-
2463 2962 4023 5264 5424
5857 6793 7601 7713 7802
6th Prize Rs.50/-
0106 2540 4112 5897 6870 8630
0128 2571 4147 6056 6879 8680
0138 2659 4282 6068 7161 8686
0157 2825 4291 6111 7325 8798
0237 2887 4547 6134 7487 8867
0256 2969 4597 6149 7519 8958
0420 3027 4867 6151 7736 9001
0787 3102 4876 6175 7740 9211
0849 3157 5003 6242 7853 9474
0871 3266 5119 6383 7856 9559
0929 3356 5453 6402 7895 9581
0954 3497 5478 6444 7920 9588
1432 3611 5551 6609 7936 9652
1435 3705 5680 6622 8012 9737
1616 3858 5790 6676 8091 9881
2141 3968 5825 6792 8191
2186 4058 5842 6841 8338

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 571585
2nd Prize Rs.7000/- 76163
3rd Prize Rs.3500/-
06360 27379 31785 42384 43767
47895 72829 73019 76156 95443
4th Prize Rs.200/-
0157 1424 1583 1846 6118
7518 7968 9250 9458 9970
5th Prize Rs.100/-
0810 1203 2417 4518 4868
4959 6323 7738 7922 9023
6th Prize Rs.50/-
0008 1365 2761 4619 6718 8034
0057 1533 2885 4646 6861 8095
0158 1631 3303 4664 6926 8142
0199 1749 3405 4994 6975 8388
0266 1825 3408 5049 7011 8951
0540 1877 3778 5088 7085 8956
0741 1958 3827 5121 7164 9180
0745 1960 3939 5167 7282 9244
0753 2284 4110 5283 7300 9413
0894 2313 4247 5616 7374 9426
0962 2416 4329 5760 7388 9520
1016 2423 4344 5837 7462 9689
1037 2472 4374 5958 7607 9694
1048 2487 4394 6127 7748 9748
1149 2498 4458 6191 7783 9772
1254 2655 4496 6301 7809
1316 2758 4610 6570 7892

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 584100
2nd Prize Rs.7000/- 51927
3rd Prize Rs.3500/-
18876 23351 23896 29882 45214
55867 59999 70416 74178 81814
4th Prize Rs.200/-
0401 0493 1007 2155 2542
3438 3795 3856 8299 8947
5th Prize Rs.100/-
0861 2065 2101 2623 3503
4518 4820 6063 7500 8873
6th Prize Rs.50/-
0118 2044 3876 5200 7349 9158
0163 2214 3952 5373 7460 9174
0481 2287 3956 5581 7594 9206
0494 2474 3970 5744 7744 9263
0658 2479 4075 5806 7938 9422
0739 2674 4147 5847 8241 9526
0915 2733 4211 5886 8259 9545
0932 2797 4292 5935 8310 9597
0980 2865 4304 5953 8567 9666
1106 2991 4313 6279 8592 9697
1131 3086 4369 6402 8603 9822
1458 3137 4579 6497 8662 9877
1520 3318 4829 6957 8881 9948
1533 3555 4841 7185 8906 9977
1694 3628 4935 7195 8993 9980
1765 3766 4996 7255 9077
1939 3782 5106 7297 9124

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 683342
2nd Prize Rs.7000/- 64382
3rd Prize Rs.3500/-
08471 19750 21355 24485 44125
68431 70143 76400 85021 98229
4th Prize Rs.200/-
0598 1569 2909 3201 3969
4330 7436 8566 9338 9914
5th Prize Rs.100/-
2538 4075 5477 5796 5955
6612 6688 8429 9078 9642
6th Prize Rs.50/-
0162 1887 3484 4953 6938 8248
0209 1937 3506 4992 6945 8658
0266 1996 3545 5017 6949 8679
0278 2087 3579 5113 6981 8703
0324 2117 3616 5133 7035 8728
0642 2256 3636 5175 7186 8732
0702 2334 3854 5208 7223 8942
0872 2386 3884 5337 7394 8976
0969 2464 4153 5496 7472 9067
1015 2475 4281 5600 7600 9090
1282 2536 4401 5922 7607 9176
1427 2813 4447 6142 7652 9289
1532 2825 4778 6156 7906 9549
1562 3087 4822 6280 7963 9661
1703 3323 4847 6561 7968 9906
1848 3428 4891 6757 8173
1850 3455 4926 6877 8219

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 194496
2nd Prize Rs.7000/- 77518
3rd Prize Rs.3500/-
01074 01721 05851 16844 22182
44263 47090 67750 69681 72415
4th Prize Rs.200/-
2204 2416 2461 5418 5961
6435 6615 7336 9482 9772
5th Prize Rs.100/-
0292 1482 2419 3031 4106
5704 6574 7297 8605 9106
6th Prize Rs.50/-
0075 1538 3938 5283 7036 8554
0165 1600 4018 5334 7143 8745
0175 1754 4070 5430 7202 8807
0239 1799 4120 5453 7368 8826
0618 1906 4295 5605 7384 8878
0650 2340 4425 5719 7389 8932
0672 2726 4483 5744 7458 9049
0767 2777 4549 5926 7633 9110
0807 2795 4629 6025 7645 9618
0836 3133 4697 6044 7775 9627
1000 3459 4714 6375 7879 9714
1087 3461 4813 6459 7922 9794
1209 3531 4823 6542 7933 9803
1330 3734 4926 6571 7989 9930
1426 3770 4985 6584 8183 9991
1427 3850 5089 6628 8413
1463 3935 5143 6676 8464

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 265268
2nd Prize Rs.7000/- 74899
3rd Prize Rs.3500/-
10125 26943 29497 33379 42893
46315 54795 60100 60849 83328
4th Prize Rs.200/-
2116 3426 4013 4480 4754
4933 5657 7955 8565 9071
5th Prize Rs.100/-
0386 1739 2270 5034 5255
5291 5791 6206 7568 8320
6th Prize Rs.50/-
0032 1506 3480 4744 5997 7723
0038 1629 3489 4778 6032 7762
0133 1757 3753 4838 6103 7804
0201 1773 3773 4842 6563 7936
0308 1809 3811 4880 6710 8170
0375 1958 3813 5033 6775 8394
0639 2083 3832 5206 6824 8468
0655 2359 3973 5276 6826 8679
0659 2468 4028 5603 6850 8750
0684 2499 4031 5645 6890 8754
0731 2635 4110 5711 7028 9300
0853 2666 4144 5793 7238 9457
0898 2769 4297 5832 7445 9469
1084 2860 4389 5882 7537 9479
1275 3106 4454 5972 7560 9536
1337 3184 4512 5978 7561
1470 3421 4538 5987 7590

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 276205
2nd Prize Rs.7000/- 87925
3rd Prize Rs.3500/-
19215 19719 21798 32465 32831
43260 54771 65187 87475 98683
4th Prize Rs.200/-
1262 3499 4690 5131 5252
5640 6096 7310 7784 8301
5th Prize Rs.100/-
1461 2861 3860 4893 5139
5279 6563 8360 9555 9688
6th Prize Rs.50/-
0102 2034 3890 5937 6787 8539
0114 2068 4005 6031 6863 8554
0145 2114 4560 6048 7020 8600
0465 2181 4645 6058 7056 8784
0466 2386 4971 6201 7425 8889
0515 2405 5041 6275 7459 8985
0559 2750 5091 6340 7530 9082
0609 2801 5151 6363 7632 9132
0817 2874 5182 6377 7694 9305
0851 2903 5188 6385 7741 9500
0900 3216 5389 6502 7819 9600
0914 3293 5433 6546 8073 9683
1157 3435 5473 6585 8329 9816
1495 3617 5503 6594 8436 9848
1923 3682 5536 6765 8490 9966
2014 3746 5744 6767 8501
2015 3800 5781 6781 8523

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 153783
2nd Prize Rs.7000/- 53659
3rd Prize Rs.3500/-
18372 29630 31871 42361 64318
64741 75511 86650 86927 97423
4th Prize Rs.200/-
0522 1943 2573 4023 4280
5582 6837 7565 8526 9877
5th Prize Rs.100/-
0870 1593 1812 2023 2646
2717 2862 4758 6611 6741
6th Prize Rs.50/-
0010 2035 3722 5529 7347 9114
0163 2180 3924 5603 7399 9124
0372 2201 4004 5693 7433 9230
0512 2216 4068 5696 7444 9319
0593 2250 4082 5859 7493 9369
0605 2290 4244 5943 7832 9406
0950 2423 4422 5950 7917 9506
1067 2589 4445 5989 7962 9556
1120 2595 4576 6061 7968 9619
1277 2809 4683 6485 7992 9707
1564 2869 5127 6491 8223 9724
1655 2938 5158 6557 8510 9890
1739 3125 5179 6570 8629 9947
1790 3171 5282 6695 8656 9962
1809 3324 5309 6736 8853 9984
1836 3466 5312 7026 8919
1960 3574 5502 7165 8997

# రాష్ట్రావతరణ తరహాలో ప్రజాపాలన వేడుకలు

## పోలీసు శాఖ సహా అన్ని పౌర విభాగాల్లో కార్యక్రమాలు చేబట్టాలని ఆదేశాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17వ తేదీన జరిగే తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని ప్రజా పాలన దినోత్సవంగా జరిపేందుకు ని ర్ణయించిప సర్కారు దీనిని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు సహా అన్ని పౌర విభాగాల్లో నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసింది. డిజిపి కార్యాలయంతో పాటు రాష్ట్రంలోని అ న్ని జిల్లాల పోలీసు కేంద్రాలు, పౌర విభాగాలలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని సర్కారు ఆదేశించింది. ఇప్పటి వరకు స్వాతంత్ర దినోత్సవం తో పాటు గణతంత్ర వేడుకలు, జూన్ రెండవ తేదీన జరిగే రాష్ట్రావతన దినోత్సవం రోజున మాత్రమే జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరిపే వారు. ఇక ము ందు సెప్టెంబర్ 17వ తేదీన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కూడా ఉత్సవాలు జరపాలని సర్కారు ఆదేశించింది. హైదరాబాద్‌లో పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే అధి కారిక కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేయనుండగా ఇందులో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి జితేందర్ సహా హైదరాబాద్‌కు చెం దిన ప్రజా ప్రతినిధులు, పౌర, పోలీసు విభాగాల అధికారులు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో డిజిపి కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో ఐజి రమేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేయనున్నారు. ఆయనతో పాటు డిజిపి కార్యాలయంలోని ఇతర అధికారులు పాల్గొనున్నారు. నగరంలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ క మిషనరేట్లలోనూ ఇదే తరహాలో కార్యక్రమాలు జరగనున్నాయి. హైదరాబాద్ కొత్వాల్ ఆనంద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే అధికారిక వేడుకల్లో పాల్గొననుండడంతో ఆయనకు బదులుగా మరో అధికారి బంజారా హిల్స్‌లోని కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తారు. సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో పోలీసు కమి షనర్లు జాతీయ పతాకాలు ఎగుర వేయనున్నారు. ఇదే విధంగా అన్ని జిల్లా పోలీసు కేంద్రాలలలోనూ, కలెక్టరేట్లలోనూ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరగనున్నా యి. ఇక్కడ మంత్రులు లేదా ముందుగా నిర్ణయించిన ప్రజా ప్రతినిధులు జాతీయ పతాకాలను ఎగుర వేయనున్నారు. అధికారులు వారితో పాటు పాల్గొంటారు.

# పిసిసి పదవుల్లో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వండి

## పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ ఆఫీస్‌లో వినతిపత్రం అందజేత

హైదరాబాద్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర జనాభాలో 18శాతం ఉన్న గొల్ల కురుమలకు మంత్రి పదవితోపాటు మూడు ఎమ్మెల్సీలు ఆరు కార్పొరేషన్ ఛైర్మన్ పదవలు ఇవ్వాలిన యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం గాంధీభవన్‌లో టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆఫీసులో వినతి పత్రాన్ని అందజేశారు. గొల్లకురుమలకు టిపిసిసి కూర్పులో సముచిత స్థానం ఇవ్వాలని రాములు కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 53.4శాతం ఓటు బ్యాంకు కలిగిన గొల్లకురమలు కృషిచేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బలమైన కమ్యూనిటిగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషిచేస్తామని వారు తెలిపారు. ఇటివల ప్రకటించిన కార్పొరేషన్‌లకు గొల్లకురుమలకు అవకాశం కల్పించలేదనిఆయన తెలిపారు. యాదవులకు వెంటనే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

# పిల్లల భవిష్యత్తు కోసం కొత్తగా 'ఎన్పీఎస్ వాత్సల్య'

## రేపు ప్రారంభించనున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** తమ పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారికోసం బడ్జెట్‌లోప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈనెల 18న ప్రారంభిస్తున్నారు. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ పీఎఫ్ఆర్డీయే, కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థికశాఖ అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడి అయింది. పథకం ప్రారంభంతోపాటు విధివిధానాలు తెలియజేయనున్నారు. 18 ఏళ్లలోపు బాలబాలికల పేరుతో తల్లితండ్రులు సంరక్షకులు ఎన్పీఎస్ వాత్సల్యఖాతా తీసుకోవచ్చు. పిల్లలు మేజర్లు అయ్యాక ఈ ఖాతా సాధారణ ఎన్పీఎస్ ఖాతాగా మారుతుందని జులైలో ప్రకటించిన బడ్జెట్‌ప్రసంగంలో ఆర్థికమంత్రి పేర్కొన్నారు. దేశంలోని ప్రజలందరికీ సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో 2004లో తీసుకొచ్చిన ఎన్పీఎస్ పన్ను ప్రయోజనాలతోపాటు దీర్ఘకాలిక పెట్టుబడి పథకంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇపుడు మరింత విస్తృతంచేస్తూ మైనర్లకు కూడా వాత్సల్యను అందుబాటులోకి తెస్తున్నారు. సుకన్య సమృద్ధియోజన, పిపిఎఫ్ వంటి మదుపు పథకాలకు ఇది అదనం. ఎన్పీఎస్ వాత్సల్య వల్ల ముందుగానే పెట్టుబడులు ప్రారంభించడానికి వీలుపడుతుంది. దీనివల్ల చక్రవడ్డీప్రయోజనాన్ని పొందే అవకాశం ఉంటుంది.

మైనర్లుగా ఉన్నపుడే ఎన్పీఎస్‌ఖాతా తెరవడం వల్లరిటైర్మెంట్ నాటికి పెద్ద మొత్తంలో కార్పస్ సమకూరుతుంది. ఎన్పీఎస్ వాత్సల్య ఖాతా వల్ల చిన్నతనంనుంచే తమ పిల్లలకు పొదుపు అలవాటుచేయవచ్చు. సాధారణంగా ఎన్పీఎస్‌లో టైర్‌వన్, టైర్2 ఖాతాలుంటాయి. టైర్‌వన్‌ప్రాథమిక పింఛన్‌ఖాతా. ఇందులో చేరినపుడు ఉపసంహారణఫలై కొన్ని పరిమితులుంటాయి. టైర్2లో స్వచ్ఛంద పొదుపు పథకం లాంటిది. ఎన్పీఎస్‌లో పెట్టుబడిపై సెక్షన్ 80సిసిడి (1బి)కింద రూ.50వేలవరకూ పన్ను మినహాయింపు వస్తుంది. సెక్షన్ 80సి పరిమితి రూ.1.50 లక్షలకు అదనంగా ఈ మినహాయింపు ఉంటుంది. పదవీవిరమణ తర్వాత ఎన్పీఎస్ నిధిలో 60శాతం ఒకేసారి వెనక్కి తీసుకోవచ్చు. మిగిలిన 40శాతంతో తప్పనిసరిగా యాన్యుటీ పథకాలను కొనుగోలుచేయాల్సి ఉంటుంది. దీనిద్వారా పదవీ విరమణ తర్వాతపింఛను పొందేందుకు వీలవుతుంది.

# నేడే కేజ్రీవాల్ రాజీనామా?



## సాయంత్రం 4.30 గంటలకు లెఫ్టినెంట్ గవర్నర్‌తో భేటీ

## రోజంతా పార్టీ కేడర్, మంత్రులు, ఎమ్మెల్యేతో సమావేశాలు

## తన వారసుడి ఎంపికపైనే మొత్తం ఫోకస్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** ముఖ్యమంత్రి పదవికి రెండురోజుల్లోనే రాజీనామాచేస్తానని ప్రకటించిన ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ మంగళవారం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలిసేందుకు అపాయింట ్‌మెంట్ కోరారు. సాయంత్రం 4.30 గంటలకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను కలిసి తన రాజీనామాను అందచేస్తారని తెలుస్తోంది. అంతకుముందు లెఫ్టినెంట్ గవర్నర్‌తో విస్తృత స్థాయి చర్చలు జరుపుతారని పార్టీ నేతలు తెలిపారు. ఆప్ కార్యకర్తల సమావేశంలోనే సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. ముందస్తు ఎన్నికల కోసమేనని రాజకీయ పండితులు చెప్పినా మహారాష్ట్ర ఎన్నికలతోపాటు జరిగే అవకాశం లేదని ఎన్నికల సంఘంనుంచి చూచాయగా సంకేతాలు వచ్చాయి. ముఖ్యమంత్రి సీటులో కూర్చోనని, నిర్దోషిగా వచ్చినతర్వాతనే తానుమళ్లీ సీఎంగా వస్తానని ఆయన ప్రకటించారు. ఢిల్లీ ఎన్నికలు కొన్ని నెలల్లోనే జరగాల్సి ఉంది. కోర్టులపరంగా నాకు న్యాయం జరిగిందని, ఇపుడు ప్రజాకోర్టునుంచి న్యాయం అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆదేశంతోనే తాను సీఎం సీట్లోకి వస్తానని ఆయన స్పష్టంచేయడంతో రాజకీయంగా ప్రకంపనలు రేపింది. కేజ్రీవాల్ నిజాయితీపరుడు, అమాయకుడా కాదా అని ఢిల్లీప్రజలనే అడుగుతున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు డిపూనయటి సిఎంగా పనిచేసిన మనిష్ సిసోడియా కూడా ప్రజల తీర్పుతోనే తాను మళ్లీ సెక్రటేరియట్‌కు వస్తానని ప్రతిజ్ఞ చేసారు. ఇదిలా ఉంటే సోమవారం కేజ్రీవాల్ తన నివాసంలో ఎడ తెరిపిలేని సమావేశాలు నిర్వహించారు. ఈభేటీలో కేజ్రీవాల్ వారసుడిని ఎంపికచేయ నున్నారు. సీఎం రేసులో ఆప్‌నుంచి పలువురు పోటీలో ఉన్నారు. ప్రధానంగా భార్య సునీతాకేజ్రీవాల్‌పేరు వినిపిస్తోంది. ఆ తర్వాత రాఘవ్‌ఛద్దా, కీలకశాఖల మంత్రిగా ఉన్న అతిషి మోరెనా, సౌరభ్ భరద్వాజ్‌లపేర్లు ఉన్నాయి. వీరితోపాటు మరికొందరిపేర్లు ఉన్నా ఈ నలుగురిలో ఎవరో ఒకరికి ఛాన్స్ వస్తుందని అంచనా. సంజయ్‌సింగ్, కైలాస్ గెహ్లోత్‌లపేరు కూడా వస్తున్నాయి. ఎవరికి ఏకపక్షంగా ఇచ్చినా సమస్యలు రానున్నందున కేజ్రీవాల్‌అప్రమత్తంగా ఉంటున్నారు. కేజ్రీవాల్ తన అధ్యక్షతన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించారు. సీనియర్ ఆప్ నాయకులు, మంత్రులు వచ్చారు. కొత్త సీఎం ఎంపిక విషయంలో మంత్రులందరితో వేరువేరుగా చర్చించినట్లు తేలింది. ఇక ఎమ్మెల్యేలతోకూడా కేజ్రీవాల్ చర్చించి ముఖ్యమంత్రిని ఎంపికచేస్తారని చెపుతున్నారు. ఏకాభిప్రాయం కుదిరితే వచ్చే రెండురోజుల్లోనే ఢిల్లీ సీఎం అభ్యర్థి ఎవరో తేలిపోతుందని పార్టీనేతలు చెపుతున్నారు.

# గణేశ నిమజ్జన వేడుకకు భారీ భద్రత



## ట్రై కమిషనరేట్లలో 41వేల మంది పోలీసులతో పహారా

## ఉద్రిక్త ప్రాంతాల్లో సాయుధుల మోహరింపు

## డిజిపి కంట్రోల్, కమాండ్ కంట్రోల్‌లలో

## సిసి కెమెరాల ద్వారా పరిశీలనకు ప్రత్యేక బృందాల నియామకం

## రంగంలో డ్రోన్ బృందాలు.. హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే

**హైదరాబాద్, సెప్టెంబరు 16: ప్రభాతవార్త:** జంట నగరాలతో పాటు శివార్లలో మంగళవారం జరగనున్న సామూహిక గణేష్ నిమజ్జనోత్సవానికి పోలీసు శాఖ భారీ బ ందోబస్తు చేబట్టింది. ట్రై కమిషనరేట్ల పరిధుల్లో 41 వేల మంది పోలీసులను బందోబస్తు కోసం రంగంలో దించారు. దీంతో పాటు సున్నిత, అతి సున్నిత ప్రాంతాల లో సాయుధ బలగాలను మోహరించగా డ్రోన్లతో పహారా కోసం ప్రత్యేకంగా డ్రోన్ బృందాలను నియమించారు. నిమజ్జనాన్ని డిజిపి కంట్రోల్, బంజారాహిల్స్‌లోని క మాండ్ కంట్రోల్‌లలో గల సిసి కెమెరాల ద్వారా పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. సాయంత్రం వేళ నిర్వహించే హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందులో హోం మంత్రితో పాటు డిజిపి, సిటీ కొత్వాల్ మరో ఇద్దరు పౌర అధికారులు పాల్గొంటారు. రాష్ట్రంలో హోం మంత్రి లేనం దున ఈసారి మరెవరైనా మంత్రి పాల్గొంటారో...? లేదో...? చూడాల్సి వుంది.

హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాలు మంగళవారంతో ముగియనున్నాయి. ఈ నెల ఏడవ తేదీన మొదలైన గణేష్ వేడుకలు ధూంధాంగా కొనసాగు తుండడం తెలిసిందే. హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లో మూడు లక్షల వరకు విగ్రహాలు ప్రతిష్టించడం విదితమే. ఇందులో ఇప్పటి వరకు చిన్న విగ్రహాల తో పాటు ఓ మోస్తరు ఎత్తు కలిగిన విగ్రహాలు రెండు లక్షల వరకు వుండగా వీటిలో 90 శాతం ఇప్పటికే నెక్లెస్ రోడ్‌తో పాటు ఎన్టీఆర్ మార్గలలో ఏర్పాటు చేసిన ప్ర త్యేక పాండ్లు, ఆయా ప్రాంతాలలో గల చెరువులు, కుంటలు, బల్దియా ఏర్పాటు చేసిన కృత్రిమ కొలవుల్లో నిమజ్జనం అయ్యాయి.

మిగతా విగ్రహాలు మంగళవారం ని మజ్జనం కానున్నాయి. ఇందులో మెజారిటీ విగ్రహాలు భారీవే కావడం గమనార్హం. కాగా మంగళవారం నాడు జరిగే నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్‌తో పాటు శివార్లలో ని చెరువులు, కుంటల వద్ద ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి కాగా ఈ సందర భ్ంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఏర్పాట్లు చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా మెజారిటీ విగ్రహాలు ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్‌లోనే నిమజ్జనం అవుతుండడంతో ఇక్కడ అదనపు బలగాలను మోహరించారు. హైదరాబాద్ వరకు వ స్తే 25 వేల మంది పోలీసులు బందోబస్తులో వుండగా సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో మరో 16 వేల మంది వున్నారు. గణేష్ ఉత్సవాల కోసం పోలీసు, పౌర వి భాగాలు నెలన్నరగా ఏర్పాట్లు చేయడం విశేషం. ట్యాంక్‌బండ్‌లో మంగళవారం నాటి చివరి రోజు నిమజ్జనంలో 25 వేల విగ్రహాలు వచ్చే వీలుందని అధికారులు అం చనా వేయసాగారు. పిఓపి విగ్రహాల నిమజ్జనానికి నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గలలో ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనుల్లో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. దీంతో పాటు జ ంట నగరాలు, శివార్లలో బల్దియా ఆధ్వర్యంలో 150 వరకు కృత్రిమ నీటి కొలనులు ఏర్పాటు చేయడంతో ఇక్కడ కూడా పెద్ద సంఖ్యలో విగ్రహాలను నిమజ్జనం చేయ సాగారు. గణేష్ నిమజ్జనం ప్రధాన ఊరేగింపు బాలాపూర్ రాచకొండ పరిధిలో వుండగా అక్కడి నుంచి ట్యాంక్‌బండ్ వరకు వున్న 19 కిలోమీటర్ల మార్గంలో 500కు పైగా సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇక గణేష్ బందోబస్తు కోసం నగరంలోని అన్ని మార్గాలు కలిపి 120 కిలోమీటర్ల దూరంగా నిర్ణయించారు. ఈ క్రమంలో అ న్నిచోట్ల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనంలో ఈసారి ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛంద సేవకుల సేవలను పెంచారు. ఇక గణేష్ విగ్రహాల తరలింపు స వ్యంగా సాగేందుకు సిసి కెమెరాలను, టెక్నాలజిని వాడుతున్నారు. దీనివల్ల ముఖ్యమైన విగ్రహాల వద్ద జరిగే అన్ని కార్యక్రమాలను డిజిపి కంట్రోల్‌తో పాటు బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి నిరంతరం పరిశీలించేందుకు వీలుంటుంది. బందోబస్తు కోసం రంగంలో దిగిన 25 వేల మంది పోలీసులను జోన్ల వారిగా కేటాయించారు., నగరంలో 18 జంక్షన్లను కీలకమైనవిగా గుర్తించారు. ఇక్కడ సాయుధ బలగాలను మోహరించారు. ఇదే సమయంలో జంట నగరాలు, శివార్లలో బం దోబస్తును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆరు లక్షలకు పైగా సిసి కెమెరాల సేవలను వాడుకోనున్నారు. ఇదే సమయంలో డ్రోన్లతో పహారా కోసం ప్రత్యేకంగా డ్రోన్ బృ ందాలను నియమించారు.

ఇక నిమజ్జనం వేళ డిజెలను నిషేధించగా, మద్యం తాగి ఎవ రూ రావద్దని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరి ంచారు. ఇదే సమయంలో పేలుడు పదార్థాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన జాగిలాలను, ఆపదలో వున్న వారిని రక్షించేందుకు గజ ఈతగాళ్లను రంగం లో దించారు. ఎవరికైనా ఏమైనా జరిగితే వెంటనే వైద్య సేవలందించేందుకు పలుచోట్ల అం బులెన్స్‌లు సిద్ధంగా వుంచారు. ఆక తాయిల భరతం పట్టేందుకు షీ బృం దాలను రంగంలో దించారు. ఖైరతాబాద్ వినాయక విగ్రహం ఈసారి కూడా మధ్యాహ్నం ఒంటిగంటన్నర వరకు నిమజ్జనం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నా రు.

# గచ్చిబౌలిలో నర్సింగ్ విద్యార్థి అనుమానాస్పద మృతి

## గణేశ ఉత్సవాల కోసం నగరానికి వచ్చిన యువతి

## హోటల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య

## ఆ గదిలో మద్యం సీసాలు, రక్తపు మరకలు



శృతి(ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని ఓ నర్సింగ్ విద్యార్థి అనుమానాస్పద మ ృతి తీవ్రసంచలనం స ృష్టించింది. స్నేహితులతో కలిసి నగరంలో గణేశ ఉత్సవాలు చూసేందుకు వచ్చిన యువతి తాను ఉంటున్న హోటల్ గదిలో ఉరివేసుకుంది. యువతితో పాటు హోటల్‌లో ఉన్న ఆమె స్నేహితులే అత్యాచారం చేసి హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, పోస్టుమార్టం నివేదిక, విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన గొల్ల వెంకటయ్య, స్వర్ణలతలకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. వెంకటయ్య పెద్దకుమార్తె గొల్ల శృతి(23) నర్సింగ్ విద్యను పూర్తిచేసి నార్సింగిలోని అరాన్ ఆసుపత్రిలో మూడు నెలలపాటు నర్సుగా అప్రెంటీస్ పనిచేసింది. గచ్చిబౌలిలోని మరో ఆసుపత్రిలో సైతం 10 రోజులపాటు విధులు నిర్వహించిన శ ృతి జడ్చర్లకు వెళ్లగా అక్కడ ద్విచక్రవాహనం మీద నుంచి కిందపడడంతో గాయపడి కొన్ని రోజులుగా ఇంటివద్దె ఉంటున్నది. షాద్‌నగర్‌లో నివాసం ఉండే శ ృతి స్నేహితురాలు మౌనికతో కలిసి ఈ నెల 14న నగరానికి వచ్చింది. వీరితో పాటు వీరి స్నేహితులు విద్య పోగు జీవన్‌పాల్, పిన్నెల్లి వెంకటేష్‌లతో కలిసి శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో గచ్చిబౌలి చిన్న అంజయ్య నగర్‌లోని రెడ్‌స్టోన్ హోటల్‌లో రెండు గదులు అద్దెకు తీసుకున్నారు. మూడో అంతస్తు రూమ్ నెంబరు 301లో శ ృతి, జీవన్‌లు, ఐదో అంతస్తు రూమ్ నెంబరు 505లో మౌనిక, వెంకటేష్ ఉన్నారు. ఆదివారం సాయంత్రం నలుగురు రూమ్ నెంబరు 301లో మద్యం సేవించారు. అ సమ యంలో సెల్‌ఫోన్‌లో సినిమా చూస్తున్న శృతి తలనొప్పిగా ఉందని చెప్పి రూమ్ నెంబరు 505కు వెళ్లి పడుకుంది. రాత్రి 9.30 గంటలకు సికిందబాద్‌లో నిమజ్జనం శ ృతికి ఫోన్ చేయగా, ఆమె స్పందించలేదు. దీంతో మౌనిక, జీవన్‌పాల్, వెంకటేష్ సికిందరాబాద్‌కు వెళ్లారు. అనంతరం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో హోటల్‌కు తిరిగి వచ్చారు. రూమ్ నెంబరు 505కి వెళ్లి తలుపుకొట్టగా శ ృతి తలుపుతీయలేదు. మాస్టర్ కీతో గది తలుపులు తెరిచి చూడగా, శృతి సీలింగ్ ఫ్యాన్‌కు బెడ్‌షీట్‌తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది. మిగిలిన స్నేహితులు శ ృతి తండ్రి వెంకటేష్‌కు ఫోన్‌చేసి చెప్పారు. హోటల్ నిర్వాహకులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సైతం ఘటనా స్థలికి చేరుకున్నారు. శ ృతి కుటుంబ సభ్యులు హోటల్‌కు వచ్చేసరికి పోలీసులు మ ృత దేహాన్ని పోస్టుమార్టం కోసం తరలిం చేందుకు అంబులెన్స్‌లోకి ఎక్కించారు. హోటల్ గదిలోకి వెళ్లి చూడగా, పలుచోట్ల రక్తపు మరకలు ఉండగా, శ ృతికి వారంరోజుల క్రితం బైక్ యాక్సిడెండ్ కారణంగా తలిగిన దెబ్బలతోనే రక్తం మరకలు ఏర్పడినట్లు గుర్తించారు. ఈ మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

### శృతిది హత్యే అంటున్న కుటుంబసభ్యులు

శ ృతికి ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం లేదని, తమ కుమార్తెది హత్యే అని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆసు పత్రిలో జీతం డబ్బులు తీసుకొని వస్తానని చెప్పిన శ ృతి ఎందుకు హోటల్ గదికి వచ్చిందో తమకు తెలియదని, శ ృతితోపాటు హోట ల్‌లో ఉన్న యువకులు మద్యం సేవించి తమ కుమార్తెను అత్యా చారం చేసి హత్యచేసి ఉంటారని అనుమానిస్తున్నారు. తాము ఘటనాస్థలికి వచ్చే సరికి పోలీసులు మ ృతదేహాన్ని హోటల్ గదిలో నుంచి అంబులెన్స్‌లోకి మ ృతదేహాన్ని తరలించారని బంధువులు వాపోయారు. దీనిపై పోలీసులకు పిర్యాదు చేయగా, పోలీసులు అనుమనస్పద మ ృతిగా కేసు నమోదు చేసుకొని

# రేషన్‌కార్డుల నిబంధనలు మార్చాలి

## రేషన్, హెల్త్‌కార్డులు విడివిడిగా ఇవ్వాలి

## కేబినెట్ సబ్‌కమిటీకి అసదుద్దీన్ ఒవైసి వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా జారీ చేయబోతున్న రేషన్‌కార్డులు, హెల్త్‌కార్డుల లబ్దిదారుల ఎంపికకు కొత్త మార్గదర్శకాలు విధించాలని ప్రస్తుతం ఉన్న నిబంధలు సరిగాలేవని ఎంఐఎం అధినేత హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి రాష్ట్రప్రభుత్వంను కోరారు. 2011 జనాభాలెక్కల ప్రకారం రాష్ట్రంలో 5.67లక్షల నిరుపేద కుటుంబాలు అంత్యోదయ అన్నయోజన కార్డులతో లబ్దిపొందుతున్నారని గుర్తుచేశారు. క్యాబినెట్ సబ్‌కమిటికి ఓవైసి వినతిపత్రం ఇస్తూ హెల్త్‌కార్డుకు, రేషన్‌కార్డుకు ఒకే తరహా ఆదాయ పరిమితి ఉండకూడదనివాటి మార్చాలని సూచించారు. ఆదాయపరిమితి గ్రామాలవారికి 1.5లక్షలు పెట్టారని ఇది కూడా వాస్తవిక వేతనం ద్రవ్యోల్భణం తోకూడిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా లేవని ఆయన వినతి పత్రంలో సూచించారు. పట్టణప్రాంతాల్లో రెండులక్షల ఆదాయం వారి నిజవేతనంకు పెరుగుతున్న ధరలకు అను గుణంగా సవరించాలని ఆయన సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులు ప్రాణాంతక వ్యాధులు వచ్చిన వారికి ఆదాయపరిమితి అనుగుణంగా కాకుం డా మానవీయ కోణంలో కార్డులు జారీచేయాలని సూచించారు. ఒంటరి మహిళలు, హస్తకళాకారులకు అంత్యోదయ అన్న యోజన కార్డులు ఇవ్వాలని సూచించారు. ఎంఐఎం ప్రభుత్వంకు మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు.

# లైంగికంగా వేధిస్తున్నాడని జానీమాస్టర్‌పై ఫిర్యాదు

## జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాయుదర్గం పోలీసులు



కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌తో బాధితురాలు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** జనసేన నాయకుడు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌పై ఆదివారం రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. అక్కడి నుంచి సోమవారం నార్సి ంగి పోలీసుస్టేషన్‌కు కేసు బదలీ చేశారు. నార్సి ంగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి వివరాల ప్రకారం.. గండిపేట మండలం నార్సి ంగిలో ఉంటున్న ఓ యువతి (21) (డ్యాన్స్ మాస్టర్) ఐదారేళ్లుగా కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌తో కలిసే పనిచేస్తున్నారు. ఈమె ఆదివారం రాయ దుర్గం పోలీసులకు ఫోన్‌చేసి జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తనపై జానీ మాస్టర్ ఔట్‌డోర్ షూటింగ్‌లకు వెళ్లే సమయంలో లైంగికంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, సోమవారం బాధిత యువతికి ఫోన్‌చేసి, ఆరోపణలు ఫిర్యాదు ఆధారాలను తీసుకొని నార్సి ంగి పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించగా ప్రస్తుతం అందుబాటులో లేను, తరువాత వచ్చి ఫిర్యాదు చేస్తానని అన్నారని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు. ఆమె స్టేషన్‌కు వచ్చి చూపించే ఆధారాల మేరకు జానీ మాస్టర్‌పై చర్య తీసుకుంటామని వివరించారు.

### జానీమాస్టర్ జనసేన కార్యక్రమాల్లో పాల్గొనరాదు

స్టార్ క్యాంపెయినర్, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై లైంగిక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇకపై ఆయన జనసేన పార్టీ చేపట్టే కార్యక్రమాలకు దూరంగా ఉండా లని ఆయనకు పార్టీ అధిష్ఠానం నుంచి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. జానీమాస్టర్‌ను సంప్రదించేందుకు మీడియా ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# ఐజిఎస్‌టి స్కాంపై సిఐడి దర్యాప్తు వేగిరం

## సోమేశ్‌కుమార్ సహా ముగ్గురు నిందితుల విచారణకు ఏర్పాట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఐజిఎస్‌టి స్కాంపై సిఐడి విచారణ మరింత వేగం పుంజుకుంది. 1400 కోట్ల రూపాయలకు పైగా నిధుల గోల్‌మాల్‌కు సంబంధించిన ఈ స్కాంపై గత జులై 26వ తేదీన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసిఎస్ పోలీసులు మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబు సహా మరికొందరిపై ఐపిసి 406, 409, 120 (బి), ఐటి చట్టం కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. వాణిజ్యపన్నుల శాఖలో వెలుగు చూసిన 1400 కోట్ల రూపాయల భారీ కుంభకోణం రాజకీయంగానూ ప్రకంపనలు రేపడంతో దీనిపై లోతుగా విచారించడంతో పాటు దోషులను గుర్తించి, శిక్షించేందుకుగానూ ఈ కేసును సిఐడికి బదలాయించడం విదితమే. హైదరాబాద్ పోలీసులు విచారణ చేబట్టిన రెండు రోజులకే (జులై 29వ తేదీన) ఈ కేసును సిఐడికి బదలాయించడంతో వెంటనే ఆ విభాగం అధికారులు రంగంలో దిగి అన్ని ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సిఐడి డిజి శిఖా గో యల్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం విచారిస్తోంది. అయితే ఈ కేసు విచారణపై రెండు నెలల పాటు కొంత స్తబ్దు నెలకొనగా నాలుగు రోజుల క్రితం సిఐడి అధికారు లు అనూహ్యంగా మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగా రెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబులకు నోటీసులు జారీ చేయడం సంచలనం రేపింది. వాస్తవానికి రెండు నెలల ముందే వీరికి నోటీసులు జారీ అవుతాయని వార్తలు వచ్చినా పలు కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. దీనిపై సిఐడి అధికారులు ఇప్పుడు తాఖీదులు జారీ చేశారు. ఈ తాఖీదుల మేరకు వారం రోజుల్లోనే నలుగురిని సిఐడి విచారించే వీలుందని తెలిసింది.

### గోల్‌మాల్‌పై అన్ని వివరాలు సేకరించాకే తాఖీదులు జారీ చేసిన సిఐడి

ఇదిలావుండగా ఐజిఎస్‌టి స్కాంకు సంబంధించి సిటీ సిసిఎస్ పోలీసుల నుంచి కేసు నమోదుతో పాటు పిర్యాదు తాలూకు వివరాలను సేకరించిన సిఐడి బృందం ఆ తరువాత దీనిపై మరిన్ని వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారుల నుంచి కూడా సేకరించింది. వాణిజ్య పన్నుల శాఖలో ఇదివరకు కమిషనర్‌గా పనిచేసిన శ్రీదే వితో పాటు మరికొందరు అధికారుల నుంచి వివరాలు సేకరించారు. దీంతో పాటు దీనిపై ఫిర్యాదు చేసిన మరో ఉన్నతాధికారి రవి నుంచి కూడా వివరాలు సేకరించా రు. ఈ వివరాల ఆధారంగా వాణిజ్య పన్నుల శాఖలో నిధుల గోల్‌మాల్ ఎలా జరిగింది...? దీనికి గల కారణాలు ఏమిటీ...? అనే అంశాలపై సిఐడి అధికారులు ఒక నిర్ణయానికి రావడానికి కొంత ఆలస్యం అయ్యిందని తెలిసింది. మరోవైపు ఈ కేసు తెలంగాణకే పరిమితం కాకుండా ఏపి, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్‌లలోనూ వి స్తరించడంతో ఆ రాష్ట్రాల నుంచి కూడా సిఐడి అధికారులు కొంత సమాచారం సేకరించినట్లు తెలిసింది. ఇప్పటి వరకు సేకరించిన వివరాల ఆధారంగా ఈ కేసులో నిం దితులుగా వున్న మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగా రెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబులను విచారించి వారి వాంగ్మూలం తరువాత ఈ కేసులో మరికొందరు నిం దితులను చేర్చే వీలుందని తెలిసింది. ఈ గోల్‌మాల్ అంతా సోమేష్‌కుమార్ ఆదేశాల మేరకే జరిగిందని మిగతా నిందితులు ఈ కేసును మొదట విచారించిన సిటీ పో లీసులకు వెల్లడించడంతో సిఐడి అధికారులు సోమేష్‌కుమార్‌పైనే ఎక్కువగా దృష్టి సారించే అవకాశాలున్నాయి. రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధి కారి ఒక కుంభకోణంలో పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావడం ఇదే మొదటిసారి. ఉమ్మడి ఎపి హయాంలో వై.ఎస్ జగన్ అక్రమాస్తుల కేసును సిబిఐ విచారి ంచిన సమయంలో అప్పటి ఉమ్మడి ఎపి మాజీ చీఫ్ సెక్రటరీగా వున్న ఎస్వీ ప్రసాద్‌ను సిబిఐ అప్పటి జెడి లక్ష్మీ నారాయణ విచారించారు. అయితే ఇందులో ఎస్వీ ప్ర సాద్ పాత్రపై ఎలాంటి రుజువులు వెల్లడికాలేదు. దీని తరువాత 1400 కోట్ల రూపాయల ఐజిఎస్‌టి స్కాంలో తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ సిఐడి విచారణకు హాజరు కానుండడం ప్రత్యేకతను సంతరించుకుంది. నిబంధనల మేరకు 75 కంపెనీలు పన్నులు చెల్లించినా దీనికి సంబంధించిన నిధులు సర్కారు ఖజా నాకు చేరకుండా పక్కదారి పట్టడం వెనుక సోమేష్ కుమార్ హస్తం వుందని సిటీ పోలీసులకు ఆధారాలు లభించడం తెలిసిందే. దీంతో పాటు రాష్ట్ర బివరేజెస్ కార్పొరేషన్ చెల్లించిన వెయ్యి కోట్ల రూపాయల పన్నులు సైతం ఇతరుల జేబుల్లోకి మళ్లాయని తేలింది. ఇలా జరగడానికి కూడా సోమేష్ కుమార్ కారణం మిగతా నిందితులు చెప్పడంతో ఈ కేసు విచారణ మరిన్ని మలుపులు తిరిగే వీలుంది.

వార్త

పెద్దగా అరచి, తన వాదన నమ్మాలని చూసేవారి వాదం ఎప్పుడూ బలం లేనిదే.

-హెన్‌స్టైన్

# ప్రజలకు దూరమవుతున్న ప్రభుత్వవిద్య

రాజకీయ నాయకుడు రాబోయే ఎన్నికలగూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞుడు భావితరాల భవిష్యత్ గురించి మదనపడుతుంటాడు. దిగజారిపోతున్న రాజకీయ ప్రమాణాలు, ఇతర విభాగాలతోపాటు విద్యారంగంపై కూడా ప్రభావం చూపిస్తున్నాయి. విద్యాప్రమాణాలు కాపాడుతామని, అందుకు ఎన్నో కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. ప్రధానంగా ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలు పడిపోతున్నాయనేందుకు యేడాదియేడాదికి విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుండడం నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి, ఆరాధించిన విద్యను రానురాను అంగడి సరుకుగా మార్చివేస్తున్నారు. ప్రస్తుతం విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగురాష్ట్రాల్లోనే కాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా విస్తరించిపోతున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారంచేసేవారు అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యంగల అధికారగణఉన్నా పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధాలు లేకుండా కేవలం సేవాదృకృథంతో విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు, సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ఇక ప్రభుత్వరంగంలో కూడా అప్పట్లో అంతో ఇంతో పటిష్టంగా నడిచేవి. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, చాలీచాలని బోధనా సిబ్బంది, వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. బీదాబిక్కి జనంతోపాటు నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపు మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేనివారు, మరోదారి లేనివారు, విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు కూడా ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాదియేడాదికిప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నారు. అధికార లెక్కల ప్రకారమే 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్పైలక్షల డెబ్బైఎనిమిదివేల నూట ఎనభైతొమ్మిది మంది ఉండగా ప్రైవేట్ బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైఏడువేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. 2022-23 విద్యాసంవత్సరంలో నాటి ప్రభుత్వ స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య కంటే ప్రైవేట్ స్కూల్స్‌లో పెరిగిపోయింది. సర్కారు బడుల్లో కంటే ప్రైవేట్ బడుల్లో దాదాపు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూళ్లలో చేరేవారి సంఖ్య మరింతగా తగ్గింది. సర్కారు బడుల్లో ఇరవైఆరు లక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పైకి పరిమితం కాగా, ప్రైవేట్‌లో ఏకంగా ముప్పైనాలుగు లక్షలకు ప్రవేశాలు పెరిగిపోయాయి. అంటే దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ప్రైవేట్ స్కూళ్లలో ఏడులక్షల మందికిపైగా ఎక్కువ మందిచేరారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఇరవైఆరువేల రెండువందల ఎనభైఏడు ప్రభుత్వ పాఠశాలలుండగా, వందమంది విద్యార్థులు దాటని పాఠశాలలు కేవలం ఐదువేల మూడువందల అరవై మాత్రమే ఉన్నాయి. ఇక ఒక్కవిద్యార్థి కూడా లేని పాఠశాలలు 2023-24లో ఒకవెయ్యి రెండువందలపదమూడు ఉండగా తాజాగా ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు లేని బడులు సంఖ్య ఒక వెయ్యి ఎనిమిదివందల అరవైనాలుగుకు పెరిగింది. ఇలా యేటేటా విద్యార్థులు లేని బడుల సంఖ్య పెరిగిపోతున్నదంటే ప్రభుత్వ విద్య ఎటువైపు పయనిస్తున్నదో చెప్పకనే చెబుతున్నది. ఎందుకీ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకుకానీ ఇటు పాలకులకుకానీ తెలియందికాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి కార్య రూపం దాల్చడంలేదనే చెప్పొచ్చు. ప్రభుత్వాలు బడిబాట అంటూ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి వసతులు లేకపోవడంతో ప్రధానంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అందరికి విద్య అందించాలనే లక్ష్యం పూర్తికావడం కనుచూపు మేరలో కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. డిపెప్, ఎపెప్ సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు.

భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పారమార్థికులు కాలేరు. అందులో చెప్ప బడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.



రామకృష్ణ పరమహంస

భగవంతుడు బంధువుల్ని ఇస్తాడు. స్నేహితుల్ని మనల్నే ఎంచుకోమంటాడు. ఎందుకంటే స్నేహితులు ఆత్మబంధువులు.



మార్టిన్ లూథర్‌కింగ్

# అస్తిత్వం కోల్పోతున్న విశ్వవిద్యాలయాలు

**భారతదేశం ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానాల కోసం విదేశాల మీద అత్యధికంగా ఆధారపడాల్సి రావడానికి ఇదే ప్రధాన కారణం. విదేశాల్లోని భారతీయ విద్యార్థులు అద్భుత పరిశోధనలతో గొప్ప గొప్ప ఆవిష్కరణలతో సంచలనాలు సృష్టిస్తున్నారు. అలాంటి సంచలనాలు ఇప్పుడు భారతదేశంలో ఒక నోబెల్ బహుమతిని సాధించలేదు. సాధించే దిశగా ప్రయత్నం చేయాలి. విద్యార్థులను పరిశోధన రంగాలవైపు మళ్లించాలి. అన్నిరంగాలలో అభివృద్ధిపరచాలి. అలా చేసినప్పుడే విశ్వవిద్యాలయాలు ప్రపంచంలోనే అత్యున్నత స్థానాన్ని ఆక్రమిస్తాయి. ఇలా అన్ని రంగాలలోనూ, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచి ఉన్నత ప్రమాణాలకు పట్టం కడుతాయని ఆశిద్దాం.**



మోటె చిరంజీవి

విశ్వవిద్యాలయం అనగా ఉన్నత విద్యాభ్యాసం, పరిశోధనలు జరిపే విద్యాలయం. విశ్వవిద్యాలయాల్లో విద్య, విద్యాప్రమాణాలు చాలా వరకు దినదినం తగ్గిపోతూ విశ్వవిద్యాలయాల ప్రాధాన్యత తగ్గిపోతుంది. విశ్వవిద్యాలయాలు విద్యార్థుల భవితవ్యానికి, ఉన్నత విద్యను అందించడంలో పాటుపడుతున్నాయి. ఉన్నత విద్యను అందించడంలో మనదేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు మంచి గుర్తింపు ఉంది. అది ఇప్పటిది కాదు. ఉన్నత విద్యకు సంబంధించి ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్) ర్యాంకింగుల్లో కూడా భారత్ మంచి స్థానం సాధించింది. ఒకప్పుడు మనదేశం యావత్ ప్రపంచానికే దిక్సూచిగా వెలుగొందింది. నలంద, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలు 500యేళ్ల క్రితమే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులను ఆకర్షించాయి. అప్పుడున్న అత్యున్నత స్థాయి విద్యాప్రమాణాలు ఇప్పుడు చాలా వరకు తగ్గిపోతున్నాయి. నేటి విశ్వవిద్యాలయాల్లో విద్యావిధానం చూసినట్లయితే సమయానికి పరీక్షలు నిర్వహించక, సమయానికి ఫలితాలను అందించక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. నేటి విద్యావిధానంలో నాణ్యత లోపించింది. సమయపాలన పాటించకుండా వారికి తోచిన సమయంలో వచ్చి పాఠాలు బోధించడం ఒకటైతే, సిలబస్‌పూర్తి కాకముందే పరీక్షలు నిర్వహించడానికి టైంటేబుల్ ఇవ్వడం, దానిని పలుమార్లు వాయిదాలు వేయడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయాల పనితీరు కూడా అధ్వాన్నంగా తయారైంది. పాలనా అధికారులు లేక విద్యావిధానం రోజురోజుకి తగ్గిపోతుంది. విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలని పిలుస్తున్న తరుణంలో విద్యాబుద్ధులు నేర్పే అధ్యాపకుల కొరతవల్ల పార్ట్‌టైం, కాంట్రాక్టు అధ్యాపకులతో విద్యగావించి నెట్టుకొస్తున్నారు. అంటే విశ్వవిద్యాలయాలు ఎంత దీనస్థితిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో పరిపాలన అధికారులు సరిగా లేక తరచూ యూనివర్సిటీ పరిధిలో ఏదో ఒక అల్లరి, అలజడులు జరుగుతున్నాయి. దీనికి యూనివర్సిటీలో గల ప్రొఫెసర్లు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. విద్యా విధానం మనం పరిశీలించినట్లయితే ఉదా జెఎన్‌టియు, హెచ్‌సియు వంటి వాటిలో సంవత్సరకాలానికి సంబంధించి అకాడమిక్ ఇయర్ క్యాలెండర్‌ను విడుదల చేయడం, ఏ బంద్‌లు వచ్చినా దానికి అనుకూలంగా తరగతులు నిర్వహించడం, సిలబస్ పూర్తిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి సకాలంలో వాటి ఫలితాలను అందించడం జరుగుతుంది. అయితే మిగతా యూనివర్సిటీలలో ఆ పరిస్థితి కనబడదు, ఏ బంద్‌లు వచ్చినా యూనివర్సిటీలకు బంద్ ప్రకటించడం, పరీక్షలు వాయిదా వేయడం ద్వారా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బంది పడడం మనకు కనిపిస్తుంది. పనితీరులో కూడా చాలా తప్పులుంటున్నాయి. ప్రస్తుతం డిగ్రీ విధానంలో సిబిసిఎస్ ద్వారా సెమిస్టర్ దేశవ్యాప్తంగా నడపడం జరుగుతుంది. అయితే ఇందులో ఆయా డిపార్ట్‌మెంట్ అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. కొన్ని డిపార్ట్‌మెంట్‌లో అవగాహన సదస్సులు నిర్వహించలేదు. అలాంటి తరుణంలో ఆయా సబ్జెక్టులలో ఎలా పరీక్ష ఉంటుంది. ఎలా పరీక్షను నిర్వహిస్తారు. ఇంటర్నెట్ మార్క్స్, ఇంటర్నల్ పరీక్షలు ఎలా నిర్వహించాలి. ఎన్ని నిర్వహించాలి. ప్రాక్టికల్స్‌లో ప్రశ్నాపత్రం ఏవిధంగా ఇవ్వాలి అనేఅంశాన్ని మరిచిపోయారు. అయినా ఇంటర్నల్ పరీక్షలు, ప్రాక్టికల్ పరీక్షలు అయిపోయాయి. థియరీపరీక్షలలో కూడా అవగాహనకల్పించలేదు. వర్సిటీ ప్రాంగణాల్లో అందిస్తున్న కోర్సుల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో చేరుతున్న విశ్వవిద్యాలయ పిజి కళాశాలల్లోమాత్రం చాలాసీట్లు ఖాళీగానే ఉంటున్నాయి. ఎంబిఎ, ఎంసిఎ సీట్లు నిండటం లేదు. ఇలా చాలా కోర్సుల్లో చాలా సీట్లు ఖాళీగానే ఉన్నాయి. అడ్మిషన్ల ప్రక్రియ కూడా ఒక



పద్ధతిగా జరగడం లేదని చెబుతున్నారు. ఒకసారి వారికి సమయం ఇవ్వడం, ఒకసారి సమయాన్ని తీసివేయడం అలాగే పక్కా షెడ్యూలు లేక కూడా అడ్మిషన్ ప్రక్రియలో నాణ్యత లోపించింది. పిహెచ్‌డి విషయానికి వస్తే పరీక్షలు జరిగిన కొన్ని సంవత్సరాల తర్వాత అడ్మిషన్లు ప్రారంభించడం జరిగింది. పిహెచ్‌డి కోసం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌ను పెడదామంటే విద్యార్థులు దాన్ని వ్యతిరేకిస్తున్నారు. అంటే మంచి జ్ఞానం కలిగిన విద్యార్థులు కాకుండా ఎవరికి పడితే వారికి పిహెచ్‌డి ఇచ్చే సంస్కృతివిడనాడాలి. విద్యా నాణ్యత ఎందుకంటే యూనివర్సిటీలలో చాలామట్టుకు సరైన అధ్యాపకులు లేక పార్ట్‌టైం, కాంట్రాక్టు అధ్యాపకులచే గత కొన్ని సంవత్సరాల నుండి విద్యాబోధన గావిస్తున్నారు. అలాగే విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా లేవు. ఆ దిశగా అనగా అవి పెంపొందించే దిశగా విద్యావిధానం సాగడం లేదు. క్లాసులు తీసుకున్నామా? జీతాలు వచ్చాయా? అనేది ఆలోచిస్తున్నారు తప్పితే యూనివర్సిటీలలో ర్యాంకులువచ్చే దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లోకి తమ పిల్లలను పంపని సంపన్నులు సహజంగానే వాటిలో నాణ్యమైన విద్య అవసరాన్ని గుర్తించడం లేదు. అసలు ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదు. తమ పిల్లలు చదువుకునే ఉన్నత విద్యాసంస్థల్లో మాత్రం సామాజిక విద్యాబోధనను కోరుకుంటున్నారు. అయితే నేటి విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత, నైపుణ్యాలు లేని అధ్యాపకులతో బోధన విద్యార్థులకు విశ్వవిద్యాలయాల్లో వసతులు లేక, వారికి మంచి బోధన అందటం లేదు. అత్యధిక మార్కులు, ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలే ఏకైక లక్ష్యంగా మారడంతో విద్యార్థులు, శారీరకంగా, మానసికంగా కుంగిపోతున్నారు. ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి అధ్యాపకులు గాని, సంబంధిత అధికారులుగాని ప్రయత్నిస్తున్న దాఖలాలు లేవు. ఉన్నత విద్యాసంస్థలుఇలా తయారయ్యాయి కనుకే దేశంలో గొప్ప వైజ్ఞానికులు మేధావులు రానురాను విశ్వవిద్యాలయాల్లో కనుమరుగవుతున్నారు. యూనివర్సిటీలలో ప్రస్తుతం రెగ్యులర్ అధ్యాపకుల ఖాళీలు ఎక్కువగా ఉన్నాయి. ఇవన్నీ భర్తీ చేసేది ఎప్పుడు అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఒకవేళ భర్తీ చేస్తే నిరుద్యోగులకు నీడనిచ్చిన వారవుతారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుంది. ఈ పోస్టులను భర్తీ చేస్తేనాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించవచ్చు. ఇప్పుడున్న గణాంకాల ప్రకారం దేశం మొత్తంమీద 1100కుపైగా విశ్వవిద్యాలయాలు, 40 వేలకుపైగా కళాశాలలున్నాయి. కాని యుజిసి ద్వారా నిధులు పొందుతున్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, 28శాతం మాత్రమే. సరిపడ నిధులు కూడా విశ్వవిద్యాలయాలకు రాకపోవడంవల్ల విశ్వవిద్యాలయాల్లో సమయానికి పరీక్షలు నిర్వహించక సరైన సమయంలో వాటి ఫలితాలను అందించక విద్యార్థులు ఒక సంవవత్సర కాలాన్ని పోగొట్టుకుంటున్నారు. పరిశోధనలకు, పరిశోధక విద్యార్థులకు నిధులను చాలా తక్కువగా కేటాయించడం వల్ల మన దేశ యువత బయటి దేశాలలో పరిశోధనలు చేసి మంచి పేరు తెచ్చుకుంటున్నారు. కానీ మనం దేశంలో ఆ పరిస్థితి లేదు. ఎంతో తెలివిఉన్నా కాని అరకొర వసతులతో తన పరిశోధనను పూర్తిచేస్తున్నారు. వారిలో ఉన్న సృజనాత్మకత, పరిశోధన శక్తినిసరిగా వెలికితీయలేకపోతున్నారు. ఏదిఏమైనప్పటికీ విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలా చేస్తేనే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. అందుకోసం ప్రభుత్వం కొన్ని ఆర్థిక నిర్ణయాలు, తద్వారా కొంత మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడున్న బడ్జెట్‌లో విద్యావ్యవస్థకు, పరిశోధనలకై అధికంగా బడ్జెట్ కేటాయించాలి. కొత్త పరిశోధనలకై ప్రోత్సహించాలి. అప్పుడే కొత్త ఆవిష్కరణలు జరుగుతాయి. విశ్వవిద్యాలయాలు మెరుగుపరచడానికి వెంటనే శాశ్వత అధ్యాపకులను నియమించాలి. విసిల నియామకంలో రాజకీయ ప్రజాప్రతినిధుల జోక్యం ఉండకుండా ఉంటే మంచి లక్షణాలు, ఉత్తమ అనుభవం ఉన్నవారు విసిలు అవుతారు. తద్వారా విశ్వవిద్యాలయాలు మెరుగుపడుతున్నాయి. భారతదేశం ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానాల కోసం విదేశాల మీద అత్యధికంగా ఆధారపడాల్సి రావడానికి ఇదే ప్రధాన కారణం. విదేశాల్లోని భారతీయ విద్యార్థులు అద్భుత పరిశోధనలతో గొప్ప గొప్ప ఆవిష్కరణలతో సంచలనాలు సృష్టిస్తున్నారు. అలాంటి సంచలనాలు ఇప్పుడు భారతదేశంలో ఒక నోబెల్ బహుమతిని సాధించలేదు. సాధించే దిశగా ప్రయత్నం చేయాలి. విద్యార్థులను పరిశోధన రంగాలవైపు మళ్లించాలి. అన్నిరంగాలలో అభివృద్ధిపరచాలి. అలా చేసినప్పుడే విశ్వవిద్యాలయాలు ప్రపంచంలోనే అత్యున్నత స్థానాన్ని ఆక్రమిస్తాయి. ఇలా అన్ని రంగాలలోనూ, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచి ఉన్నత ప్రమాణాలకు పట్టం కడుతాయని ఆశిద్దాం. ●

# ప్రజావాక్కు



## భారం పడుతుంది

**కొత్త ప్రభుత్వం** ఆస్తి పన్నుపై కొత్త నిర్ణయం తీసుకుంది. గతంలో ఆరు నెలలుకు యేడాదికి ఒకసారి చెల్లించే ఆస్తిపన్నుఇకపై నెలనెలా కట్టాలని ప్రతిపాదించింది. కానీ ఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. పేద, మధ్యతరగతి ప్రజలపై ఇది ఎంతో భారంపడుతుంది. చిన్నాచితకా ఆదాయం వారికి ప్రతీనెలా పన్ను వెసులుబాటు కాదు. అదీ కాక మళ్లీ ఈపన్ను కట్టుటకు మీసేవలను ఆశ్రయించాలి. దానికి కొంత రుసుము చెల్లించాలి. ప్రతినెలా బిల్లులు పంపడం, వసూలు చేయడం వల్లసిబ్బందికి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఆ బిల్లులు అందుకోవడం దాచుకోవడం ప్రజలకు ఇబ్బంది అవుతుంది. కావునా ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై పునరాలోచించాలి. దీన్ని నివాస గృహాలకు కాకుండా వాణిజ్య భవనాలకు వర్తింప చేయడం మంచిది. నివాసాలకు ఆరు నెలలు లేదా యేడాది పాత విధానంలోనే పన్నులు వసూలు చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## నిమజ్జనానికి ఏర్పాట్లు అవసరం

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ జిల్లా కేంద్రాలలో క్రేన్‌లు ఏర్పాటు చేసి, చెరువులచుట్టూ ఫెన్సింగ్ చేసి ప్రమాదాలు జరగకుండా నిమజ్జనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి. హైదరాబాద్‌లో వినాయకుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కావునా ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తూ ట్యాంక్ బండ్‌కు వచ్చే భక్తులకు తాగునీళ్లు, లైట్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరిగేలా ప్రభుత్వం చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## దేవాలయాల భూములను కాపాడాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో అనేక దేవాలయాల భూములు అక్రమంగా ఆక్రమించబడి, అనవసరమైన నిర్మాణాలకు ఉపయోగపడుతున్నాయి. ఈ కారణంగా దేవాలయాలు తమ పూజాకార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి. భూముల ఆక్రమణలను నివారించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలి. భూముల రక్షణకోసం ముఖ్యమైన చట్టాలు, నిబంధనలు ఉండాలి.

-సి. రాజశేఖర్ రెడ్డి, విశాఖపట్నం

## తెగేదాకా లాగడం మంచిది కాదేమో

**పశ్చిమబెంగాల్‌లో** తమ సహచర వైద్యురాలని పొట్టనబెట్టుకున్న విషయమై గత నెల రోజులకు పైగా విధులకు దూరంగా ఉంటూ ఉద్యమం చేస్తున్న జూనియర్ డాక్టర్లు వెంటనే విధుల్లో చేరాలి. విధులకు హాజరు కావాలని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇప్పటికే సూచించింది. ఈ కేసులో సిబిఐ దర్యాప్తు వేగంగా సాగుతోంది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపాల్‌ను ఇప్పటికే తొలగించారు. పలువురిని అరెస్టు చేశారు. రోజురోజుకు ఉద్యమకారుల డిమాండ్లు మారుతూ పెరుగుతూ పోతున్నాయి. ఇది సమంజసంగా లేదు. డిమాండ్లు పరిష్కరించుకోవడానికి పట్టువిడుపులు ప్రదర్శించాల్సిందే. ఇప్పటికే వైద్య సేవలు అందక పదులసంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ప్రజల్ని ఇబ్బందిపెడుతున్న విషయాన్ని గుర్తెరగాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## మహిళలకు భరోసా ఇవ్వాలి

**ముంబయి** సినీ నటి కాదంబరి జెత్వాని, ఆమెకుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేసిన రాష్ట్ర పోలీసు అధికారులను ఎట్టకేలకు సస్పెండ్‌చేయడం శుభపరిణామం. ఒక్క అమరావతి మహిళా రైతులే కాదు, రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాల వైకాపా పాలనలో మహిళలపై వందల సంఖ్యలో దారుణాలు చోటు చేసుకున్నాయి. వీటికి నాటి పాలకుల వెన్నుదన్నులే ప్రధాన కారణం. ఇంతటి అమానవీయ, అధికార దుర్వినియోగానికి పాల్పడిన పాత్రధారులు, సూత్రధారులపై లోతైన దర్యాప్తు జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ప్రజలకు భద్రత, చట్టబద్ధ పాలనపై నమ్మకం, విశ్వాసం కలిగించవలసిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉంది. ముఖ్యంగా మహిళలకు రక్షణ, గౌరవప్రదంగా, నిర్భయంగా జీవించే భరోసా పాలకులు కల్పించాలి. అదే నిజమైన సంక్షేమం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బిసి మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ బాలికల గురుకులాల, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు గురుకులాలలో, హాస్టల్లో తినడానికి నాణ్యమైన ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయడానికి గాను ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, టీచింగ్ స్టాఫ్ అందరికీ ప్లేట్‌లు, గ్లాసులు సరఫరా చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వ్యవసాయంపై యువరైతుల్లో తగ్గుతున్న ఆసక్తి

జోస్యుల వేణుగోపాల్

అనేక రకాల కారణాలవల్ల గ్రామీణ యువత వ్యవసాయ వృత్తిని స్వీకరించకుండా పట్టణాలకు, నగరాలకు వలసబాట పడుతున్నారు. తరతరాలుగా ప్రభుత్వాలు కేటాయించిన ఎసైన్డ్ భూములలో వ్యవసాయం చేసుకుంటూ ఉపాధిపొందుతున్న రైతులు కొత్తప్రభుత్వాలు వచ్చినప్పుడల్లా నయానో, భయానో గృహనిర్మాణాలు, ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణాల పేరుతో రైతుల వద్ద తక్కువ రేటుకు భూములు లాక్కుంటున్న కారణంగా వ్యవసాయభూమి విస్తీర్ణం తగ్గిపోయి, సొంత పొలం లేక, కౌలుకు పంట భూమి దొరక్క అక్కడే భూస్వాముల వద్ద రోజువారీ కూలీలుగా మారుతూ తమపిల్లలను చదువులకోసం పట్టణాలకు పంపుతున్నారు. ప్రభుత్వాల అవగాహనా లేమి, అలసత్వ విధానాలతో, శాస్త్రీయతను కోల్పోయిన వ్యవసాయం నీటి వనరులు లేక కల్తీ విత్తనాలు, ఎరువుల బారిన పడి నష్టాలను చవిచూస్తున్న రైతు యువకులు వార సత్వపు కాడిమోపు కిందపడేసి మరో ఉపాధి కోసంవలస పడుతున్నారు. మారుతున్న టెక్నాలజీని గమనిస్తూ నగరా లపై మోజుతో గ్రామీణప్రాంతాల్లో నివసిస్తున్నవారిలో డెబ్బై శాతం యువత తమ జీవనవిధానంలో స్పష్టమైన మార్పును కోరుకుంటున్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల బారినపడి నష్టపోయిన రైతులను ఆదుకోవడం, జిల్లాలోని భౌగోళిక పరిస్థితులను బట్టి ఏ పంటకు అనుకూలమో, సంవత్సరానికి ఎన్నిసార్లు పండుతాయో, ఏధాన్యం ఎంత దిగుబడి వస్తుందో మానిటరింగ్ చేయడం, ధాన్యం నిల్వలకు శీతల గిడ్డంగులు, పండిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆపన్నహస్తం అందిస్తే యువత ఆకర్షితులవుతారు. సొంత పొలం లేని రైతులు కుటుంబం మొత్తం పనిచేసినా పూట గడవని పరిస్థితుల్లో తమ పిల్లలు ఈ వృత్తిలో కొనసాగడానికి సుతరాము ఇష్టపడడం లేదు. ఎన్నో యేళ్లుగా సరిహద్దు సమస్యలు, కోర్టుల వివాదాలతో వేల ఎకరాలు బీడు భూములుగా ఉన్నా పాసు పుస్తకాలపై తమ పార్టీ ఫొటోలను ముద్రించుకునే త్వరిత కార్యాచరణ, శ్రద్ధ, సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు కనబరచడం లేదు. ఆర్థిక ఇబ్బందులతో భూస్వాముల దగ్గర తాకట్టుపెట్టిన పొలాలు పెరిగినవడ్డీలతో తిరిగిపొందే ఆర్థికస్థితి లేక, ప్రభుత్వాలు పట్టించుకోక చిన్నసన్నకారు రైతులందరూ చేతులెత్తేస్తున్నారు. అప్పుల పెట్టుబడితో వేసినపంట ఉపద్రవాలతో చేతికి రాక ఆత్మహత్యేశరణ్యంగా కాలంవెళ్లబుచ్చుతున్న రైతులు ఒక జూదంలా తయారైన ఈ వ్యవసాయవృత్తికి తమ వారసత్వాన్ని ఈబాధ్యతల్లోనే కొనసాగమని కోరడంలేదు. నీటి కాలువల పారుదల లేక, చెరువులు, కుంటలు దిగుడుబావుల నీన్నిపూడిపోయి భూగర్భజలాలు లభ్యంకాక, వెలిగొండ లాంటి నీటి ప్రాజెక్టుల నిర్మాణాలు ఎప్పటికప్పుడు కొత్తగా నామకరణం చేసుకుంటూ రాజకీయ వైకుంఠపాళిలోపైకి, కిందకు జరుగుతూ దశాబ్దాలు దొర్లుతున్నాయి. రైతులను కూడా ఆకలిచల్లార్చే ఉచితాల ఉచ్చులోకి పంపకుండా, ఆశల ఆశయాలు నెరవేర్చగలిగే ప్రభుత్వాలు కార్యాచరణలు వ్యవసాయానికి ఊతమిచ్చి, గ్రామీణయువత కూడాఉత్సాహం చూపించి వృత్తిలో కొనసాగితే ఇది రైతుభారతమవుతుంది. ●

# ఆర్థికమాంద్యం తగ్గించే ఉత్సవాలు!

నేదునూరి కనకయ్య

దశాబ్దాలుగా వినాయక చవితి పండుగ అన్ని వర్గాల వారు దేశవ్యాప్తంగా జరుపుకునే హిందువుల పర్వదినాల్లో ప్రముఖమైంది. 17వ శతాబ్దంలో ఛత్రపతి శివాజీ వినాయక చవితిని బహిరంగ ప్రదేశాల్లో జరిపారు. మరాఠా ప్రజలపై మొఘల్ రాజుల దాష్టికాలకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టారు. దేశ స్వతంత్ర కాంక్షను రగిలించడంకోసం బ్రిటిష్ బానిసత్వానికి వ్యతిరేకంగా యువతను ఏకం చేసేందుకు 1893లో మహారాష్ట్ర పూణె కేంద్రంగా సర్వ జనైక్య గణేష్ ఉత్సవాలు జరిగాయి. ఈ వేడుకల్లో కుల మతాలకు అతీతంగా అందరు పాల్గొన్నారు. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవానికి జాతీయస్థాయి గుర్తింపు తేవడంలో కీలకపాత్ర పోషించారు. క్రమేణా వినాయక నవరాత్రులు మహారాష్ట్ర సరిహద్దులు లాంటి దేశమంతటా నిర్వహించడం ఆనవాయితీగా మారింది. హైదరాబాద్‌లో వినాయకుని వేడుకలు సిటీ పాత బస్తీ శాలిబండ దగ్గర ఉన్న గుణవర్ధక్ సంస్థను 1895 ఉగాది రోజున స్థాపించారు. గుణవర్ధక్ సంస్థ వినాయక ఉత్సవాలను నిర్వహించడం ప్రారంభించింది. భాగ్యనగర్ గణేశ్ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగింది. భారతదేశంలో తరతరాలుగా వస్తున్న అద్భుతమైన ఆధ్యాత్మిక ఉత్సవం, లక్షలాది కుటుంబాల్లో సంతోషాలు, సంబరాలు తీసుకొస్తుంది. వ్యక్తుల్లో ఆధ్యాత్మికత, సమర్పణభావం, దానగుణం, భక్తి భావాన్ని ప్రకటించడానికి వినాయక చవితి వేదికగా నిలవడం విశేషం. వినాయక చవితి పండగ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక కార్యకలాపాలకు ఊతంగా నిలిచిందని చెప్పవచ్చు. ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి 'ఉత్పత్తి వినియోగం' పంపిణీ కార్యక్రమాలకు ఉద్దీపనంగా నిలిచిన ఓ ఆర్థిక విప్లవం అని ఎలాంటి సందేహం లేకుండా చెప్పొచ్చు. ఏటికాయేడు భారీగా వ్యాపారం జరిగే ఈ పండుగ ఈసారి దేశవ్యాప్తంగా ఎంత మొత్తంలో బిజినెస్ జరుగుతుందో తెలుసా? అక్షరాలా లక్ష కోట్ల రూపాయలని ఓ అంచనా. గణేష్ ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారు. ప్రజలు వివిధ వస్తువులు సేవల ఉత్పత్తుల్లో పాల్గొంటున్నారు. వస్తువుల ఉత్పత్తులు సేవలు కొనుగోలు, రవాణా, సంగీతం, కూరగాయలు, వినాయక మండపాల నిర్మాణం, అలంకరణ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. దేశ జాతీయ 'సాంస్కృతిక' వారసత్వ పండుగల్లో బడుగు బలహీన వర్గాలు వారు, 'వనవాసీలు' మహిళలు ఏదోఒక ఆర్థికకార్యక్రమంలో పాల్గొంటున్నారు. కాబట్టి ఈ పండుగ సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి నమూనాకు ఒక



ఉదాహరణగా పేర్కొనవచ్చు. వేల కుటుంబాలకు ప్రత్యక్ష పరోక్ష ఉపాధి దొరుకుతుంది. ఆదాయాలు పెరిగి కొనుగోలు శక్తి జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వినాయక చవితి పర్వదినానికి ప్రత్యక్ష పాత్ర ఉంది. రకరకాల పనులు చేసుకునే వారికి ఈ చవితి సరిసంపదలను తీసుకొస్తుంది. ప్రతి కుటుంబంలో 3-15మంది విగ్రహాల తయారీలో కార్మికులుగా పనిచేస్తున్నారు. కొన్ని లక్షలమంది కార్మికులు ఆరునుండి 10 నెలల పాటు ఉపాధి పొందుతున్నారు. ఎక్కువ మంది కార్మికులు వంశపారంపర్యగా విగ్రహాల తయారీలో కొనసాగుతున్నారు. విగ్రహాలు వాటి డిజైన్ చేసేవారు, వారి సహాయకులు, రంగులు అమ్మేవారు, వాటిని వేసేవారు, మంటపాలు వేసే మేదరులు, మట్టిని అందించే కుమ్మరులకు పని దొరుకుతుంది. వీరితోపాటు పందిళ్లు వేసేవారు, సన్నాయి, బ్యాండ్ మేళం వారికి, బట్టలుకుట్టే వారికి పని లభిస్తుంది. వినాయక చవితి ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి వినియోగం ఆదాయ సృష్టికి దోహదపడుతుంది. దేవుడి అలంకరణకు పూలు కావాలి కాబట్టి ఉద్యానవన పంటలకు డిమాండ్ ఏర్పడుతుంది. ఉద్యానవన పంటలు పండించే రైతులకు ఈకాలంలో మంచి వ్యాపారం జరిగి వారికి ఆదాయం చేకూరుతుంది. అలాగే పూలు అమ్మేవాళ్లు పూల దండలు అల్లేవారు, పూలతో అలంకరణ చేసేవారికి డిమాండ్ ఉంటుంది. ప్రతీ మండపంతోపాటు దాని ముందు వేసే రకరకాల విద్యుత్ దీపాల అలంకరణలు కొత్త శోభను తీసుకొస్తుంది. ఆయా వ్యాపారాలు చేసేవారికి ఈ సీజన్ మంచి గిరాకీ ఇస్తుంది. అలాగే కొబ్బరికాయలు, రకరకాల పళ్లు, పూజచేసే పత్రి, మామిడాకులు, ఇలా వీనట్నింటిని పండించే సన్నకారు రైతులకు ఇదో మంచి సీజన్. సన్నకారు రైతులకు ఆర్థిక ఆసరా ఏర్పడుతుంది. వారి ఆదాయాలు పెరుగుతాయి. దాదాపు ప్రతీ వినాయక మండపంలో అన్న సంతర్పణ జరుగుతుంది. భక్తులంతా కలిసి సామూహిక భోజనాలు చేస్తారు. సమాజంలో సమష్టి భావన బలపడి సామరస్యత పెరుగుతుంది. ఈ పండుగ సమయంలో వంట మనుషులకు, వారి సహాయకులకు టెంట్‌హౌజ్‌లకు భలే గిట్టుబాటవుతుంది. నవరాత్రుల్లో పూజలు చేసే పురోహితులు, బ్రాహ్మణ పండితులకు తగిన గౌరవం వినాయకచవితి ఇస్తుంది. తగిన సంభావణలతో వారు సంతోషంగా ఉంటారు. ఇకవిగ్రహాలు తీసుకొచ్చేటప్పుడు నిమజ్జనాలు చేసే సమయంలోనూ, ట్రాలీలు, లారీలు, ఇతర వాహనాలకు భారీగా డిమాండ్ ఉంటుంది. చివరకు రోజువారీ కూలీలు సైతం ఈ చవితిలో ఎంతో కొంత సంపాదించుకుంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎన్నో అభివృద్ధి చెందిన దేశాలు సైతం ఆర్థిక మాంద్యం ఉచ్చులో చిక్కుకుంటున్నా మనదేశంలో అలాంటి కష్టాలు అంతగా లేకపోవడానికి ఇలాంటి పండుగలు, పర్వదినాలే కీలక పాత్ర పోషిస్తాయని చెప్పడంలో అనుమానాలు అక్కర్లేదు. దాదాపు ప్రతి పండుగ సందర్భంగా వేల కోట్ల వ్యాపారం జరగడం వల్ల రకరకాల కులవృత్తులు, వ్యాపారాలు చేసుకునే వారందరికీ ఈ పర్వదినాలు ఎంతోకొంత సంపదను సమకూరుస్తాయి. ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. దీంతో మాంద్యం మాటేవినబడదు. వినాయక చవితి పండుగతోపాటు అన్ని పండుగలను పర్యావరణానికి హాని జరగకుండా జరుపుకునేలా చర్యలుతీసుకోవాలి. డి.జెలు శబ్దకాలుష్యం జరిపేవాటిని నిషేధించాలి. ప్రతి పండుగను గౌరవించాలి. మానవత్వం వెల్లివిరిసేలా పండుగలను జరుపుకోవాలి. ●

# ఎపి, తెలంగాణకు మరో 2 వందేభారత్‌లు

## గుజరాత్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ



**అహ్మదాబాద్, సెప్టెంబరు 16:** దుర్గ్, విశాఖపట్టణం వందేభారత్‌రైలును సోమవారం ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇప్పటికే విశాఖపట్టణం సికింద్రాబాద్, భువనేశ్వర్, విశాఖపట్టణం, సికింద్రాబాద్ విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇవి విశాఖ పట్టణం నుంచి ప్రయాణించే నాలుగోది. రాయపూర్ విజయనగరం మార్గంలో ఇది మొదటిది. దీనితోపాటు నాగ్‌పూర్ సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా మోడీ ప్రారంభించారు. సికింద్రాబాద్ నాగ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ప్రయాణీకులకు 19వ తేదీనుంచి అందుబాటులోకి రానున్నది. దుర్గ్ విశాఖ 20829 రైలు దుర్గ్‌నుంచి వారానికి ఆరురోజులు గురువారం మినహా అన్ని రోజుల్లోను నడుస్తుంది. ఉదయం 5.45కు బయలుదేరి అదే రోజు 13.45 గంటలకు విశాఖచేరుతుంది. తిరుగుప్రయాణంలో విశాఖనుంచి వందేభారత్ మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 10.50 గంటలకు దుర్గ్‌చేరుతుంది. ఈనెల 20వ తేదీనుంచి ఈరైలు రెగ్యులర్‌గా రాకపోకలు సాగిస్తుంది. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ప్రతిపక్షాలు తన ప్రవర్తించిన తీరునుగుర్తుచేసారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రతి పక్షాలు తనను అనేక సార్లు ఎగతాళి చేసాయన్నారు.

అయితేప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో ప్రతి పక్షాలు ఎంతో అవమానించాయని, ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 100 రోజుల ప్రభుత్వ ప్రణాళికను పూర్తిచేయడంపైనే దృష్టిసారించానని అన్నారు. దేశ అభివృద్ధికోసం ఎలాంటి అవకాశం వదులుకోలేదని, విదేశాల్లోనూ మన అభివృద్ధి కోసం ప్రయత్నాలు జరిగాయి. ఈ వందరోజుల్లో రూ.15 లక్షలకోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం అయ్యాయన్నారు. మూడు కోట్ల ఇళ్లునిర్మిస్తామని హామీ ఇచ్చామని, వేగంగా ఆ పనులు చేపడతామన్నారు. గ్రామ, పట్టణ ప్రజల జీవనాన్ని మెరుగుపరచడంపై దృష్టిపెడుతున్నట్లు మోడీ తెలిపారు. దేశంలోని ప్రతి పౌరుడు ప్రపంచంలో భారత్‌కు బ్రాండ్ అంబాసిడర్ కావాలని కోరుకుంటుంటే మరోవైపు కొంత మంది మాత్రం తప్పుడు పనులు చేస్తూ దేశసమైక్యతపై దాడిచేస్తున్నారని విమర్శించారు. ఈ శతాబ్దం మనదేశానికి బంగారు కాలమని వచ్చే25ఏళ్లలో భారత్‌నుఅభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుతామని ప్రధాని ధీమా వ్యక్తంచేసారు.



# మహిళా భద్రతపై ప్రజాచైతన్యం పెంచాలి

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** సమాజంలో మహిళల భద్రత, గౌరవంపై అవగాహన పెంచాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఏ మహిళ ఎక్కడైనా, ఎప్పుడైనా అభద్రతకులోనుకాని పరిస్థితి నెలకొల్పాల్సి ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఏదైనా దేశ బలం మహిళల సాధికారతపైనే ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. సిఎన్ఎన్ న్యూస్ 18 షీ శక్తి 2024 కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మన మహిళలు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎప్పుడూ ధైర్యం, శక్తి ప్రదర్శిస్తూ ముందడుగు వేస్తున్నారు.

మనదేశంలో ఆడవారి భద్రతకు సంబంధించి కఠినచట్టాలు చేశారు. అయినా కానీ, దురదృష్టవశాత్తు అభద్రతా భావం ఇంకా కొనసాగుతోంది. సంప్రదాయవాదం, సామాజిక సంకుచిత భావంతో మహిళలు పోరాడుతున్నారు.

చాలా మార్పులు జరిగినా ఏళ్ల తరబడి నాటుకుపోయిన సామాజిక భావనలు మహిళా సమానతకు అడ్డంకిగా మారుతున్నాయి. సమాజంగా మనమంతా ఆత్మపరిశీలన చేసుకుని పరిస్థితి మెరుగుపడటానికి ఏంచేయాలని ప్రశ్నించుకోవాల్సిన అవసరముంది. మహిళలకు భద్రత, గౌరవం అనేది దేశ ప్రగతికి చాలా కీలకం.

మహిళలకు రక్షణ, వారి మర్యాదను కాపాడతామని మనందరం కలిసి బలమైన నిర్ణయం తీసుకుని ముందుకు సాగాలి. కొన్ని వందల సంవత్సరాల క్రితమే మనదేశానికి మాతృ హోదా ఇచ్చాము. మనం పుట్టిన ప్రదేశాన్ని తల్లిగా భావిస్తాం.

మహిళలకు అత్యుత్తమ గౌరవం ఇచ్చే సంప్రదాయం ఇక్కడ ఉంది. మహిళలను దేవతలుగా పూజిస్తాం.

ఒకవైపు దుష్ట సంహారం చేసే కాళీ, దుర్గగా, మరోవైపు ఆశీర్వదించే లక్ష్మీ, సరస్వతిగా కొలుస్తాము. మహిళలు నిజమైన శక్తికి ప్రతిరూపాలు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

ఈసారి షీ శక్తి కార్యక్రమం బ్రేకింగ్ బ్యారియర్స్ అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు. వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన మహిళలు దీనిలో పాల్గొని వారి అనుభవాలను పంచుకోనున్నారు.

# కేజ్రీవాల్ తర్వాత సిఎం ఎవరు?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో, ఈరోజు మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా కేజ్రీవాల్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఇరువురు నేతలు పార్టీ ముఖ్యమంత్రి పదవిని గురించి చర్చించారు. అవినీతి ఆరోపణల విషయంలో ప్రజలు తనను నిర్దోషిగా తీర్పు ఇచ్చిన తర్వాతే తిరిగి ఆ పదవిలోకి వస్తానని ఆయన తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ముఖ్యమంత్రి సీటులో ఎవరిని కూర్చోబెడుతుందనేది పెద్ద ప్రశ్నగా మారింది.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు రాబోయే ఫిబ్రవరిలో జరగాల్సి ఉండగా, మహారాష్ట్ర ఎన్నికలప్పుడే అసెంబ్లీ ఎన్నికలను కూడా నవంబర్‌లో జరిపించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఆప్ పార్టీ సమర్థుడైన నాయకత్వం కోసం చూస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్ అయినప్పటి నుంచి ఢిల్లీ మంత్రి ఆతిషి పార్టీకి సంబంధించిన అన్ని వ్యవహారాలను చూస్తున్నారు. ప్రస్తుతం సిఎం రేసులో విద్య, పిడబ్ల్యూడి శాఖలను నిర్వహిస్తున్న ఆతిషి, మూడుసార్లు గ్రేటర్ కైలాష్ ఎమ్మెల్యేగా ఉన్న సౌరభ్ భరద్వాజ్, ఆప్ నేషనల్ ఎగ్జిక్యూటివ్, పొలిటికల్ అఫైర్స్ కమిటీసభ్యుడు,రాజ్యసభ ఎంపి రాఘవ్ ఛాదా, ఆప్ సీనియర్ సభ్యుడు కైలాష్ గెహ్లోట్, రాజ్యసభ ఎంపీ సంజయ్‌సింగ్‌లు ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు.

# జమిలి ఎన్నికల నిర్వహణ అసాధ్యం

### కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** ఎన్డీయే పాలనలోనే జమిలి ఎన్నికల నిర్వహణ మొదలవుతుందన్న ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కీలక వ్యాఖ్యలుచేసారు. ప్రస్తుత రాజ్యాంగం ప్రకారం దేశంలో జమిలి ఎన్నికలకు నిర్వహించడం అసాధ్యమని అన్నారు. అలా చేయాలనుకుంటే రాజ్యాంగానికి కనీసం ఐదు సవరణలు అయినా చేయాల్సివస్తుందని అన్నారు. ఈ రాజ్యాంగ సవరణలను ఉభయసభల్లో ప్రవేశపెట్టేందుకు ఎన్డీయే సర్కారువద్ద తగిన సంఖ్యా బలం లేదని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే విధానాన్ని ఇండియా కూటమి వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. రిజర్వేషన్లు రద్దుచేయాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఇటీవలిప్రధాని వ్యాఖ్యలపై స్పందిస్తూ ఎన్నో ఏళ్లుగా రిజర్వేషన్ల కోసం పోరాడుతునానమని వాటిని రద్దు చేయాలని ఎందుకు కోరుకుంటామని 50శాతం రిజర్వేషన్లపరిమితిని తొలగించాలని మేం చెబుతున్నామని అన్నారు. జనాభా రిజర్వేషన్లు ఉండాలని మేంఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నామ న్నారు. అక్టోబరు 5నజరిగే హరియాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తుందా అని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఎన్నికలు జరిగినఅనంతరం ఎమ్మెల్యేల ఇష్టాఇష్టాలను తెలుసుకున్నాక సిఎం ఎవరనేది హైకమాండ్ ప్రకటిస్తుంది. అదే పద్ధతి. హరియాణలోనూ అదేవిధానం కొనసాగిస్తామని తెలిపారు.

హరియాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి కృషిచేస్తా మని నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోడీ ఎర్రకోటనుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికలపై ప్రస్తావన చేసారు.

# ట్రక్కు, వ్యాన్ ఢీ 8 మంది మృతి

### 18 మందికి తీవ్ర గాయాలు

**సిరోహి,(రాజస్థాన్), సెప్టెంబరు 16:** రాష్ట్రంలోని సిరోహి జిల్లాలో ఆదివారం రాత్రి హైవేపై వెళుతున్న ఒక జీపు ట్రక్కును ఢీకొనడంతో ఎనిమిది మంది చనిపోయారు. మరో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సిరోహిజిల్లా లోని పింద్వారా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. చనిపోయినవారిలోఇద్దరు మహిళలు, ఒక చిన్నారి కూడా ఉన్నట్లు తేలింది. జీపులో పరిమితికి మించి ప్రయాణీకులున్నారని, అలాగే రాంగ్‌వే అంటే తప్పుడు మార్గంలో వస్తోందని అందువల్లనే ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టిందని తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పింద్వాడా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ హమీర్ సింగ్ మాట్లాడుతూ పరిమితికి మించిన ప్రయాణీకులతో వస్తున్న జీపు ట్రక్కును ఢీకొన్నదని, దీనితో ఐదుగురు పురుషులు, ఒక చిన్నార, ఇద్దరు మహిళలు స్పాట్‌లోనే చని పోయారని వెల్లడించారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**NW/148/WIII/Tender Notice/GS/ 2024-25 తేది: 13.09.2024**

PUB/0919/24

క్రింద పేర్కొన్న పనికి బహిరంగ టెండర్ కోరడమైనది మరియు టెండర్ వివరాలు www.ireps.gov.in వద్ద ఇప్పటికే అప్‌లోడెడ్ చేయడమైనది.

**క్ర.సం.1, టెండర్ నం.:** T-202425-GS-001, **అథారిటీ** Dy.CE/GS/NED ప్రకటించబడిన **టెండర్ విలువ:** రూ.లలో 24,06,75,969.00, **బయానా:** రూ.లలో 13,53,400/-, **పూర్తి చేయు కాలం:** 15 నెలలు, **టెండర్ ఫారం ధర:** రూ.లలో 0, **పని వివరణ:** SCR గతిశక్తి, నాందేడ్ డివిజన్: దక్షిణ మధ్య రైల్వే యొక్క మెయిన్ లైన్‌లు పూర్ణా-అకోలా & పూర్ణా-సికింద్రాబాద్ అనుసంధానికి (3.22 Km) పూర్ణా జంక్షన్ స్టేషన్ వద్ద ప్రతిపాదిత బైపాస్ లైన్ ప్రతిపాదిత ఎర్త్ వర్క్ నిర్వర్తించడానికి IRS GE:0004 స్పెసిఫికేషన్‌కు బ్లాంకెటింగ్ కలిపి కటింగ్/ఫార్మేషన్, మైనర్ వంతెనలు, డ్రైన్, ప్లాట్‌ఫాం నిర్మాణంతో COP, RBG బిల్డింగ్, గూమ్‌ట్టీలు, సరఫరా, రవాణా మరియు డంపింగ్ స్టోన్ బల్లాస్ట్. P. వే సామగ్రి రవాణా, BG ట్రాక్ యొక్క లింకింగ్, వేయుట, SEJs, అసెంబ్లింగ్, చొప్పించడం పాయింట్‌లు మరియు క్రాసింగ్‌లు, ఇతర సంబంధిత నానా విధాల పనులు నిర్వర్తించుట.

**క్ర.సం.1, టెండర్ నం.:** T-202425-GS-001, అదే తరహా పని (50 లక్షలు పైగా ధరతో) "ఏ రకమైన వంతెనలకైనా మరియు నిర్మాణంలో ఎర్త్‌వర్క్ అమలు కలిగిన ఏ సివిల్ ఇంజనీరింగ్ పని అయినా"

పై టెండర్ **10.10.2024 15:00 గం.** వద్ద ముగింపు చేయబడును.

**డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/GS/ నాందేడ్**

**బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. NED/E.29/ TrD/Tender/12 & 13/2024-25 తేది 13.09.2024**

PUB/0920/24

దిగువ సంతకందారునిచే క్రింది పనులకు సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి.

**క్ర.సం.1, టెండర్ నం.:** N/E.29/TrD/ Tender/12/ 2024-25, **పని వివరణ:** నాందేడ్ డివిజన్‌లో బద్నపూర్-కర్మాడ్ స్టేషన్‌ల మధ్య గెవ్‌రాయ్ వద్ద రెండు లూప్ లైన్‌ల ఏర్పాటు-OHE ఏర్పాట్లు. **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **సుమారు విలువ:** రూ.3,18,33,822/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ.3,09,200/-

**క్ర.సం.2, టెండర్ నం.:** N/E.29/TrD/ Tender/13/ 2024-25, **పని వివరణ:** పూర్ణా-అకోలా లైన్‌ను మన్మాడ్-సికింద్రాబాద్ లైన్‌కు కలపడానికి పూర్ణా జంక్షన్ వద్ద బైపాస్ లైన్‌కు ప్రస్తుతం ఉన్న SCADAకు మార్పుతోసహా కొత్త SSP ఏర్పాటు, 25 KV AC OHE యొక్క డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్ష మరియు కమిషనింగ్, **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **సుమారు విలువ:** రూ.3,36,33,868/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ.3,18,200


ముగింపు తేది: **14.10.2024 16:00 గం. వద్ద.**

A1183 **సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TR/నాందేడ్**

**తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.**


# కెనడాలో తెలుగు విద్యార్థి దుర్మరణం

**సరూర్‌నగర్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** కెనడాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్‌కు చెందిన ఓ యువ కుడు అక్కడి చెరువులో ఈత కొడుతూ ప్రమాద వశాత్తు మునిగి దుర్మరణం పాలయ్యాడు. పుట్టిన రోజు నాడే ఆ యువకుడు మృత్యువు ఒడిలోకి చేరడం కుటుంబంలో తీరని విషాదం నింపింది. వివరాల్లోకి వెళ్తే.. నగర శివార్లలోని మీర్‌పేట్ ఓల్డ్ బాలాజీనగర్‌కు చెందిన అడప రవి, సునీత దంపతుల ఇద్దరు కుమారులు ప్రణయ్, ప్రణీత్‌లు కెనడాలో ఉన్నత విద్యా భ్యాసం కోసం కొన్ని సంవత్సరాల క్రితం వెళ్లారు. వీరిలో చిన్నవాడైన ప్రణీత్ (26) 2019లో అక్కడికివెళ్లి పిజి పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. ఇదిలా ఉండగా గత ఆదివారం ప్రణీత్ పుట్టినరోజు ఉండడంతో తన సోదరుడు ప్రణయ్‌తో పాటు మరో ముగ్గురు స్నేహితులతో కలిసి టోరంటోని లేక్ క్లియర్ ప్రాంతానికి శనివారం సాయంత్రం వెళ్లారు. ఆదివారం ఉదయం బోటింగ్ వెళి తిరిగి వస్తూ అక్కడి లేక్‌లోనే ఈత కొట్టారు. ఆరుగురిలో ప్రణీత్ తప్ప అందరూ ఒడ్డుకు చేరుకోగా తమ్ముడు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన అన్న ప్రణయ్ గాలించాడు. అప్పటికే తమ్ముడు మునిగి పోయినట్లు గ్రహించి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో అక్కడి పోలీసులు గాలింపు జరిపి లేక్‌లో నుండి ప్రణీత్ మృతదేహాన్ని బయటకు తీసి తదుపరి పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవానికి పెరేడ్‌గ్రౌండ్ ముస్తాబు



## భారీ పోలీసు భద్రత.. ఏర్పాట్లు పరిశీలించిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు సికింద్రాబాద్ పరేడ్ మైదానం ముస్తాబైంది. సోమవారం పరేడ్ మైదానంలో ఏర్పాట్లను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ జాతి ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టవద్దని చాలా సందర్భాల్లో మాట్లాడాం, కానీ ఆనాటి కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నడూ స్పందించలే దన్నారు. వాళ్ల స్వార్థ కోణంలో ఆలోచించు కున్నారు తప్ప తెలంగాణా జాతి కోరుకునేటువంటి ఆలోచన చేయలేద న్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విమోచన దినాన్ని బాజాప్తా జరిపి తీరుతామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా రాజకీయ వత్తిళ్లకు లోనయ్యి తెలంగాణ జాతిని, ప్రజల ఆత్మగౌరవాన్ని అవమాన పరిచాడని ఈటల ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్న నాడు కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా భారతీయ జనతాపార్టీ సెప్టెం బరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుతామని చెప్పిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. కేంద్రంలో అధికా రంలోకి వచ్చిన తరువాత తెలంగాణా పేరు చెప్పుకున్న పార్టీ కూడా తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపర్చిం దన్నారు. కాబట్టి ఆ బాధ్యత నెత్తిమీద వేసుకుని విమోచన దినోత్సవం అమలు చేసే దాంట్లో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నాయకత్వంలో ఇక్కడ విమో చన దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.


కేంద్ర ప్రభుత్వం అధికారికంగా అన్ని రకాల లాంఛనాలతో ఉదయం గం. 8.00లకు జెండాను ఆవిష్కరించి తెలంగాణ స్వతంత్ర్య దినోత్సవాన్ని,విమోచన దినోత్సవం జరుపుకోబోతున్న సందర్భంగా మేధావు లుగా, సంఘ సంస్కర్తలుగా, రాజకీయ నాయకులుగా, చైతన్య పరులుగా ఈ వేడుకలలో పాల్గొని అమరుల త్యాగాలను మరో సారి గుర్తు చేసుకుందామని తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు. వందల సంవత్సరాలు జరిగినటువంటి పోరాటంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా అనేకమంది అమరులయ్యా రన్నారు. అందులో పత్రిక రచయితలు, ఉద్యమకారులు, ఆనాటి నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన వారు చనిపోయారన్నారు. చివరి సమయంలో ఏ రజాకార్ల మూకలైతే ప్రజానీకం మీద విచ్చల విడి దాడులు చేస్తున్నపుడు దాన్ని సహించలేక తిరగబడినటువంటి అనేక మంది అమరులయ్యారని ఆయన పేర్కొన్నారు. అమరుల త్యాగాలను ఈ జాతి ఎప్పుడు మర్చిపోదన్నారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, కొన్ని వేలాది మంది అమరులు, వాళ్ల అమూల్యమైన ప్రాణాలు పణంగా పెట్టి తెచ్చిందేనని ఈటెల గుర్తు చేసారు. తెలంగాణా ప్రజలను తాను వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నానని, ప్రతి ఊర్లో మనం జెండా పండుగ జరుపుకొని తెలంగాణా జాతి విమోచన దినోత్సవం గొప్పగా జరుపుకోవాలని కోరుతున్నానన్నారు. కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి, సికిందరాబాద్ పార్లమెంట్ ల ప్రజలు ఉదయాన్నే వచ్చి విమోచన దినోత్సవం వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని ఈటల రాజేందర్ కోరారు.

**అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు..**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వివిధ రకాలైన కళాకారుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. గుస్సాడి, డప్పు, లంబాడి నృత్యం వివిధ రకాలైన ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

# హైదరాబాద్‌ను ప్రపంచ ఫార్మా కంపెనీల క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతాం

## జీనోమ్ వ్యాలీలో పెట్టుబడుల విస్తరణపై ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 16:** నగర శివారులోని జినోమ్ వ్యాలీలో ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు రూ.3000 కోట్లకు పైబడిన పెట్టుబడులతో ఏర్పాటు చేసిన ఔషధ పరిశ్రమ,ఆర్ అండ్ సెంటర్, మౌలిక సదుపాయాల కేంద్రాన్ని సోమవారం నాడు ప్రారంభించారు. జీనోమ్ వ్యాలీలో పెట్టుబడుల విస్తరణపై వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై చర్చించారు. తర్వాత లారస్ లేబరెటరీస్ యూరప్‌కు చెందిన కెఆర్ కెఏ అనే బహుళ జాతి సంస్థతో కలిసి ఏర్పాటు చేసిన ఉత్పాదన కేంద్రాన్ని ప్రారంభించారు. లారస్ వచ్చే నాలుగేళ్లలో ఈ సదుపాయంలో రూ.2,500 కోట్ల పెట్టుబడి పెడుతుంది. 2800 మంది నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. 3జివి అనే భవనాల సముదాయాన్ని కూడా ఆయన ఆవిష్కరించారు. అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన రూ.105 కోట్ల విలువైన ఈ భవన సముదాయం పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తే పలు పరిశోధన సంస్థల ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 3జివి 1,50,000 చ.అడుగుల్లో ఈ సముదాయాన్ని నిర్మించింది. 8.5 ఎకరాలల్లో బయోపొలిస్ అనే సంస్థ ఏర్పాటు చేయనున్న భవన సముదాయానికి శ్రీధర్‌బాబు శంఖుస్థాపన చేశారు. రూ.700 కోట్ల వ్యయంతో బయోపొలిస్ ఇక్క డ పది లక్షల చదరపు అడుగుల్లో అన్ని వసతులతో కూడిన ప్రాం గాణాన్ని అభివృద్ధి చేస్తుంది. ఇందులో ప్రయోగాలు, ఆర్ అండ్ సెంటర్లు, అంకుర సంస్థలకు స్థలాన్ని అద్దెకి స్తారు. ఈ కాంప్లెక్స్ పూర్త యిన వెంటనే కార్యకలాపాలు ప్రారంభించడానికి పలు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి.

అవిన్ని కార్యరూపం దాలిస్తే 6500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అనంతరం శ్రీధర్‌బాబు జినోమ్ వ్యాలీ అభివృద్ధి, విస్తరణపై 30 పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమయ్యారు. ఇందులో భారత్ బయోటెక్, సింజిన్,బయోలజికల్-ఇ, జెఎంపీ లాంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఉన్నారు. జినోమ్ వ్యాలీని ఏషియాలోనే అధునాతన ఫార్మా, పరి శోధనలు, లైఫ్ సైన్సెస్ చిరునామాగా మారాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని శ్రీ ధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. నూతన ఆవిష్కరణలకు సంబంధించి సానుకూల వాతావరణాన్ని తాము కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీనిని సద్వినియోగం చేసుకుని దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి,విస్తరణ పనులకు సంబంధించి హామీ ఇచ్చిన మేరకు పనులు పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. కేంద్రీకృత రసాయన శుద్ధి ప్లాంటు,రోడ్ల విస్తరణ,పచ్చదనం పెంపొందించటం లాంటి సదుపాయాలతో జీనోమ్ వ్యాలీని ఒక ఆకర్షణీయ ఉత్పాదన, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

జినోమ్ వ్యాలీ కార్యక్రమాల్లో శ్రీధర్‌బాబుతో పాటు టిజిఐఐసి ఛైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి,మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పొత్రు,టిజిఐఐసి ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, లైఫ్‌సైన్సెస్, ఫార్మా డైరెక్టర్ శక్తి నాగప్పన్,టిజిఐఐసి సిఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ విమోచన, విలీనంలో బిజెపి పాత్ర లేదు

### రాజకీయం కోసం ఆ పార్టీ చరిత్రనే వక్రీకరిస్తోంది

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం విలీనం, విమోచనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందనీ, ఇందులో బీజేపీ పాత్ర ఏమాత్రం లేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా..జి.చిన్నారెడ్డి అన్నారు. ఎలాంటి రక్తపాతం లేకుండా రాజనీతితో అప్పటి హోంమంత్రి వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌ను భారతదేశంలో విలీనం చేయించారని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం తెలంగాణ సచివాలయం మీడియా పాయింట్‌లో చిన్నారెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. విమోచన, విలీనం విషయంలో ఏమాత్రం విషయ పరిజ్ఞానం లేని బీజేపీ, ఇతర పార్టీల నేతలు అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. చరిత్ర ఆధారంగా భవిష్యత్ నిర్మాణం జరుగుతుందనీ, చరిత్రను ఎవరూ మార్చలేరని పేర్కొన్నారు. దీనిని వక్రీకరించే ప్రయత్నం చేయడం బీజేపీ నాయకులకు తగదని సూచించారు. భావి తరాలకు చారిత్రక వాస్తవలు తెలపాల్సిన బాధ్యత రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులకు ఉంటుందనీ, అయితే, రాజకీయాల కోసం చరిత్రను విస్మరిస్తే రాజకీయ పార్టీల ఉనికి గాని, బీజేపీ పరువు గానీ బజారు పాలవుతుందని వ్యాఖ్యానించారు. విమోచన, విలీనం చరిత్ర తెలియకుండానే బీజేపీ నేతలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారనీ, వాస్తవానికి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమయ్యే నాటికి బీజేపీ అసలు పుట్టనే లేదనే విషయాన్ని ఆ పార్టీ నేతలు గ్రహించాలని ఈ సందర్భంగా చిన్నారెడ్డి సూచించారు.

# లడ్డూ వేలం ఊరేగింపులో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి



శ్యాంప్రసాద్ (ఫైల్)

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 16, ప్రభాత వార్త :** సరదాగా అప్పటివరకు గణేశ లడ్డూ వేలం పాటలో, నిమజ్జనోత్సవంలో తోటి స్నేహితులు, భక్తులతో కలిసి ఉత్సాహంగా గడిపిన వ్యక్తి గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. దాంతో రాజధాని హైదరాబాద్ నగర శివారుల్లో ఉన్న మణికొండ మున్సిపల్ అల్కాపురి కాలనీలో విషాదం చోటుచేసుకుంది. కర్ణాటకకు చెందిన శ్యాంప్రసాద్ (43) గచ్చిబౌలిలోని ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. ఇతడికి భార్య ఓ కుమారుడు ఉన్నారు. ఆదివారం రాత్రి ఏడున్నర గంటలకు వినాయక మండపంలో జరిగిన లడ్డూ వేలం పాటలో పోటాపోటీగా పాటపాడాడు. రూ.15.లక్షల 50.వేల వరకు పాడి వదిలేయగా తన స్నేహితుడే అయిన సురేష్ రూ.16లక్షలకు దక్కించుకున్నాడు. ఆ తరువాత నిమజ్జనోత్సంలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కొంత దూరం వచ్చాక ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. స్నేహితులు వెంటనే ఆసుపత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# వైద్యుల సంఘం ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

### 29న ఎన్నికల నిర్వహణ

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సెంట్రల్ అసోసియేషన్ (టీజీజీడీఏ) ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికలు నిర్వహించేందుకు గాను సీనియర్ న్యాయవాదులు మొహిద్దిన్, న్యాయవతి ప్రశాంత్‌లను రిటర్నింగ్ అధికారులుగా నియమించింది. దీనికి సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైంది. ఈనెల 19 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉపసంహరణకు గడువు ఈనెల 21. కాగా, ఈనెల 29న ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉస్మానియా మెడికల్ కళాశాలలో పోలింగ్ జరుగుతుందని వైద్య వర్గాలు వెల్లడించాయి.

# అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తాం

### ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** అంబేద్కర్ రాజ్యాంగస్ఫూర్తికి అనుగుణంగా దేశంలోని అన్నివర్గాలకు సామాజిక న్యాయం జరిగేందుకు అణగారిన వర్గాలకు అన్ని అవకాశాలు కల్పిస్తామని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదరరాజనర్సింహా, శ్రీధర్‌బాబు,సీతక్క అన్నారు. జలసౌధలో సోమవారం ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రప్రభుత్వంనియమించిన సబ్‌కమిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా జనాభా ప్రాతిపదిన వర్గీకరణ చేస్తామని వివరించారు.

# ప్రజాపాలన దినోత్సవంలో కేంద్రమంత్రులు పాల్గొనాలి

### ఎంపి మల్లు రవి పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ప్రజాపాలన దినోత్సవంలో కేంద్ర మంత్రులు పాల్గొనాలని పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి పిలుపునిచ్చారు.

సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో రవి మాట్లాడుతూ కిషన్‌రెడ్డి ప్రజా పాలన దినోత్సవంలో హాజరుకాలేమని నిర్లజ్జగా తెలిపారని మల్లు రవి మండిపడ్డారు. సిఎం స్వయంగా లేఖరాసి పంపినా రాలేను అని చెప్పారని ఆయన ఆవేదన చెందారు. 1948 సెప్టెంబర్ 17 రాజుల పాలన పోయి ప్రజాపాలన మొదలైందని అందుకే సిఎం రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినంగా జరుపుతున్నారని ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి గజేంద్రషెఖావత్, బండి సంజయ్‌లను కూడా ఆహ్వానించామని ఆయన చెప్పారు.

తెలంగాణ స్వతంత్ర పోరాటంలో బిజెపి పాల్గొలేదని, నిజానికి అప్పుడు బిజెపి పుట్టలేదని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా పదేళ్ల బిఆర్ఎస్ కూడా సెప్టెంబర్ 17ను గుర్తించలేదన్నారు.

# సాధారణ స్థాయికి చేరుకుంటున్న ఉల్లి ధరలు

### వెల్లడించిన కేంద్రం

### త్వరలో హైదరాబాద్‌కు విస్తరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** గత కొన్ని నెలలుగా ఆకాశాన్నం టుతున్న ఉల్లిపాయల ధరలు క్రమేపీ సాధారణ స్థాయికి చేరుకుంటున్నాయని కేంద్రం ప్రకటించింది. సబ్సిడీ ఉల్లిని విక్రయించేందుకు చర్యలు చేపట్టడంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కొద్ది రోజుల్లోనే వాటి ధర 5 రూపాయల మేర తగ్గాయని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ, ముంబై, చెన్నైతో పాటు, దేశంలోని ఇతర నగరాల్లో ఉల్లి ధరలు తగ్గుతున్నాయని వెల్లడించింది. ఢిల్లీ తదితర నగరాల్లో ప్రభుత్వం కిలో ఉల్లిని 35 రూపాయలకు విక్రయిస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 5వ తేదీన ప్రారంభించిన సబ్సిడీ ఉల్లిపాయలను విక్రయించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా కొన్ని రోజుల్లోనే ప్రధాన నగరాల్లో ధరలు తగ్గుముఖం పడుతున్నాయని తెలిపింది. ప్రభుత్వం మొబైల్ వ్యాన్‌లు, ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ అవుట్‌లెట్ల ద్వారా కిలోకు 35 రూపాయల సబ్సిడీ దరకు ఉల్లిపాయలను విక్రయిస్తున్నట్లు వివరించింది. ఢిల్లీ, ముంబైలలో ప్రారంభమైన ఈ సబ్సిడీ ధరకు ఉల్లి సరఫరా కార్యక్రమం ఇప్పుడు చెన్నై, కోల్‌కతా, పాట్నా, రాంచీ, భువనేశ్వర్, గౌహతితో సహా ఇతర ప్రధాన నగరాలకు విస్తరించినట్లు కేంద్రం వెల్లడించింది. కాగా ఉల్లి విక్రయాలకు డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వం సబ్సిడీ ఉల్లి పరిమాణాన్ని పెంచాలని నిర్ణయించినట్లు తెలియచేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్, బెంగుళూరు తదితర నగరాలతో పాటు, అన్ని రాష్ట్ర రాజధానులకు ఉల్లి సబ్సిడీ స్కీంను విస్తరించనున్నట్లు పేర్కొంది. ఈ కామర్స్, మదర్ డెయిరీ, కేంద్రీయ భండార్ అవుట్‌లెట్ తదితర వాటి ద్వారా సబ్సిడీ ధరకు ఉల్లి పాయలను విక్రయించేందుకు చర్యలు చేపడతున్నట్లు తెలిపింది.

# దోస్త్ స్పెషల్ డ్రైవ్‌లో చేరడానికి గడువు పొడిగింపు

### 19 వరకు అవకాశం

### 12,756 మంది సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరడానికి దోస్త్ ద్వారా స్పెషల్ డ్రైవ్ ఫేజల్‌లో సీటు పొందిన విద్యార్థులకి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దోస్త్ ద్వారా స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి గడువును పొడిగించారు. ఈ నెల 16 వరకు ఉన్న గడువును కాస్త 19 వరకు పొడిగిస్తున్నట్టు దోస్త్-2024 కన్వీనర్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 12,756 సీట్లను కేటాయిస్తూ ఈ నెల 12న దోస్త్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

స్పెషల్ డ్రైవ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి ఈ నెల 13 నుంచి 16 వరకు అవకాశమిచ్చారు. ఆయా కాలేజీల్లో చేరడానికి సోమవారంతో గడువు ముగియడంతో.. విద్యార్థుల విజ్ఞప్తుల మేరకు గడువును పొడిగించినట్టు లింబాద్రి ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటికే దోస్త్ ద్వారా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేపట్టగా.. స్పెషల్ ఫేజ్‌లో మరోసారి సీట్ల కేటాయింపును చేపట్టారు. ఇవి పూర్తయిన తరువాత ఇంజనీరింగ్‌లో సీట్ల కేటాయింపులు పూర్తయిన తరువాత ఇప్పుడు స్పెషల్ డ్రైవ్‌లో సీట్లను కేటాయించారు. మొత్తం స్పెషల్ డ్రైవ్‌లో 13,093 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా వారిలో 12,756 మందికి సీట్లను కేటాయించారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 337 మందికి సీట్లను కేటాయించ లేదు. స్పెషల్ డ్రైవ్ సీట్లను కేటాయించిన తరువాత వారికి కాలేజీల్లో చేరడానికి ఈ నెల 19 వరకు అవకాశం కల్పించామని.. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆయా కాలేజీల్లో చేరాలని ప్రొఫెసర్ లింబాద్రి సూచించారు.

# 25న మిలియన్ మార్చ్ తరహాలో 'కుల గణన మార్చ్'

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న తెలంగాణ ఉద్యమంలో మిలియన్ మార్చ్ నిర్వహించినట్లు అదేతరహాలో కులగణన మార్చ్ నిర్వహిస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసికులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి జాజుల ముఖ్య అతిధిగా హాజరై ఈనెల 25న సుందరయ్య విజ్ఞానకేంద్రం నుంచి ఇందిరాపార్కు వరకు నిర్వహించే కులగణన మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లా డుతూ కులగణన ప్రక్రియ ప్రారం భిస్తామంటూ మార్చి 15న జివో నెంబర్ 26ను జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల పాటు సబ్దతగా ఉండి కులగణణ చేయ కుండా ఎన్నికలకు నిర్వహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. వారి ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు తాము హైకోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం దిగివచ్చి కులగణన ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ కుటిల నీతి తమకు తెలుసని కేంద్రంలో రాహుల్ గాంధీ ఒకటి చెబితే తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదని, జనాభాలో 136 కులాలుగా 60శాతం మంది బిసిలం ఉన్నామని బిసిలు నిప్పులాంటి వారని వారితో చెలగాటమాడవద్దని సూచించారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి 48గంటల్లోపు కులగణనపై స్పష్టమైన వైకరి తెలియజేయాలని కులగణనపై కాంగ్రెస్ వెనక్కి తగ్గితే వారికి ఇవే చివరి ఎన్నికలు అవుతాయనాని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, శ్రీనివాస్, విక్రంగౌడ్ తదితరులు

### గణేశ నిమజ్జనం సందర్భంగా...

# అత్యవసర వైద్యచికిత్సలకు సిద్ధంగా ఉండాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** గణేశ నిమజ్జనం సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్యాన్ని అందించేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని ట్యాంక్‌బండ్‌కు లక్షలాదిగా తరలివస్తున్న గణేష్ భక్తులు, పర్యాటకులకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో మంత్రి దామోదర ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు హైదరాబాద్ నగరంలో గణేష్ నిమ జ్జనం జరుగుతున్న ప్రాంతాలలో ముందస్తుగా 30 చోట్ల హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు. నర్సింగ్ సిబ్బంది మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి వైద్య సౌకర్యాలు అవసరమైనా చేపట్టడానికి తగిన విధంగా ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నగరంలో గణేష్ నిమజ్జనం జరిగే ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్లలో అంత్యంత అప్రమత్తంగా ఉండటంతో పాటు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనే విధంగా సిద్ధంగా ఉన్నట్లు వైద్య శాఖ సిబ్బంది పేర్కొన్నారు.

# టివివిపి కాంట్రాక్ట్ కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్

### 19న ధర్నా, కమిషనరేట్ ముట్టడి

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పెండింగ్‌లో ఉన్న వేతనాల కోసం పోరుబాటకు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి గత ఏడు నెలలుగా బిల్లులు రానందున కార్మికులకు జీతాలు లేక అవస్తలు ఎదుర్కొంటున్నారని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం.నరసింహ విమర్శించారు. జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఈనెల 10 వ తేదీ నుంచి అన్ని ఆసుపత్రుల్లో రోజు ఒక గంట ధర్నా నిర్వహించి నిరసన తెలియజేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు, కాంట్రాక్టర్ల నుంచి ఎలాంటి స్పందన రాని కారణంగా ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా టీవీవీపీ ఆసుపత్రుల్లో ఒకరోజు సమ్మె నిర్వహించి కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్మికులు నెలల తరబడి జీతాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హెల్త్ ఎమర్జెన్సీని దృష్టిలో ఉంచుకుని సమ్మె నిర్వహించకుండా ఆవేదనను ఆందోళన రూపంలో తెలియజేశామనీ, అయినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టిన విధంగా కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి టీవీవీపీ కాంట్రాక్టు కార్మికులకు జీతాలు విడుదల చేయాలనీ, లేదా ఈనెల 19న కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎండి యూసుఫ్, ఎం.నరసింహ వెల్లడించారు.

# రాజీవ్ విగ్రహం కూలగొడతాం అనడం తగదు

### కాంగ్రెస్ సీనియర్ వి.హనుమంతరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ విగ్రహం సచివాలయం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ దాన్ని కూలగొడుతాం అని బిఆర్ఎస్ ప్రకటించడం తగదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ అని రాజీవ్‌గాంధీ విగ్రహం అక్కడే ప్రతిష్ట చేయడం సమంజసమని ఆయన అన్నారు. విగ్రహం ముట్టుకుంటే ప్రజలే సమాధానం చెబుతారని ఆయన అన్నారు. అలాంటి ఆలోచనలు ఉంటే బిఆర్ఎస్ నేతలు మానుకోవాలని విహెచ్ హితవు చెప్పారు. దేశంకోసం రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారని ఆ ఫ్యామిలీ మొత్తం దేశం కోసం చనిపోయిందని అన్నారు. రాజీవ్‌గాంధీ దేశాన్ని 21శతాబ్దంవైపు నడిపించడానికి కృషిచేశారని అలాంటి నేతన విగ్రహం కూలగొడుతాం అనడం సరికాదని అన్నారు. ఏదైనా విగ్రహంకు అవాంఛనీయ సంఘటన జరిగినా బిఆర్ఎస్‌కు పెద్ద నష్టాన్ని కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు.

# 21న సీతారాం ఏచూరి సంస్మరణ సభ

### హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహణ

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీభద్రం తెలిపారు. 21వ తేదిన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 11 గంటల నుంచి నిర్వహించనున్నట్టు తమ్మినేని తెలిపారు. సీపీఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సీతారాం ఏచూరి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌కి చికిత్స పొందుతూ ఈ నెల 12న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 21న ఏచూరి సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీతారం ఏచూరి మరణం జాతీయ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాలకి, ప్రత్యేకంగా రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటన్నారు. ఈ నేపథ్యంలో ఏచూరి సంస్మరణ సభను 21న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు తమ్మినేని వీరభద్రం తెలిపారు. సంస్మరణ సభలో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులుతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం కోదండరామ్‌తోపాటు ఇతర వామపక్ష పార్టీల నేతలు పాల్గొంటారని తెలిపారు.

# ఎనర్జీ ఎఫిషియన్సీకి ప్రతిష్టాత్మక అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్)కు ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. 2023-24 సంవత్సరానికి సంబంధించి భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) అందించే ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికైంది. భారత పరిశ్రమల సమాఖ్య రజతోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ సంస్థ సెక్రటరీ మిలింద్ దియోరా చేతుల మీదుగా ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ సీజీఎం అనిమేశ్ మిత్రా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఉజాలా పథకం కింద 36 కోట్ల ఎల్ఈఈ బల్బులు పంపిణీ చేయడమే కాకుండా, 1.3 కోట్ల వీధి దీపాలను అమర్చింది. ఈ నేపథ్యంలో ఈ సేవలకు గుర్తుగా ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందచేశారు. ఈ కార్యక్రమంలో భారత పరిశ్రమల సమాఖ్య తెలంగాణ ఛైర్మన్ సాయిదేవరాజులు, ఇంధన సామర్థ్య కౌన్సిల్ ఛైర్మన్ రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ రైతు కుటుంబంలో ఒకరికైనా రుణమాఫీ చేయాలి

### ముఖ్యమంత్రికి రైతు సంఘం లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** అప్పులు పెరిగిపోయి, వ్యవసాయం కలిసిరాక రైతాంగం కష్ట నష్టాల్లో కొట్టుమిట్టాడుతోందని రైతు సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. అందువల్ల ప్రతీ రైతు కుటుంబంలో కనీసం ఒకరికైనా 2 లక్షల రూపాయల వరకూ ఉన్న పంటల రుణాలను షరతులు లేకుండా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. కుటుంబంలో ఇద్దరు ముగ్గురికి రుణాలు ఉంటే అలాంటి వారి విషయంలో ఇంకా స్పష్టత లేదన్నారు. ఈ మేరకు దీనికి సంబంధం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతు సంఘం సోమవారం ఒక లేఖ రాసింది. రుణ మాఫీ అవుతుందో లేదో అనే ఆందోళనతో పలువురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఇప్పటి వరకూ కేవలం 2 లక్షల రూపాయల లోపు ఉన్న రుణాలనే అది కూడా కొందరికే మాఫీ చేసిందని పేర్కొన్నారు. తమకు ఎందుకు రుణ మాఫీ జరగడం లేదో తెలియక బ్యాంకులు, అధికారుల చుట్టూ గత నెల రోజులుగా తిరుగుతున్నారని పేర్కొంది.

# హకీంపేటలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు

### 8 నుంచి 12వ తరగతి వరకు క్లాసులు

### ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్‌గా ఏర్పాటు

### ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర సర్కార్


**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మరొక కొత్త ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఈ కాలేజీని మంజూరు చేశారు. కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో కాలేజీని ఏర్పాటు చేయనున్నారు. సంగారెడ్డి జిల్లాలోని దుండ్యాల్ మండలంలోని హకీంపేట్ గ్రామంలో 8వ తరగతి నుంచి 12 వతరగతి వరకు క్లాసులను నిర్వహించేలా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ పేరుతో దీనిని ప్రారంభించనున్నట్టు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బి వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన జీవో ఆర్‌టీ నంబర్ 164 జారీ చేశారు. ఇందులో అవసరమైన పోస్టుల మంజూరుకి సంబంధించిన ఉత్తర్వులను వేరేగా జారీ చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# యుపిఎస్‌ని రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలి

### ఎఐఎఫ్‌టిఒ వర్కింగ్ ప్రెసిడెంట్ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ స్థానంలో ప్రవేశ పెట్టిన యూపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఏఐఎఫ్‌టీవో) వర్కింగ్ ప్రెసిడెంట్ పింగిలి శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏఐఎఫ్‌టీవో జాతీయ సాధారణ కౌన్సిల్ సమావేశాలు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో జరిగాయి. ఈ సమావేశాల అనంతరం జరిగిన ఎన్నికల్లో పింగిలి శ్రీపాల్ రెడ్డిని జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్రన ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ తెలిపారు. 2021 నుంచి 2024 వరకు శ్రీపాల్ రెడ్డి జాతీయ ఉపాధ్యక్షునిగా కొనసాగారని తెలిపారు. సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ స్థానంలో నూతనంగా ప్రవేశ పెట్టిన యూపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేదాకా దేశంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలను ఏకంచేస్తూ పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. జాతీయ విద్యా విధానంలోనూ తగు మార్పులు చేసి.. విద్యకు అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చేస్తామని శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఏఐఎఫ్‌టీవో సమావేశాల్లో జాతీయ ఉపాధ్యక్షురాలు బి గీత, జాతీయ ముఖ్య సలహాదారు ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి, మహిళా కార్యదర్శులు కె త్రివేణి దేవి, జి విజయలక్ష్మి, ఆనంద్ రెడ్డి, రామేశ్వర్, రజిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారని గుండు లక్ష్మణ్ తెలిపారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద వయసున్న పిల్లి రోసీ మృతి



**లండన్, సెప్టెంబరు 16:** ప్రపంచంలోనే అత్యధిక వయసున్న పిల్లిగా నమోదయిన రోసీ చనిపోయింది. యుకె లోని నార్విచ్‌లో 33 ఏళ్ల వయసులో అది కన్ను మూసిందనియజమానురాలు లీలా బ్రిస్సెట్ తెలిపారు. ఇటీవలే రోసీ చనిపోయిందని ఈఏడాదిజూన్‌నెలలోనే 33వ తేడాదిలోకి ప్రవేశించిందని ఆమె తెలిపారు. రోసీ 1991లో జన్మించిందని ఆ పిల్లి కేర్‌టేకర్ తెలిపారు. చిన్న పిల్లగా ఉన్నపుడు రోసీని దత్తత తీసుకున్నామని లీలా తెలిపారు. రోసీని నేను చాలా మిస్ అవుతున్నానని, కొంతకాలంగా రోసికి ఆరోగ్యం బాగోలేదని అన్నారు. ఒకరోజు హాఉలోకి నడిచివెళ్లి అక్కడే కూలబడిందని, వెంటనే చనిపోయిందని తెలిపారు. రోసీతో తనకు చాలా తీపి జ్ఞాపకాలున్నాయని, దానితో ఇన్నేళ్లు గడిపినందుకు నాకు సంతోషంగా ఉందని లీలా తెలిపారు. రోసీ కొన్నేళ్ల నుంచి బయటకు వెళ్లడంలేదని ఒక కిటికీ దగ్గరే పడుతుకుంటున్నదని చెప్పారు. నిజానికి రోసీని ఒక ఫ్యామిలీ తీసుకెళ్లాల్సి ఉందని, కానీ వారి పాపకు ఎలర్జీ ఉండటంతో తీసుకెళ్లలేదని లీలా వెల్లడించారు. కిటికీ దగ్గరరోజంతా నిద్రపోయేదని, ఒక ట్రేలో కొంచెం ఆహారం తినడం మళ్లీ పడుకోవడం ఇలా చేసేదన్నారు. బతికి ఉందోలేదో అని పలుసార్లు చెక్‌చేయాల్సి వచ్చిందని, శ్వాస తీసుకుంటుందోలేదో తరచూ చెక్‌చేసేదానినని అన్నారు.

# డాక్టర్లతో రెండు గంటలపాటు కొనసాగిన మమత చర్చలు

### లిఖితపూర్వకంగా డిమాండ్లు, ఇరుపక్షాల సంతకాలు

### చర్చల సమావేశం మొత్తం విడియోచిత్రీకరణ

### అసంపూర్తిగానే ముగిసిన కోల్‌కతా వైద్యులు, సిఎం మధ్య చర్చలు

**కోల్‌కత్తా, సెప్టెంబరు 16:** కోల్‌కతా ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటనపై నిరసన తెలుపుతున్న డాక్టర్లు ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో సుమారు రెండుగంటలపాటు చర్చలుజరిపారు. చివరిసారిగా విజ్ఞప్తిచేస్తున్నానని, చర్చలకు రావాలని మమతా బెనర్జీ నిరసన శిబిరానికి వెళ్లిచేసిన విజ్ఞప్తికి వైద్యులు స్పందించారు. ముఖ్యమంత్రి అధికారిక కాళిఘాట్ నివాసంలో సాయంత్రం 6.20 గంటలనుంచి చర్చలుజరిగాయి. వాస్తవానికి ఐదు గంటలకే సాగాల్సి ఉన్నప్పటికీ వైద్యులు చర్చించుకుని రావడంతో లేటు అయ్యింది. 30 మంది విద్యార్థినేతలు ప్రత్యేక బస్సులో భారీ బందోబస్తుతో ముఖ్యమంత్రి నివాసానికి వచ్చారు. చివరకు ఏడు గంటలనుంచి రాత్రి తొమ్మిది గంటలవరకూ చర్చలుజరిగాయి. రెండువైపులా ఏకాభిప్రాయానికి రాకపోవడంతో గతంలో జరిగిన సమావేశాలన్నీ విఫలం అయ్యాయి. చర్చలనుప్రత్యక్ష ప్రసారంచేయాలని, విడియో చిత్రీకరించాలని వారు కోరారు. సమావేశం ముగిసిన తర్వాత ఆ విడియోను వైద్యులకు అందచేయాలన్న డిమాండ్‌ప్రధానంగా వస్తే ప్రభుత్వం అందుకు సుతరాము అంగీకరించలేదు. రెండుపర్యాయాలుకూడా వైద్యులు చర్చావేదికవద్దకు వచ్చినా ఎలాంటి సంప్రదింపులు లేకుండానే వెనక్కిపోయారు. మొదటివిడత సమావేశంలో అయితే ముఖ్యమంత్రి ఒక్కరే కూర్చుని ఉన్న సమావేశపు హాలు దృశ్యాలు వైరల్ అయ్యాయి. ముందురోజు కూడా మమతా బెనర్జీ తన కాళీఘాట్ నివాసానికి రావాలని, తేనీటివిందు స్వీకరించాలని కోరారు. అయినప్పటికీ కూడా వైద్యులు స్పందించలేదు. తమకు న్యాయం జరగాలంటూ మమతా విజ్ఞప్తిని తిరస్కరించారు. ఈసారి చివరి విడత విజ్ఞప్తి అని మమతా చెప్పడంతో డిమాండ్లన్నింటినీ లిఖితపూర్వకంగా రాసారు. చివరినిమిషంలో ఎలాంటి ఆకస్మిక పరిణామాలు లేకుండా లిఖితపూర్వకంగా రాసిచ్చినట్లు తెలుస్తోంది. వైద్యులు సొంతంగా వారి స్టెనోగ్రాఫర్లను తెచ్చుకున్నారు. సమావేశం మినిట్స్‌ను ఈ స్టెనోలు రికార్డుచేసారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా సంతకాలుచేస్తారు. ప్రభుత్వం విడియోరికార్డింగ్‌కూడాచేసింది. తమ ఐదు డిమాండ్లపై రాజీపడబోమని వైద్యులు మరోసారి స్పష్టంచేసారు. పారదర్శకంగా తాము బహిరంగంగానే చర్చలకు వస్తున్నామని నిరసనకారులు చెపుతున్నారు.

# కొత్త కార్డులకు అక్టోబర్ నుంచి దరఖాస్తులు

### రేషన్, హెల్త్‌కు వేర్వేరుగా అందిస్తాం

### కేబినెట్ సబ్‌కమిటీ మళ్లీ 21న భేటీ

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రేషన్‌కార్డులు అర్హులందరికి కొత్తగా జారీ చేయడానికి అక్టోబర్ నెల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఎర్రమంజిల్ కాలనీ లోని జలసౌధలో పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి చైర్మన్‌గా సోమవారం కొత్తరేషన్‌కార్డులు, హెల్త్‌కార్డులు జారీచేసే ప్రక్రియకు విధివిధానాలు రూపకల్పనకు క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కూడా హాజరయ్యారు. మంత్రివర్గ సమావేశం అనంతరం విలేఖరులతో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రేషన్‌కార్డులు హెల్త్‌కార్డులు విడివిడిగా ఇవ్వాలని సబ్‌కమిటి సూత్రపాయంగా నిర్ణయానికి వచ్చామని తెలిపారు. రేషన్‌కార్డులు, హెల్త్‌కార్డులు దుర్వినియోగం కాకుండా అర్హులు ఎవరు కూడా ప్రభుత్వ సంక్షేమపథాకాల వినియోగంకు దూరంగా ఉండకుండా సమర్థవంతంగా కార్డుల జారీ ప్రక్రియ చేపట్టాలని ఏ లబ్దిదారుడిని కూడా విడిచిపెట్టకుండా భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఉన్నామని అన్నారు. ఇప్పటికి మూడు సమావేశాలు జరిగాయని మరోమారు సెప్టెంబర్ 21న కేబినెట్ సబ్‌కమిటి నాలుగో సమావేశం నిర్వహించి రేషన్, హెల్త్‌కార్డుల జారీకి మెరుగైన విధానం తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ కొనసాగినపుడు ఇక్కడ 91లక్షల రేషన్‌కార్డులు ఉండేవని ఇప్పుడు తెలంగాణ ఏర్పాటైన తరువాత వాటి సంఖ్య 89.96లక్షలకు తగ్గిందని ఉత్తమ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఆదాయపరిమితి లక్షా 50వేల లోపు ఉన్నవారికి రేషన్ కార్డు జారీ చేయాలనే నియమం పెట్టామని తెలిపారు.

పట్టణ ప్రాంతాలవారికి రెండు లక్షల ఆదాయం సంవత్సరానికి మించకూడని వారికి రేషన్ కార్డులు జారీచేస్తామని తెలిపారు. 3.5ఎకరాలలోపు " తరి " ఏడున్నర ఎకరాలలోపు "ఖుష్కీ" భూమి ఉన్న సన్నా చిన్న రైతులకు కూడా కార్డు జారీ చేసి పౌరసరఫరాల శాఖ లబ్ది కలిగిస్తుందని తెలిపారు. ఈ ప్రమాణాలు కూడా ప్రజల ఆమోదం తీసుకొని వారి జీవన వ్యయాలను మదింపు చేసి తుది నిర్ణయం తీసుకొంటామని తెలిపారు. రేషన్‌కార్డుల జారీ విషయంలో మనకంటే బెటర్‌గా ఉన్న ఇతర రాష్ట్రాల తీరును కూడా పరిశీస్తామని దాని కోసం అద్యయనం చేయడానికి కూడా బృందం ఏర్పాటు చేస్తామని తెలిపారు. నాలుగవ మీటింగ్‌లో పూర్తి విధివిధానాల రూపకల్పన చేసి రేషన్‌కార్డుల జారీ చేపట్టడానికి చర్యలు తీసుకొంటామని తెలిపారు. ముందుగా అక్టోబర్ నుంచి రేషన్ కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరణచేపడుతామని తెలిపారు. మరోవైపు రాష్ట్రంలోని రాజకీయపార్టీల అభిప్రాయం కూడా తెలుసుకొని మంచి విధానం రేషన్‌కార్డుల జారీలో ఆచరించానలి చూస్తున్నామని దీనికోసం వారి అభిప్రాయాలు తెలుపాలని లేఖలు కూడా రాశామని ఉత్తమ్ చెప్పారు. వారిచే సూచనలు కూడా వచ్చే సమావేశంలో చర్చకు పెడుతామని ఆయన తెలిపారు. సన్నవడ్లకు ఐదువందల రూపాయలు క్వింటాల్‌కు బోనస్ ఇస్తామని తెలిపారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం 49 వేల రేషన్‌కార్డులు మాత్రమే ఇచ్చిందని అది కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాలలో మాత్రమే ఇచ్చారని ఆయన వివరించారు. బిఆర్‌ఎస్ ఎన్నడు కూడా రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌కార్డులు ఇవ్వలేదని మేం మాత్రం పారదర్శకంగా రేషన్‌కార్డులు జారీచేస్తామని తెలిపారు. పోయిన ప్రభుత్వం ఒక విధానం లేకుండా చేయడంతో ఇప్పుడు ప్రతి శాఖను చక్కబరచడానికి సమయం పడుతోన్నదని ఆయన ఆవేదన చెందారు. సెప్టెంబర్ 21న మరోమారు కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమై హెల్త్‌కార్డులు, రేషన్‌కార్డులు వేర్వేరుగా ఎలా జారీచేయాలో విధి విధానాలు అనేక మంది నిపుణులు రాజకీయపార్టీల అభిప్రాయలకు అనుగుణంగా తీసుకొంటామని చెప్పారు.

# సిఎం సహాయనిధికి విరాళాల వెల్లువ







### మెగాస్టార్ చిరంజీవి రూ.కోటి, గల్లా అరుణకుమారి రూ.కోటి

### మాజీ ఎంపి రాజమోహన్‌రెడ్డి రూ.25 లక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 16:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రముఖుల విరాళాల వెల్లువ కొనసాగుతోంది. సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50లక్షల విరాళాన్ని మెగాస్టార్ చిరంజీవి, రామ్‌చరణ్ తరఫున మరో రూ.50లక్షలు అందజేశారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఈ రెండు చెక్‌లను అందజేశారు. మాజీ మంత్రి గల్లా అరుణకుమారి సిఎంను కలిసి అమర్ రాజాగ్రూప్ తరఫున రూ.కోటీ విరాళం అందజేశారు.

సిఎం సహాయ నిధికి రూ.3లక్షలు విరాళంగా సినీ నటుడు అలీ అందజేశారు. సిఎం సహాయ నిధికి సినీనటుడు విశ్వక్‌సేన్ రూ.10లక్షల విరాళంగా అందజేశారు. ముఖ్య మంత్రి సహాయ నిధికి సినీ నటుడు సాయి ధరమ్ తేజ్ రూ.10లక్షల విరాళం అందజేశారు. సిఎం సహాయ నిధికి గరుడపల్లి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్ సంజయ్ గరుడపల్లి రూ.25లక్షలు అందజేశారు. సిఎం సహాయ నిధికి మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి రూ.25లక్షలు విరాళం అందజేశారు.

# గల్ఫ్‌లో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

### గల్ఫ్ కార్మిక సంక్షేమానికి అడ్వయిజరీ కమిటీ ఏర్పాటు

### ప్రజాభవన్‌లో ప్రవాసి ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణకు కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 16:** గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గల్ఫ్ దేశాలలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం రాత్రి జీవో జారీ చేసింది. అంతేకాదు, గల్ఫ్ కార్మికుల వెల్ఫేర్ కోసం అడ్వయిజరీ కమిటీని వేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రత్యేకంగా ప్రవాసి ప్రజావాణి పేరుతో ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. బతుకుతెరువు కోసం తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లిన తర్వాత అక్కడ పడుతున్న బాధలు,వేర్వేరు కారణాలతో అక్కడ మృతి చెందే ఘటనలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నది. 2023,జనవరి 7వ తేదీ తర్వాత గల్ఫ్‌లో మరణించిన వారికి ఈ ఎక్స్‌గ్రేషియా వర్తిస్తుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికుల కుటుంబాల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యావకాశాలను కల్పిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

# పిసిసి జట్టు కూర్పుపై మహేష్ దృష్టి

### ఐదుగురు వర్కింగ్ ప్రెసిడెంట్ల ఎంపికతో మొదలు

### దశలవారీగా ఇతర కార్యవర్గం ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్‌కుమార్ ఎంపిక కావడంతో కొత్తక్యావర్గం కూర్పుకోసం దృష్టిని సారించారు. ఆదివారం మధ్యాహ్నం 3:16కు గాంధీభవన్‌లో మహేశ్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించాక పాత కార్యవర్గం పూర్తిగా రద్దైపోయింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 38నెలపాటు టిపిసిసి అధ్యక్షుడిగా కొనసాగినారు. ప్రతికూల పరిస్థితిలో ఆయన పార్టీ పగ్గాలు చేపట్టి విజయం వైపు కార్యకర్తలను నాయకులను నడిపించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడమే కాకుండా లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌కు గౌరవప్రదమైన స్థానాలు వచ్చి ఢిల్లీ తలెత్తుకొని ప్రతిపక్షంగా నిలుచొనే ప్రయత్నంచేశాడు.తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన తరువాత ఇప్పటి వరకు ముగ్గురు పార్టీని నాయకత్వం వహించారు. టిపిసిసి నాలుగవ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించడంతో ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తిగా తన దృష్టిని ప్రభుత్వ పాలనపై పెట్టేందుకు అవకాశం ఏర్పడింది. భారీ జట్టుతో గత టిపిసిసి ఉన్నట్లు కొత్తగా రాబోయే కార్యవర్గం ఉండదనే సంకేతాలు వెలువడుతున్నాయి. నూతనంగా ఎంపికైన పిసిసి అధ్యక్షుడి ఆలోచన విధానాలకు అనుగుణంగా 153 మందితో కార్యవర్గంను ఏర్పాటు చేసి దశలవారిగా అవసరాన్ని బట్టి విస్తరించుకొనే అవకాశం ఉంటుంది. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ పదవి ఇచ్చి గతంలో టిపిసిసి అధ్యక్ష పదవికి పోటిపడిన వారిని సంతృప్తి పరిచారు. ప్రస్తుతం కూడా ఐదు వర్కింగ్ ప్రసిడెంట్ పదవులు భర్తీ చేసే దిశగా అఖిలభారత కాంగ్రెస్ ఆలోచనలు చేస్తున్నదని కాంగ్రెస్ వర్గాలు చర్చించు కొంటున్నాయి. సీనియర్ ఉపాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు పదవులు సామాజిక సమత్యులతో పంపిణీ చేసేందుకు తీవ్ర పరిశ్రమ ఢిల్లీలో జరుగుతోన్నది. ప్రచారకమిటి చైర్మన్ పదవి ప్రస్తుత వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పుజగ్గారెడ్డికి వరిస్తుందని ప్రచారం జరుగుతోంది. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పదవికాలం ముగియడంతో ఆమె స్థానంలో గద్వాల మాజీ జడ్పి చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్యకు ఇస్తారని ప్రచారం జరుగుతోన్నది. ప్రస్తుత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు వర్కింగ్ ప్రసిడెంట్ బెర్త్ రిజర్వు చేశారని ప్రచారం జరుగతోంది.ఎంపి బలరామ్‌నాయక్,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లకు కూడా వర్కింగ్ ప్రసిడెంట్ల పదవులు ఇవ్వడానికి పరిశీలన చేస్తున్నారని వినికిడి. మాజీ ఎమ్మెల్యే సంపత్‌కు ఏఐసిసి కార్యదర్శి పదవి ఇచ్చింది కనుక ఎస్సీ సామాజిక వర్గం నుంచి అడ్లూరికి లైన్ క్లియర్ అవుతుందని అంటున్నారు. రెడ్డి సామాజికవర్గం నుంచి ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహన్‌రెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ,మాజీఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిలు పోటీ పడుతున్నారు. రోహన్‌రెడ్డి చామల కిరణ్ ఇద్దరూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉంటారు. వీరిలో ఒకరికి వర్కింగ్ ప్రసిడెంట్ ఇవ్వడానికి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షి సుముకంగా ఉండటంతో వారిపేర్లు ఏఐసిసి నుంచి వెలువడే అవకాశాలు ఉన్నాయని అంతా భావిస్తున్నారు. మైనార్టీ విభాగం నుంచి మాజీ మంత్రి షబ్బీర్ అలీపేరు కూడా వినిపిస్తున్నది. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీబలోపేతంకు తెలంగాణ ఏర్పాటు నుంచి కృషిచేసిన నాయకులకు కార్యవర్గంలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. పాత కార్యవర్గం,కమిటీలన్నీ రద్దు కావడంతో కొత్తగా పిసిసి కార్యవర్గం ఏర్పాటు అనివార్యం కావడంతో వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కసరత్తును మహేష్‌కుమార్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షి,ఏఐసిసి ఇంచార్జీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశమై సమాలోచనలు జరుపుతూ కార్యవర్గం కూర్పుకు దృష్టిని కేంద్రీకరించారు. ఇప్పటికే పార్టీ కోసం గత పది సంవత్సరాలుగా ప్రతికూల పరిస్థితిలో పనిచేసిన నాయకుల వివరాలు పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గాంధీభవన్ నుంచి తీసుకున్నారు. రేవంత్‌రెడ్డి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పటి కార్యవర్గం జాబితాను తెప్పించుకొని వాటి అనుగుణంగా కార్యవర్గం రూపకల్పన చేయాలని కసరత్తు ప్రారంభించారు.

# ఎపి పంచాయతీరాజ్ శాఖ ప్రపంచ రికార్డు

### రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు 13,326 గ్రామసభల నిర్వహణకు గుర్తింపు



ఎపి డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు ప్రపంచ రికార్డును అందిస్తున్న వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధులు

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజులలోపే పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రపంచ రికార్డ్ సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణకు ప్రపంచ రికార్డ్ దక్కింది. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభలను గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని మెడల్‌ను ఈరోజు ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. హైదరాబాద్‌లోని పవన్ కల్యాణ్ నివాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలిపారు.

# మంత్రి ఇంట్లో బాంబుపేలుడు

### మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన ఉద్రిక్తతలు

**ఇంపాల్, సెప్టెంబరు 16:** మణిపూర్ పశుసంవర్థక



శాఖ మంత్రి ఖాశిమ్ వాషుమ్ ఇంట్లో బాంబు పేలుడు సంభవించడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. మణిపూర్‌లోని ఉఖ్రుల్ హమ్లీఖాంగ్ ప్రాంతంలో శనివారం రాత్రి ఈసంఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. రాత్రి 8.40 గంటలకు ఈ పేలుడు జరిగిందని, మంత్రి, నాగా పీపుల్స్ ఫ్రంట్ సభ్యుడు ఒకరు బిజెపి సంకీర్ణంలో ఉన్న నాయకులు ఆసమయంలో ఇంట్లో లేకపోవడంతో పెద్ద ముప్పు తప్పింది. ఇప్పటివరకూ ఎలాంటి ప్రాణాపాయం లేదని పోలీసులు చెప్పారు. ఉద్రిక్తతలు ఒక్కసారిగా మళ్లీ చెలరేగడంతో మణిపూర్ పరిస్థితులు మరింత అధ్వాన్న స్థితికి చేరుతున్నాయి. ఇటీవలి సంఘటనలతో మరోసారి ఉద్రిక్తతలు రాజుకుంటున్నాయి. జెఎసి 24 గంటల సమ్మెను కూడాప్రకటించింది. కాక్వా నావ్‌రేమ్ లీకాయ్ సంఘటనకు నిరసనగా జెఎసి 24 గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. శనివారం అర్థరాత్రినుంచి ఈ సమ్మెకొనసాగింది. ఒక గర్భిణీ ఇంటిముందు పోలీసులు ప్రయోగించిన భాష్పవాయుగోళాలకు గర్భంలోనే పసికందు మృతిచెందిన సంఘటనకు మణిపూర్‌వాసులు తీవ్ర ఆగ్రహావేశాలువ్యక్తంచేసారు. దీనితో గర్భిణి సంజీతా దేవికి తీవ్రస్థాయి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ఈనెల 11వ తేదీ సంజితాదేవి తొమ్మిదినెలల గర్భవతి. అత్యధిక రక్తపోటుతో సతమతం అయింది. టియర్‌గ్యాస్ కేన్‌లు ఆమె ఇంటికి పది అడుగుల దూరంలోనే పేలడంతో ఆ దుష్ప్రభావం ఆమె ఆరోగ్యంపై చూపించింది. రిమ్స్‌కు తరలించినప్పటికీ వైద్యులు ఆమె గర్భంలోని పసికందును రక్షించలేక పోయారు. ఇప్పటికీ సంజీతా ఐసియులోనే ఉంది. సెక్యూరిటీ దళాలు, నిరసనకారులమధ్య తీవ్రస్థాయిలో గర్షణలు జరిగాయి. గుంపులు గుంపులుగా వచ్చి రాళ్లురువ్వారు. దీనితో పోలీసులు మరింతగా టియర్‌గ్యాస్ ప్రయోగించారు. అప్పటికీ తగ్గక పోవడంతో అదనపు సెక్యూరిటీ దళాలు వచ్చాయి. ఆ తర్వాత కర్ఫ్యూను కూడా అమలుచేసారు. ఇంపాల్‌నగరంలో మాత్రం రెండురోజులపాటు ప్రశాంతత నెలకొన్న తర్వాత మళ్లీ తాజాగా మంత్రి ఇంట్లో బాంబు పేలడంతో ఉద్రిక్తతలు చెలరేగాయి.



# మోడీ బహుమతుల వేలం

### నేటి నుంచి అక్టోబరు రెండు వరకూ నిర్వహణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** ప్రధాని మోడీకి వివిధ సందర్భాల్లోను, విదేశీ పర్యటనల్లో వచ్చిన బహుమతులు జ్ఞాపికలను కేంద్రం వేలం వేస్తోంది. పారాలింపిక్స్ విజేతలు ఇచ్చిన స్పోర్ట్స్ షూ మొదలుకుని వెండి వీణ, రామమందిరం ప్రతిమ వంటి 600 వస్తువులు వేలం వేస్తున్నట్లు కేంద్రంప్రకటించింది. వీటిలోరూ.600 నుంచి రూ.8.26 లక్షలవరకూ విలువైన వస్తువులు ఉన్నాయి. వీటన్నింటి విలువ దాదాపు రూ.1.5 కోట్లుగా ఉంటుందని అంచనా. మోడీ జన్మదినం అయిన మంగళవారంనుంచి అక్టోబరు రెండో తేదీవరకూ ఈ వేలం ప్రక్రియ కొనసాగుతుందని కేంద్ర సాంస్కృతికశాఖమంత్రి గజేంద్రసింగ్‌షెకావత్ తెలిపారు. గతంలోకూడా మోడీకి వివిధ సందర్భాల్లో వచ్చిన బహుమతులను వేలం వేస్తే కొన్ని ఉత్పత్తులకు వేలంలో రికార్డుస్థాయి ధర పలికింది.

# సైమా -2024 అవార్డ్స్ వేడుకలు

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా): 2024 వేడుకలు దుబాయి వేదికగా ఘనంగా జరిగాయి. దక్షిణాది భాషల సంబంధించిన అతిరథ మహారథులు ఈ వేడుకకు హాజరై సందడి చేశారు. హీరోలు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, నిర్మాత అల్లు అరవింద్, టీజీ విశ్వప్రసాద్ వేడుకలలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ అవార్డ్స్‌లో నేచురల్ స్టార్ సినిమాల హవా కొనసాగింది. దసరా, హాయ్ నాన్న చిత్రాలు అవా ర్డులు కొల్లగొట్టాయి. 2024సంవత్సరానికిగానూ 'దసరా' మూవీలోనటనకు ఉత్తమ నటుడిగా నాని, ఉత్తరనటిగా కీర్తి సురేష్ అవార్డును అందుకున్నారు. ఉత్తమ చిత్రంగా గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ అనిల్ రావిపూడి, షైన్ స్క్రీన్స్ బ్యానర్ కాంబినేషన్‌లో వచ్చిన 'భగవంత్ కేసరి' నిలిచింది. సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ అవార్డుని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా అందుకున్నారు. 'బేబీ' చిత్రం నాలుగు అవార్డులని సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (కిటిక్స్)గా ఆనంద్ దేవర కొండ, ఉత్తమ దర్శకుడు క్రిటిక్స్‌గా సాయి రాజేష్, ఉత్తమ డెబ్యు నటిగా వైష్ణవి చైతన్య, ఉత్తమ లిరిక్స్ రైటర్‌గా అనంత శ్రీరామ్‌గా బేబీ చిత్రానికిగాను అవార్డులు అందుకున్నారు. అట్టహాసంగా జరిగిన ఈ వేడుక లో ఎంతో మంది హీరో, హీరోయిన్స్ తమ స్పెషల్ పెర్ఫార్మెన్స్‌లతో కను విందు చేశారు. ఎస్ఐఎమ్ఎ ఛైర్ పర్సన్స్ విష్ణువర్ధన్ ఇందూరి, బృందా ప్రసాద్ అడుసుమిల్లి మాట్లాడుతూ, సైత్ ఇండియన్ సినిమాలోని ది బెస్ట్ సెలబ్రేట్ చేసుకోవడం ఎంతో ఆనందంగా వుంది. ఈవెంట్‌ని ఇంత గ్రాండ్ సక్సెస్ చేసిన సెలబ్రిటీస్ అందిరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 'సైమా' 2024 అవార్డ్స్ విన్నర్: ఉత్తమచిత్రం: భగవంత్ కేసరి, ఉత్తమ నటుడు: పాపులర్: నాని (దసరా), ప్రముఖ ఉత్తమనటి పాపులర్: మృణాల్ ఠాకూర్ (హాయ్ నాన్నా), ఉత్తమ దర్శకుడు పాపులర్: శ్రీకాంత్ ఓదెల (దసరా), ఉత్తర నటుడు క్రిటిక్స్: ఆనంద్ దేవరకొండ (బేబీ), సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్: సందీప్ రెడ్డి వంగా, ఉత్తరమ దర్శకుడు క్రికిట్స్: సాయి రాజేష్ (బేబీ), ఉత్తర హాస్యనటుడు: విష్ణు (మాడ్), ఉత్తమ ప్రతినాయకుడు: దునియా విజయ్ (వీరసింహారెడ్డి), ఉత్తమ సహాయనటి : బేబీ కియారా (హాయ్ నాన్న), ఉత్తమ సహాయ నటుడు: దీక్షిత్ శెట్టి (దసరా) బెస్ట్ డెబ్యు డైరెక్టర్: శౌర్యువ్ (హాయ్ నాన్న) ఉత్తమ డెబ్యూ ప్రొడ్యూసర్స్: వైర ఎంటర్‌టైన్ మెంట్స్, విజయేందర్ రెడ్డి తీగల (హాయ్ నాన్న), ఎమర్జింగ్ యాక్టర్: సుమంత్ ప్రభాస్, ఉత్తమ డెబ్యూనటుడు: హేషామ్ అబ్దుల్‌వహాబ్ (హాయ్ నాన్న) ఉత్తమ గాయకుడు: రామ్‌మిర్యాల (బలగం), ఉత్తమ లిరిక్స్ రైటర్: అనంత శ్రీరామ్(బేబీ), ఉత్తమ సినిమాటో గ్రాఫర్: భువన గౌడ (సలార్).



# హీరో సాయి దుర్గతేజ్ రూ.10 లక్షల విరాళం

తెలంగాణలో భారీ వర్షాలు, వరదలతో ఎంతో మంది ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వరదల వల్ల ఆస్తి ప్రాణనష్టం సంభవించింది. వరద బాధిత ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా నిలబడ్డారు. సుప్రీమ్ హీరో సాయి దుర్గతేజ్. తనవంతు సహాయంగా 10 లక్షల రూపాయలు తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి 10 లక్షల రూపాయల డొనేషన్ చెక్ అందించారు సాయి దుర్గతేజ్. ఈ సందర్భంగా వరద సహాయ చర్యలపై ముఖ్యమంత్రిని అడిగి తెలుసుకున్నారు. సాయి దుర్గతేజ్. రేవంత్‌రెడ్డిని కలిసి మాట్లాడటం పట్ల తన సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారు సాయి దుర్గతేజ్. తెలంగాణతో పాటు ఏపీలోనూ వరద బాధితుల సహాయార్థం 10 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించి, ఆ మొత్తాన్ని లోకేష్‌కి రీసెంట్‌గా అందజేశారు సాయి దుర్గతేజ్. అలాగే విజయవాడలోని అమ్మ అనాథాశ్రమాన్ని స్వయంగా సందర్శించి, వారి బాగోగులు తెలుసుకున్నారు. అమ్మ ఆశ్రమానికి 2 లక్షల రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయల విరాళం అందించారు. సమాజం పట్ల, ఇబ్బందుల్లో ఉన్న ప్రజల పట్ల పెద్ద మనసుతో స్పందిస్తున్న సాయి దుర్గతేజ్ సేవా గుణానికి, మంచి మనసుకు ప్రతి ఒక్కరి ప్రశంసలు దక్కుతున్నాయి.



# 'గొర్రె పురాణం' ట్రైలర్ రిలీజ్

రైటర్ పద్మభూషణ్, అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం హ్యాట్రిక్ విజయాల తర్వాత హీరో సుహాస్ నుంచి వస్తున్న యూనిక్ ఎంటర్‌టైనర్ 'గొర్రెపురాణం'. బాబీ దర్శకత్వంలో ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ ట్రైలర్‌ని విడుదల చేశారు. నా పేరు రామ్. అలియాస్ యేసు. గొర్రె జైల్లో వుండటం ఏందీ, ఆడికెల్లి తప్పించుకోవడం ఏందీ? ఇదంతా మీకు వింతగా వుంది కదా అనే వాయిస్ ఓవర్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. ఒక గొర్రె ఒకగ్రామంలో రెండు మతాల మధ్య చిచ్చుపెట్టిన నేపథ్యాన్ని ట్రైలర్‌లో చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేశారు. గొర్రె వలన జరిగిన పరిణామాలు చాలా ఆసక్తికరంగా వున్నారు. సుహాస్ ఖైదీ క్యారెక్టర్‌లో టెర్రిఫిక్‌గా కనిపించారు. మనం బతకడం కోసం వాటిని చంపేయొచ్చు. మనది ఆకలి. మరి అవి బతకడం కోసం మనల్ని చంపేస్తే అది ఆత్మరక్షణే కదా అని సుహాస్ చెప్పిన డైలాగ్ ఆలోచన రేకెత్తిస్తుంది. సుహాస్ పెర్ఫార్మెన్స్ ఎక్స్‌ట్రార్డినరీ వుంది. ఇంటెన్స్ క్యారెక్టర్‌లో అదరగొట్టారు. పోసాని కృష్ణమురళి, రఘు కీలక పాత్రల్లో కనిపించారు. దర్శకుడు బాబీ ఓ యూనిక్ పాయింట్‌ని చాలా బ్రిలియంట్‌గా ప్రజెంట్ చేశారని ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది. పవన్ సిహెచ్ నేపథ్య సంగీతం ఎమోషన్‌ని ఎలివేట్ చేసింది. సురేష్ సారంగం కెమెరా పనితనం హైలెట్‌గా నిలిచింది. ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నతంగా వున్నాయి. మొత్తానికి ట్రైలర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ప్రస్తుతం ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 20న గ్రాండ్‌గా విడుదల అవుతుంది. తారాగణం: సుహాస్, పోసానికృష్ణ మురళి, రఘు తదితరులు. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: బాబీ, నిర్మాత: ప్రవీణ్‌రెడ్డి, సంగీతం: పవన్ సిహెచ్, కెమెరామెన్: సురేష్ సారంగం: ఎడిటర్: వంశీకృష్ణ రవి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రామ్‌ప్రసాద్ రవి.



# 'మెకానిక్ రాకీ' సెకెండ్ సింగిల్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తన అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతున్నారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. ఈ చిత్రానికి రవితేజ ముళ్లపూడి రచన, దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి తన ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు. సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గేర్, హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జేక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగిల్ గుల్లేడు గెల్లెడు సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ అప్లేట్ ఇచ్చారు. ఓ పిల్లో సాంగ్ సెప్టెంబర్ 18న రిలీజ్ కానుంది. సాంగ్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్, మీనాక్షి చౌదరి లవ్లీకెమిస్ట్రీ ఆకట్టుకుంది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈచిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. మనోజ్ కటసాని సినిమా టోగ్రఫీ. అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జికూటివ్ నిర్మాతలు. మెకానిక్ రాకీ అక్టోబర్ 31న దీపావళికి విడుదల కానుంది. తారాగణం: విశ్వక్‌సేన్, మీనాక్షిచౌదరి, శ్రద్ధాశ్రీనాథ్, నరేష్, వైవాహర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘురామ్.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రవి తేజ ముళ్లపూడి, నిర్మాత: రామ్ తాళ్లూరి, ప్రొడక్షన్ బ్యానర్: ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మనోజ్ కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతిప్రియం. ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్, సత్యం రాజేష్, విద్యాసాగర్ జె పీఆర్వో: వంశీ –శేఖర్.



# అక్టోబర్ 4న 'కలి'

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె. రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో 'రుద్ర క్రియేషన్స్' సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు రచనతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీఅవుతోంది. కలిపాత్ర చుట్టూ అల్లుకున్న ఈ కొత్త కథాంశం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందన్నారు. నటీనటులు: ప్రిన్స్, నరేష్ అగస్త్య, నేహాకృష్ణన్, గౌతం రాజు, గుండు సుదర్శన్ కేదార్ శంకర్, మని చందన, మధుమణి తదితరులు. టెక్నికల్ టీమ్: సంగీతం: జీవన్‌బాబు, ఎడిటర్: విజయ్ కట్స్, సినిమాటోగ్రఫీ: నిషాంత్‌కటారి, రమణ జాగర్ల మూడి, పాటలు: సరస్వతీ పుత్ర రామ జోగయ్య శాస్త్రి, క్రియేటివ్ ప్రొడ్యూసర్స్: రాధా కృష్ణ తాతినేని, ధరణి కుమార్ టీఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఫణీంద్ర, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ –శ్రీనివాస్), సమర్పణ: కె. రాఘవేంద్ర రెడ్డి, నిర్మాత: లీలా గౌతమ్ వర్మ, రచన, దర్శకత్వం: శివ శేషు.



# 'తానక్కరన్' కార్తీ 29 అనౌన్స్ మెంట్

డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ధీరన్ అధిగారం ఒండ్రు, అరువి, ఖైదీ, ఒకే ఒక జీవితం, ఫర్హానా వంటి ప్రతిష్టాత్మక సినిమాలతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అద్భుతమైన కథలతో, ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులని అలరిస్తున్న హీరో కార్తి. ఇప్పుడు, కార్తీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ తమ నెక్స్ ప్రాజెక్ట్ కార్తీ 29కి డైరెక్టర్ చేయడానికి టాలెంటెడ్ డైరెక్టర్ తమిళ్‌ని ఎంచుకున్నారు. ఈ పిరియాడికల్ ఫిల్మ్ భారీస్థాయిలో తెరకెక్కనుంది. విమర్శకుల ప్రశంసలు పొందిన తానా అక్కరన్‌తో మూవీతో తమిళ్ అందిరినీ ఆకట్టుకున్నారు. ఎస్ఆర్‌ప్రకాష్‌బాబు, ఎస్ఆర్‌ప్రభు నేతృత్వంలో డ్రీమ్‌వారియర్ పిక్చర్స్, కార్తీ కలిసి తీరన్ అధికారం ఒండ్రు, వంటి క్లాసిక్ బ్లాక్ బస్టర్‌లను అందించడంతోపాటు కాష్మోరా, జపాన్ వంటి వంటి ప్రయోగాత్మక చిత్రాలతో అలరించారు. ఇప్పుడు వీరి కాంబినేషన్‌లోలో ఈ సినిమాపై భారీ అంచనాలువున్నాయి. బి4యు మోషన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తాయి. ఈ సినిమాను 2025లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. షూటింగ్ త్వరలో ప్రారంభంకానుంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా ప్రీ- ప్రొడక్షన్ వర్క్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. కార్తీ 29 ఇతర తారాగణం, టెక్నికల్ టీం అప్‌డేట్‌లను ప్రొడక్షన్ హౌస్ త్వరలో తెలియజేస్తుంది. తారాగణం: కార్తీ, సాంకేతికసిబ్బంది: రచన, దర్శకత్వం: తమిళ్, నిర్మాతలు: ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు, ఇషాన్ సక్సేనా, సునీల్‌షా, రాజా సుబ్రమణియన్, బ్యానర్లు: డ్రీమ్ వారియర్ పిక్చర్స్, ఐవీ ఎంటర్‌న్మెంట్, బి4యు మోషన్ పిక్చర్స్.






# 'ఈగిల్ ఐ సినీ స్టూడియో' షురూ


ప్రతిభ గల యువ నటీనటులకు శిక్షణ ఇచ్చి అవకాశాలు అందించే ఉద్దేశంతో ఫేమస్ కాస్టింగ్ డైరెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో 'ఈగిల్ ఐ సినీ స్టూడియో' హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు తేజ ఈగిల్ ఐ సినీ స్టూడియోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఢీ విన్నర్ అక్సా ఖాన్, యువ నటి గాయత్రి రమణ, ఈగిల్ ఐ సినీ స్టూడియో ఓనర్, కాస్టింగ్ డైరెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో ఢీ విన్నర్ అక్సా ఖాన్, యువనటి గాయత్రి రమణ, ఈగిల్ ఐ సినీ స్టూడియో ఓనర్, కాస్టింగ్ డైరెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు తేజ మాట్లాడుతూ, ప్రసాద్ నాకు చాలా కాలంగా తెలుసు. మా సినిమాలకు కావాల్సిన అన్ని ఏజ్ గ్రూప్ నటీనటులను ఇచ్చేవారు. ఆయన మంచి శిక్షణ ఇచ్చి ప్రతిభావంతులను తయారు చేస్తాడు. సినీపరిశ్రమలో నటీనటులుగా స్థిరపడాలనుకునే వారికి సరైన శిక్షణ అవసరం. ఈగిల్ ఐసినీ స్టూడియోలో మీకు అవసరమైన అలాంటి శిక్షణఇచ్చి అవకాశాలు కూడా చూపిస్తారు. ఈ సంస్థ నుంచి ఎంతో మంది ప్రతిభావంతులైన యువ నటీనటులు ఇండస్ట్రీకి రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈగిల్ ఐ సినీ స్టూడియో ఓనర్, కాస్టింగ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ రోజు మా ఈగిల్ ఐ సినీ స్టూడియో ప్రారంభోత్సవానికి అతిథిగా వచ్చి మాకు తన విశెస్ అందించిన డైరెక్టర్ తేజకి థాంక్స్ చెబుతున్నాం. ఆయన మా వెల్ విషర్. తేజ బెస్ట్ విశెస్‌తో ఈగిల్ ఐ సినీ స్టూడియోను మంచి రెప్యుటేషన్ ఉన్న సంస్థగా తీర్చి దిద్దుతాం అన్నారు. హీరోయిన్ అక్సా ఖాన్ మాట్లాడుతూ, దర్శకుడు తేజంటే మాకు ఎంతో ఇష్టం. ఆయన ఎంతో మందిని ఇన్స్‌ఫైర్ చేశారు. ఎన్నో మంచి మూవీస్ చేసి, చాలా మంది కొత్త నటీనటులకు అవకాశాలుఇచ్చారు. తేజ ఈగిల్ ఐ సినీ స్టూడియో ప్రారంభోత్సవానికి రావడంసంతోషంగా ఉంది.

# 'సుబ్రహ్మణ్య' బియాండ్ ఇమాజినేషన్ గ్లింప్స్

పాపులర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి. రవిశంకర్ తన దర్శకత్వంలో 'సుబ్రహ్మణ్యం' సినిమాతో తన కుమారుడు అద్వయ్‌ని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఏస్‌జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ఈ సోషియా ఫాంటసీ అడ్వెంచర్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రవీణ కడియాల, రామలక్ష్మి సమర్పిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ప్రి లుక్, ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కి అన్నీ వైపుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. దుబాయ్‌లో జరిగినప్రముఖ అవార్డు ఫంక్షన్‌లో భారతీయ చలనచిత్ర పరిశ్రమ మొత్తాన్ని ఆకట్టుకునే మూవీ గ్లింప్స్‌ని లాంచ్ చేశారు మేకర్స్. ఈ గ్లింప్స్‌కు అన్ని చిత్ర పరిశ్రమ నుంచి యూనిమస్‌గా అద్భుతమైన స్పందన అందుకుంది. విషపూరిత పాములతో నిండిన బావిలోకి అద్వాయ్ జంప్ చేయడంతో టీజర్ ఓపెన్ అవుతోంది. అతను దొంగచాటుగా లోపలికి ప్రవేశించి, ఒక పురాతన పుస్తకాన్ని తీసుకొని, అన్ని పాములు తనను వెంబడించడంతో పరుగెత్తడం ప్రారంభిస్తాడు. విఎఫ్ఎక్స్, యూనిమేషన్ అత్యుత్తమంగా ఉన్నాయి. ప్రేక్షకులకు కొత్త ప్రపంచాన్ని చూపించాయి. టీజర్‌లో కనిపించిన భారీ వానరాలు ఆసక్తిని మరింతగా పెంచాయి. దర్శకుడు పి. రవిశంకర్ గ్లింప్స్‌తో మెస్మరైజ్ చేశారు. టీజర్ చివరి షాట్ మహా అద్భుతంగావుంది. ఈ విజువల్ వండర్ గ్లింప్స్‌తో సుబ్రహ్మణ్య ఈ ఇయర్ మోస్ట్ వెవైటెడ్ మూవీస్‌లో ఒకటిగా మారింది. విదేశాల్లో శిక్షణ తీసుకున్న అద్వాయ్ తెరపై అద్భుతంగా కనిపిస్తున్నాడు. అతని ప్రజెన్స్, ఎక్స్‌ప్రెషన్స్, ఆటిట్యూడ్ చార్మ్ అండ్ ఎనర్జిటిక్‌గా వున్నాయి. పి.రవిశంకర్ గొప్పఅనుభూతిని అందించే అద్భుతమైన ఫాంటసీ ప్రపంచాన్ని రూపొందించారు. భగవాన్ శ్రీరాముడు కనిపించిన చివరి సీక్వెన్స్ ప్రత్యేకంగా నిలుస్తుంది. గూస్ బంప్‌లను తెస్తుంది. విఘ్నేష్ రాజ్ కెమెరా పనితనం అద్భుతంగా వుంది. రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రతి సన్నివేశాన్ని ఎలివేట్ చేసింది. సప్తసాగర దాచే, చార్లీ 777 చిత్రాలతో ఆకట్టుకున్న ఉల్లాస్ హైదూర్ ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్, విజయ్ ఎం. కుమార్ ఎడిటర్. ఈ అద్భుతమైన ఫైనల్ అవుట్ పుట్‌ను సాధించడానికి అరవై మందికిపైగా విఎఫ్ఎక్స్ ఆర్టిస్ట్ ఈ టీజర్ నాలుగు నెలలకు పైగా పని చేశారు. 'సుబ్రహ్మణ్య' క్రియేటివ్ ప్రొడ్యూసర్ అండ్ విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ నిఖిల్ వైజర్ నిఖిల్ కోడూరు నేతృత్వంలో, విజువల్స్ ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలోని ప్రసిద్ధ స్టూడియోలలో రూపొందించబడ్డాయి. భారతదేశపు ప్రీమియర్ కలర్ గ్రేడింగ్ స్టూడియోలలో ఒకటైన 'రెడ్ చిల్లీస్ కలర్' ఈచిత్రానికి కలర్ గ్రేడింగ్ పార్టనర్‌గా వుంది. సీనియర్ కలరిస్ట్ కెన్ మెట్జ్ కర్, కలరిస్ట్ దేవాన్షి దేశాయ్ గ్రేట్ వర్క్ అందించారు. ప్రీమియం లార్జ్ ఫార్మాట్, ఐఎమ్ఎక్స్ థియేటర్లలో విజువల్‌వండర్, అడ్వంచర్ థ్రిల్లర్‌ను అందించడానికి ఈ చిత్రాన్ని లార్జ్ ఫార్మాట్ చిత్రీకరిస్తున్నారు. లాంగ్వేజ్ బారియర్ అధిగమించే కథతో ఈ గ్రాండ్ ప్రాజెక్ట్ విజువల్, ఎమోషనల్ ట్రీట్‌గా తీర్చిదిద్దుతున్నారు.



# వర్షాకాలంలో ఖర్జూరాలు తినాలట !

వర్షాకాలం వ్యాధుల కాలం అంటారు. సాధారణం గానే ఈ కాలంలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీనికి తోడు ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా ఈ కాలంలో ఇన్ఫెక్షన్లు, వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడతాయి. మరి, వీటితో సమర్థంగా పోరాడే శక్తి శరీరానికి అందించడం మన చేతుల్లోనే ఉంది. ముఖ్యంగా ఈ కాలంలో ఖర్జూ రాల్ని ఆహారంలో చేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.



ఇవి ఈ కాలంలో ఎదురయ్యే ఇన్ఫెక్షన్ల బారి నుంచి మనల్ని కాపాడడంతోపాటు డేట్స్‌తో ఆరోగ్యపరంగా బోలెడన్ని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు అవేంటంటే..

**ఇన్ఫెక్షన్లకు విరుగుడు...**

✦ సీజన్లను బట్ట మనం కొన్ని రకాల ఆహార పదార్థాల్ని తీసుకుంటుం టాం.. వాతావరణ మార్పుల్ని తట్టుకుంటూ మన శరీరాన్ని వ్యాధుల బారిన పడకుండా అవి అడ్డుకుంటాయి. ఖర్జూరాలూ వీటిలో ఒకటి. ఈ కాలంలో ఎదురయ్యే ఇన్ఫెక్షన్లు,, అలర్జీలు, ఇతర అనారోగ్యాలతో పోరాడే శక్తిని శరీరానికి ఇవి అందిస్తాయి.

✦. శరీరంలో శక్తి స్థాయుల్ని, హెమోగ్లోబిన్ స్థాయుల్ని మెరుగుపరచడంలో డేట్స్ ముందుంటాయి.

✦. నిద్రలేమి సమస్మయకు ఇది విరుగుడుగా పని చేస్తుంది. తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

✦ ఖర్జూరాల్లో పీచు అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకం, ఎసిడిటీ.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలకు చెక్ పెడుతుంది.

✦. రుచిలో తిరుగులేని ఖర్జూరాలను తీసుకోవడం వల్ల చర్మ సౌందర్యం కూడా ఇనుమడిస్తుంది.

**వీటిని ఎప్పుడు తీసుకోవాలంటే..? ...** ✦ ఏ వయసు వారైనా సరే.. పరగడుపున తీసుకోవచ్చంటున్నారు నిపుణులు. ✦. అదే రక్తహీనత (హెమోగ్లోబిన్ స్థాయులు తక్కువగా ఉంటే) ఉన్నవారు మధ్యాహ్నం భోజనం చేశాక తినాలి. ✦ పిల్లలు అందులోనూ యుక్త వయసులోకి చేరువవుతోన్న వారు వీటిని మిడ్ మీల్ స్నాక్‌గా తీసుకోవడం మరీ మంచిదట !

**ఎన్నెన్నో ప్రయోజనాలు !.....** వర్షాకాలంలో అధిక హ్యుమిడిటీ వల్ల పలు చర్మ సమస్యలు తలెత్తుతాయి. జుట్టు గడ్డిలా మారుతుంది. ఇందుకు శరీరంలో విటమిన్ బి6 లోపమే కారణమంటున్నారు నిపుణులు. అందుకే ఈ విటమిన్ అధికంగా ఉండే ఖర్జూరాలను ఆహారంలో భాగం చేసుకోవడం మంచిదంటున్నారు.

✦ క్యాల్షియం, మెగ్నీషియం.. ఈ రెండు ఖనిజాలు శరీరంలోని అనవసర కొవ్వుల్ని కరిగించి చక్కటి శరీరాకృతిని మన సొంతం చేస్తాయి. అందుకే బరువు తగ్గి నాజూగ్గా మారాలనుకునే వారు ఈ రెండు పోషకాలు ఉన్న డేట్స్‌ని ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు. ✦. నెలసరి సమయంలో మూడ్ బాగోలేక చిరుతిళ్ల తినాలని మనసు ఆరాటపడుతుంది. ఇలాంటప్పుడు డేట్స్ తీసుకోవడం వల్ల అటు ఆరోగ్యంతో పాటు ఇటు నెలసరి నొప్పుల నుంచీ ఉపశమనం పొందచ్చు. ✦ ఏకాగ్రత, జ్ఞాపకశకినతని పెంచే శక్తి ఖర్జూరాలకు ఉందని పలు అధ్యయనాల్లో సైతం రుజువైంది. ✦ ప్రసవానికి చేరువవుతోన్న మహిళలు డేట్స్ తీసుకోవడం వల్ల గర్భాశయ ముఖ ద్వారం సులభంగా తెరుచుకుంటుందని, తద్వా సుఖ ప్రసవం అయ్యే అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు చెబుతున్నారు. బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాల్ని అందిస్తున్నాయి కదా అని డేట్స్‌ని మరీ ఎక్కువగా కాకుండా మితంగా తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో రోజుకు ఐదారుకు మించి తీసుకోకుండా ఉండడం మేలంటున్నారు. ◻

# కళ్లు లేకపోయినా పరిగెడుతోంది !



**ఆమెకు పుట్టుకతోనే కళ్లు లేవు. తల్లిదండ్రుల్నే తన రెండు కళ్లుగా చేసుకొని జీవించాలనుకుంది. అయితే అక్కడా విధి ఆమెను చిన్న చూపే చూసింది. పసి ప్రాయంలోనే ఆమె తల్లిదండ్రులు శాశ్వతంగా దూరమయ్యారు. ఇలాంటి దీన స్థితిలో నానమ్మే ఆమెకు అన్నీ అయి పెంచింది. ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని నమ్మిన రక్షిత.. ఆటలపై తనకున్న మక్కువను చిన్నతనంలోనే గుర్తించింది. తనలోని నైపుణ్యాలకు పదును పెడుతూ పరుగుల రాణిగా ఎదిగింది. ఇక ఇప్పుడు ప్యారిస్ పారాలింపిక్స్ గేమ్స్‌లో పోటీ పడుతోంది. ప్యారిస్ వేదికపై 1500 మీటర్ల పరుగు పందెంలో పోటీపడుతోన్న తొలి భారతీయ అథెట్ రక్షితే కావడం విశేషం.**

రక్షిత రాజుది కర్ణాటకలోని చికమగళూరు. ఆమెకు పుట్టుకతోనే కళ్లు లేవు. దాంతో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంది. పసి వయసులోనే తన తల్లిదండ్రులూ కన్నుమూయడంతోన ఒంటరైన రక్షితను ఆమె నానమ్మే చేరదీసింది. నిజానికి ఆమెకూ చెవులు వినిపించవు మాట్లాడలేదు. అయినా కూలీ పనులు చేస్తూ రక్షితను చదివించిందామె.

**పరుగుపై ప్రాణం పెట్టి....** ఇలాంటి కఠిన పరిస్థితుల మధ్య పెరిగిన రక్షిత అక్కడి ఓ అంధ పాఠశాలలో చదువుకుంది. అయితే స్కూల్లో ఉన్నప్పుడు ఆటలపై ఎక్కువ శ్రద్ధ పెట్టేదామె. ఇది గమనించిన ఆ స్కూల్ పిఇటి క్రీడల్లోనే ఆమెను ప్రోత్సహించారు. ముఖ్యంగా రన్నింగ్‌లో ఆమెకున్న పట్టుదలను గుర్తించి.. కోచ్, గైడ్ రన్నర్ రాహుల్ బాలకృష్ణను ఆమెను పరిచయం చేశారు. అలా ఆయన శిక్షణలో ఆరితేరిన రక్షితకు సిబిఎం ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ సహకారం తోడైంది. ప్రత్యేక అవసరాలున్న క్రీడాకారుల్ని అన్ని విధాలుగా ప్రోత్సహించే ఎన్జీవో ఇది. ఇలా ఈ సంస్థ సహకారంతో పరుగులో పూర్తి పట్టు సాధించిన ఆమె. 2017లో తొలిసారి యూత్ ఏషియన్ గేమ్స్‌కు ఎంపికైంది. కానీ పాస్‌పోర్ట్ సమస్యల రీత్యా ఈ క్రీడల్లో పాల్గొనలేకపోయిందామె. అయినా నిరాశ చెందకుండా 2018లో నిర్వహించిన ఏషియన్ పారా గేమ్స్‌లో పాల్గొని బంగారు పతకంతో బోణీ కొట్టింది రక్షిత.

**పసిడే తన లక్ష్యం ..** పసిడితో పతకాల వేట ప్రారంభించిన రక్షిత పరుగు ప్రయాణం నేటికీ దిగ్విజయంగా కొనసాగు తోంది. 2019లో స్విట్జర్లాండ్‌లో నిర్వహించిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ జూనియర్ ఛాంపియన్‌షిప్స్ క్రీడల్లో 800 మీటర్లు 1500 మీటర్ల పరుగు పందేల్లో బంగారు పతకాలు ఒడిసిపట్టింది రక్షిత. ఆ తర్వాత వివిధ దేశాల్లో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ గేమ్స్‌లో 1500 మీటర్ల విభాగంలోనే పోటీపడిందామె. పసిడి, రజత, కాంస్య పతకాలు తన ఖాతాలో వేసుకుంది. పోటీ ఏదైనా పతకమే లక్ష్యంగా బరిలోకి దిగే రక్షిత.. జాతీయ స్థాయి క్రీడల్లోనూ బంగారు పతకాల పంట పండించింది. అంగ వైకల్యాన్ని అధిగమించి ఇలా ఆమె సాధించిన విజయాల్ని గతంలో ప్రధాని మోదీ కూడా కొనియాడారు. ప్యారిస్ పారాలింపిక్స్ గేమ్స్ లోనూ పాల్గొనే అవకాశం చేజిక్కించుకుంది పరుగుల రాణి. ఈ పోటీల్లో 1500 మీటర్ల టి-11 కేటగిరీలో పోటీపడింది. అయితే ఈ విభాగంలో మన దేశం నుంచి పోటీ పడిన మొదటి రన్నర్ రక్షితే కావడం విశేషం.

**ఏడాదిన్నరగా శిక్షణ ....** కళ్లు లేకపోయినా.. ప్రతి పోటీనీ తనకోచ్, గైడ్ రన్నర్ రాహుల్ సహకారంతో పూర్తి చేస్తోన్న రక్షత. పారాలింపిక్స్‌లో పతకం తేవడమే తన లక్ష్యమంటోంది. ప్యారిస్ గేమ్స్‌లో పాల్గొనే అవకాశం రావడం నా అదృష్టం. ఈ పోటీలో ఎలాగైనా పతకం గెలుస్తానన్న నమ్మకం నాకుంది. ఎందుదకంటే ఒలింపిక్స్ కోసం నేను గత ఏడాదిన్నర కాలంగా శిక్షణ తీసుకుంటున్నా. కఠోర సాధన చేస్తున్నా. ఈ జర్నీలో నాకు ఎన్నో ఒడిదొడుకులు, సవాళ్లు ఎదురయ్యాయి. వీటిని దాటుకుంటూ నా కలకు అతి సమీపంగా వచ్చాను.



ఈ క్రమంలో నన్ను ప్రోత్సహించిన మా నానమ్మ, కోచ్, మెంటర్స్‌కు రుణపడి ఉంటా. ఇక సిబిఎం ఇండియా స్వచ్ఛంద సంస్థ నా శిక్షణలో కీలక పాత్ర పోషించింది. కష్టపడితే సాధజంచలేనిదేదీ లేదన్న సిద్ధాంతాన్ని నేను నమ్ముతా! ఇదే నన్ను నడిపిస్తోంది. నా కృషి నాలాంటి అమ్మాయిల్లో స్ఫూర్తి నింపితే చాలు. లోపాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ తమ కలలు నెరవేర్చుకోవడానికి అర్హులు! అంటూ ఈన మాటలతోనూ ఔత్సాహిక అథ్లెట్స్‌లో ప్రేరణ కలిగిస్తోంది రక్షిత. గత క్రీడల్లో చైనా, కిర్గిస్థాన్ అథ్లెట్స్‌ని ఓడించి ఫామ్‌లో ఉన్న రక్షితకు పారాలింపిక్స్‌లో పతకం సాధించడం పెద్ద కష్టం కాకపోవచ్చు. అంటూ కోచ్ రాహుల్ కూడా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా తనలోని శారీరక లోపాన్ని అధిగమించి పరుగుల రాణిగా రాణిస్తోన్న రక్షిత ప్రయాణం ప్రత్యేక అవసరాలున్న ఎంతోమంది అథ్లెట్లకు స్ఫూర్తిదాయకం! పారాలింపిక్స్ వేదికపై ఆమె పతకం గెలివాలని, తన కలనెరవేర్చుకోవాలని ఆశిద్దాం!

గుడ్ లక్ రక్షిత ! ◻

# ఒళ్లు నొప్పులు దూరం కావాలంటే..

**వర్షంలో తడవడం వల్ల ఒక్కోసారి ఒళ్లు నొప్పులు బాగా ఇబ్బంది పెడతాయి. దాంతో రోజువారీ పనులేవీ ముందుకు సాగవు.** అలాంటప్పుడు ఈ కషాయాన్ని ఒకసారి ప్రయత్నించి చూడవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇంతకీ దీన్నెలా చేయాలంటే.. టేబుల్‌స్పూన్ పసుపు, అరటీస్పూన్ మిరియాల పొడి, టీస్పూన్ కొబ్బరి నూనె, టేబుల్‌స్పూన్ తేనె, కప్పు చొప్పున బాదం, కొబ్బరిపాలు తీసుకోవాలి. పసుపులో మిరియాల పొడి.. బాదం, కొబ్బరిపాలు, కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త వేడిచేయాలి. దించిన తర్వాత తేనె కలపాలి. రాత్రి పడుకునే ముందు దీన్ని తాగితే ఒంటినొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.



పసుపులో ఉండే కరిక్యుమిన్ ఒంటి నొప్పులను తగ్గిస్తుంది. బాదంపాల్లో విటమిన్-సి, ఇ, ఐరన్, కాల్షియం, ప్రొటీన్లు, కొబ్బరిపాలలో ఫైబర్, విటమిన్ -సి, ఇ, ఐరన్, కాల్షియం ఉంటాయి. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఒంటి నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాదు తరచూ వ్యాధుల బారినపడకుండా కాపాడి వ్యాధి నిరోధకశక్తినీ పెంచుతాయి. అయితే అల్సర్‌లాంటి సమస్యలు ఉన్నవారు వైద్యులను సంప్రదించి ఇలాంటి కషాయాలను తాగడం మంచిది. ◻

# శుభ్రంగా కడిగేస్తుంది..

ముల్లంగి, క్యారెట్ లాంటి దుంపలను ఎన్ని నీళ్లతో ఎంతగా కడిగినా..కంటికి కనిపించని సన్నటి మట్టి, ఇసుక రేణువులు మిగిలే ఉం టాయి. పోనీ.. పీల్ చేద్దామంటే..అలా చెక్కు తీయడంలో పోషకాలు తరిగిపోతాయి. దీనికి పరిష్కారంగా వెజిటబుల్ ఈజీ క్లీనింగ్ బ్రష్ వచ్చింది. గరుకుగా ఉన్న ఈబ్రష్షుతో రుద్ది కడిగితే ఒక్క దుమ్ము కణం కూడా లేకుండా దుంపలు, కూరగాయలు పరిశుభ్రమవుతాయి. ఇక పీలర్‌తో అవసరమే ఉండదు. కూరగాయలకే కాకుండా పాత్రలను పట్టు జారకుండా పట్టుకోవడానికి కూడా ఈ పరికరం ఉపయోగ పడుతుంది. ◻





# డ్రైఫ్రూట్ కుడుములు

**కావాల్సినవి :** బాదం పప్పులు-12, ఎండు ఖర్జూరాలు -8, ఎండర కొబ్బరి-అర కప్పు, నీళ్లు- ఒక టీస్పూన్, జీడిపప్పులు-15, ఎండుద్రాక్ష (కిస్‌మిస్)- 2 టేబుల్ స్పూన్లు, నెయ్యి- ఒక టేబుల్ స్పూన్, బియ్యప్పిండి-కప్పు, ఉప్పు-కొద్దిగా.

**తయారీ :** ముందుగా బాదం, జీడిపప్పు, కిస్‌మిస్, ఎండు కొబ్బరి.. ఇవన్నీ ప్యాన్ లోకి తీసుకొని దోరగా వేయించాలి. ఆపై వీటిని మిక్సీ జార్‌లోకి తీసుకొని అందులో గింజ తీసేసిన ఎండు ఖర్జూరాలు కూడా వేసి అన్నీ మిక్సీ పట్టుకోవాలి.



ఇప్పుడు ఈ పొడిని ఒక గిన్నెనలోకి తీసుకొని నెయ్యివేసి, నీళ్ల పోసూనత ముద్దలు కట్టుకునేలా కలుపుకోవాలి. అరచేతులకు నెయ్యి రాసుకొని.. ఈ పిండిని చిన్న చిన్న ముద్దల్లా చేసుకోవాలి. మరో గిన్నెలో బియ్యప్పిండి తీసుకొని అందులో ఉప్పు వేసి వేడి నీళ్లపోస్తూ చపాతీ పిండిలా కలుపుకోవాలి. ఈ బియ్యప్పిండిని చిన్న చిన్న ముద్దలుగా చేసి కాస్త ఒత్తి మధ్యలో డ్రైఫ్రూట్స్ ముద్దను ఉంచి మూసేయాలి. ఇలా తయారుచేసుకున్న కుడుముల్ని ఆవిరిపై ఉడికిసేనత టేస్టీ టేస్టీ డ్రైఫ్రూట్స్ కుడుములు సిద్ధం. ◻

# ఆరోగ్యం సంగతి.. ముఖం చెప్పేస్తుంది !

**అద్దం లేకుండా మనం సిద్ధమవడం సాధ్యమా? దానిలో చూసుకుంటూ ముఖంలో వచ్చే చిన్ని చిన్ని మార్పుల్నీ పసిగట్టేయగలం. ఏదైనా తేడా అనిపిస్తే ఏం చేస్తాం? క్రీములు మారుస్తాం. ఈసారి నుంచి ఆరోగ్య పరీక్షలూ చేయించు కోండి. ఆ సూచనలు అవే మరి!**

✵ బాగా చలిగా ఉన్నప్పుడు ముఖం పొడిబారడం, పెదాలు ఎండినట్లుగా అయ్యి పొట్టు రాలడం సహజమే. కానీ కాలంతో సంబంధం లేకుండా అలా జరుగుతోంటే చెక్ చేసుకోవా ల్సిందే! ఎందుకంటే అది డీహైడ్రేషన్‌ని మాత్రమే కాదు.. హైపోథైరాయిడిజం, కొన్నిసార్లు మధుమేహం ఉందనడానికీ సూచికలే. కాబట్టి, లిప్‌బామ్ మారుస్తూ కూర్చో చెక్ చేయించుకోండి.

✵ ముఖం మీద నూగులా వెంట్రుకలు సహజమే. పెదాలు, గడ్డం, దవడల మీద కనిపించే అవాంఛిత రోమాలను తొలగించు కుంటూ కూడా ఉంటాం. ఎంత తీసేసినా వెంట వెంటనే వస్తోంటే హార్మోన్లలో అసమతుల్యత, పిసిఓడి కారణమై ఉండొచ్చు. కళ్లకింద ఉబ్బెత్తుగా మారినా, నల్లగా తయారైనా.. సరిగా నిద్రపోలేదు, సిస్టమ్ చూడటం ఎక్కువైంది అని కారణాలు చెప్పుకొంటాం కదా! అలర్జీలూ కారణమవొచ్చు. అందుకే చెక్ చేయించుకోవాలి.



✵ ముఖం పాలిపోతోంటే రక్తహీనత'నేమో చూసుకోవాల. అలాగే ముఖమ్మీద వచ్చే ప్రతిదీ యాక్నేనే కాదు. జీర్ణవ్యవస్థలో ఇబ్బందులకు సూచికలు కూడా. అంతేకెఆదు, జుట్టు ఊడుతున్నా తేలిగ్గా తీసుకోకూడదు. ముఖ్యంగా కనుబొమలు, కనురెప్పల వెంట్రుకలూ ఊడుతోంటే కచినచతంగా వైద్యులను సంప్రదించాలి. ఆటోఇమ్యూన్ డిజార్డర్, అలోపేసియా ఏరియేటా వంటివి కారణమైతే తరవాత ఇబ్బంది పెరుగుతుంది. కాబట్టి, ముఖంలో మార్పులను

# ఈ స్మూతీతో జుట్టు పెరుగుతుంది !



**ఈ రోజుల్లో అతిమలు అధికంగా ఎదుర్కొంటోన్న సమస్య జుట్టు రాలడం. దీన్ని నియంత్రించుకోవడానికి చాలామంది మార్కెట్లో దొరికే పలు ఉత్పత్తులను ఉపయోగించడం సహజమే!** అయితే వీటి కంటే జుట్టు ఆరోగ్యానికి సహజసిద్ధమైన పదార్థాలే మేలు చేస్తా యంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే ప్రముఖ పోషకాహార నిపుణురాలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సిమ్రత్ కథూరియా జుట్టు ఆరోగ్యానికి ఓ చిట్కాను తెలుసుకుందాం.

**ఇవే కారణమా? .......** చాలామంది జుట్టు రాలే సమస్యను ఎదుర్కోవడం మనం చూస్తూనే ఉంటాం. అందుకు పలు అంశాలు కారణమవుతుంటాయి. కొంతమంది జన్యుపరమైన సమస్యలు జీవనశైలి మార్పుల వల్ల ఈ సమస్యను ఎదుర్కొంటుంటే.. ఇంకొంతమందిలో పోషకాహార లోపం జుట్టు రాలడానికి కారణమవుతుందంటున్నారు నిపుణులు. అయితే దీనికి వంటింటి చిట్కాలతోనే చెక్ పెట్టచ్చంటున్నారు సిమ్రత్. ఈ క్రమంలో వివిధ రకాల గింజలతో తయారు చేసిన స్మూతీ చక్కటి పరిష్కారం చూపిస్తుందని చెబుతున్నారు. మరి, అదెలా తయారు చేయాలో తెలుసుకుందాం..



**కావాల్సిన పదార్థాలు ...** వేయించిన సబ్జా గింజలు-2 టేబుల్ స్పూన్లు, వేయించిన అవిసె గింజలు-2 టేబుల్ స్పూన్లు, వేయించిన పొద్దుతిరుగుడు గింజలు-2 టేబుల్ స్పూన్లు, వేయించిన గుమ్మడి గింజలు-2 టేబుల్ స్పూన్లు, వేయించిన **తయారీ విధానం:..** పైన పేర్కొన్న పదార్థాలన్నీ గ్రైండర్‌లో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. ఈ పౌడర్‌ని గాలి చొరబడని డబ్బాలో భద్రపరచుకోవాలి. దీన్ని రిఫ్రిజిరేటర్‌లోనూ నిల్వ చేసుకోవచ్చు. ఇప్పుడు బ్లెండర్‌లో రెండు టేబుల్ స్పూన్ల పౌడర్ తీసుకుని, అందులో మూడు ఖర్జూరాలు, రెండు బాదం పప్పులు వేసి కొన్ని నీళ్ల పోయాలి. ఆ మిశ్రమాన్ని బ్లెండ్ చేసుకుంటే స్మూతీ రెడీ అయినట్లే. ఈ స్మూతీని వారానికి రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే ఫలితం ఉంటుంది.

**పోషకాల గింజలు ........** ఈ స్మూతీ తయారీలో వాడిన గింజల్లోని పోషకాలు జుట్టుకు, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తాయంటున్నారు సిమ్రత్.

**సబ్జా గింజలు :** ఈ గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్లు,జింక్ అధికంగా ఉంటాయి. ఇవి కుదుళ్లను పోషణను అందించడంతో పాటు, జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. అంతేకాకుండా జుట్టు కుదుళ్లనుంచి దృఢంగా మారడానికీ తోడ్పతాయి.

**అవిసె గింజలు :** ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే అవిసె గింజలు. జుట్టు రాలడాన్ని అరికడతాయి. అలాగే జుట్టు నల్లగా నిగనిగలాడేలా చేస్తాయి.



**పొద్దు తిరుగుడు గింజలు :** ఈ గింజల్లో విటమిన్ ఇ, జింక్, సెలీనియం.. వంటి పోషకాలుంటాయి. ఇవి మాడుకు రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చేసి..జుట్టుకు తగిన పోషణను అందిస్తాయి.

**ఖర్జూరాలు :** వీటిలో ఐరన్, విటమిన్ బి5, బి6లతో పాటు పలు పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కూడా కుదుళ్లకు రక్తప్రనరణ మెరుగుపరచడంతో పాటు జుట్టు చివర్లు చిట్లకుండా కాపాడతాయి.

**బాదం పుప్పులు :** బాదంలో సహజసిద్ధమైన యాంటీ ఆక్సిడెంట్ విటమిన్ 'ఇ' అధికంగా ఉంటుంది. ఇది కుదుళ్లలోని చర్మ రంధ్రాల్ని పునరుత్తేజతం చేసి తిరిగి జుట్టు పెరిగేలా చేస్తుంది. ఈ స్మూతీని రోజూ తీసుకోవడంతో పాటు రాత్రుళ్ల సుఖ నిద్ర ఉండేలా చూసుకోవడం, పోషకాలుండే ఆహార పదార్థాలు తీసుకోవడం, ఒత్తిడి దరి చేరకుండా జాగ్రత్తపడడం.. వంటివనీనన ముఖ్యమేనంటున్నారీ న్యూట్రిషనిస్ట్. ◻

# వినాయక శక్తులు

వినాయకుడిలో దీనత్వానికి విరుగుడుగా ఉత్సాహాన్ని నింపింది. కాబట్టే, ఆ విఘ్నపతి ఏకంగా దానిపైనే స్వారీ చేశాడు. కాబట్టి దిగులు తగ్గించుకుంటే మనతోపాటు ఇంటికీ సౌభాగ్యం.

**బేలతనం..** ఇది విజయానికి ఆటంకం. దాన్ని తరిమేయడానికి అంబోదరుడు తల్లి నుంచి ధైర్యాన్ని పుణికి పుచ్చుకున్నాడు, ధీరోదాత్తతను చాటుకున్నాడు. ఆ మహాదేవి ప్రతినిధులుగా మగువలూ ధైర్యంగా ఉండాలి. కుటుంబాల్లో,కార్యాలయాల్లో ప్రతి చిన్నదానికీ బెంబేలెత్తకుండా పోరాడి చూపించాలి.

**నిద్రమత్తు..** అతినిద్రను జయించినవారి మేధస్సు చురుగ్గా పనిచేస్తుంది. పరమహంస పత్ని శారదాదేవి ఉదయం మూడింటికే దినచర్య ప్రారంభించేవారు. ఆలస్యంగా లేస్తే ఆ ప్రభావంతో దినచర్య తారుమారవడమే కాదు, మనపైనా దుష్ప్రభావాన్ని చూపుతుంది అనేవారామె. సమయానికి తగు నిర్ణయాలు తీసుకోవాలంటే అతినినరద తగ్గించుకోవాలి. ఒక్కసారి ఆలస్యంగా లేస్తే ఇంటి పనులెంత అస్తవ్యస్తమవుతాయో గృహిణులకు తెలియంది కాదు. **పరధ్యానం..** నిరంతరం ఉత్సుకతతో ఉండటం.. గణపతి ఆ తల్లి నుంచి అలవరచుకున్న గొప్ప గుణం. స్త్రీల కార్యదీక్షతకు ఈ పరధ్యానం అడ్డంకి. ఆలోచనలు తాజా ఉండాలన్నా దీన్ని వీడాలి. **వెనకాడటం..** ఈ గుణానికి క్లీబగా పేరుపెట్టింది సనాతన ధర్మం. బాధ్యతలు తీసుకోవటానికి సిద్ధంగా ఉండేట్లుగా మానసిక, శారీరక బలాల్ని పెంచుకోవటమే విఘ్నేశ్వర శక్తి, మహిళలు తమను తాము నిరూపించుకోవటానికి 'క్లీబ' నుంచి బయటపడాలి. **సంకుచితత్వం..** విశాల దృక్పథంతో ఆలోచిస్తే, మనసులోంచి కుంచితమైన బుద్ధులు తొలగిపోతాయి. గణేశుడు ఆవిశాలమైన శక్తిని పుణికిపుచ్చుకున్నాడు. గృహిణైనా, ఉద్యోగినైనా తీసుకునే నిర్ణయాలు సంకుచితత్వం తో ఉన్నాయో, విశాల దృక్పథంతో కూడి ఉన్నాయకెఆ సమీక్షించుకోవాలి.

**ఆత్మవిశ్వాసంతో..** నేను ఏదైనా సాధించగలను అనుకోవడమే ప్రగతి. అలా వినాయకుడు అసాధ్యాలను సుసాధ్యాలు చేసి చూపేలా, అమ్మవారు ప్రేరణనిచ్చారు. వేరెవరో సాధిస్తున్నప్పుడు నేనెందుకు సాధించలేనని ప్రతి స్త్రీల ఆత్మవిశ్వాసంతో, పట్టు దలతో ప్రయత్నించాలి. ◻

**అలసత్వం:** సోమరితనాన్ని చురుకుదనంతో పారదోలేశక్తిని గణపతికి అమ్మవారు ప్రసాదించింది. కాబట్టే, ఏమరుపాటు లేకుండా రాక్షస సంహారం చేసేవాడాయన. అతివ అలసత్వ ప్రభావం యావత్ కుటుంబంపై పడుతుంది. అందుకే అమ్మవారు తొలుత దానిని జయించమని కుమారుడిని మేల్కొల్పింది. **దీనత్వం..** దిగులుగా కూర్చుంటే ఎలుకలాంటి సమస్య కూడా ఏనుగులా కనిపిస్తుంది. అదే మనసును ఉల్లాసపరచుకుంటే ఏ మనస్సైనా పారిపోతుంది. అందుకే లలితాదేవి

ఆధ్యాత్మికం

# మీరు బాగుంటేనే ఆనందం !



**మీ ఆలుమగలు తరచూ పోట్లాడుకుంటు న్నారా? పై చేయి సాధించేవరకూ అరిచేసుకుం టున్నారా?** అయితే, మీ తీరు భవిష్యత్తులో మీ బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని తెలుసా? అమ్మానాన్నల గొడవలు పిల్లల మానసిక స్థితిపై ప్రభావం చూపిస్తాయని చెబుతున్న అధ్యయనాలెన్నో. కానీ, అమెరికాలోని బేలార్ యూనివర్సిటీ పరిశోధకులు. మీ గొడవలు పిల్లలు మధ్యవయసుకి వచ్చే సరికి వారిలో ఇరవై ఎనిమిది రకాల వ్యాధులకు కారణం అవుతుందని చెబుతోంది. ముఖ్యంగా క్యాన్సర్, శ్వాసకోస, నరాల వ్యవస్థ, ఇన్ఫెక్షియస్- పారాస్టిక్ వ్యాధులతో పాటు చర్మ, జీర్ణ సంబంధిత సమస్యలకు గురవుతారని అంటున్నారు. ఈ విషయాన్ని జర్నల్ ఆఫ్ హెల్త్ అండ్ సోషల్ బిహేవియర్ జర్నల్‌లో వెల్లడించారు. సంతోషంగా కలిసి ఉన్నప్పుడు తినే ఆహారమూ ఆరోగ్యంగా ఉంటుందట. లేదంటే..పిల్లలు ఎక్కువ కొవ్వు కలిగిన పదార్థాలు, స్నాక్స్ వంటివాటికి అలవాటు పడతారు. ఫలితంగా ఊబకాయం, నిద్రలేమికి గురవుతారు. క్రమంగా ఒత్తిడీ, ఇతర అనారోగ్య జీవనశైలి బారిన పడతారనీ అంటున్నారు. దంపతుల సఖ్యత ఇంటిని ఆనందంగా ఉంచడమే కాదు.. పిల్లల ఆరోగ్యాన్నీ కాపాడుతుందన్న మాట. ◻

# పాక్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ




## వేదిక మార్పు లేదన్న ఐసిసి

### భారత్, పాక్ మధ్య మ్యాచ్ సందిగ్ధం

**ఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025ను పాకిస్థాన్‌లోనే నిర్వహించనున్నారు. ఈ ట్రోఫీ నిమిత్తం భారత్‌తో సహా వివిధ దేశాల జట్ల భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దీనిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ స్పందించింది. పాక్ నుండి ఛాంపియన్స్ ట్రోఫీ వేదికను వేరే దేశానికి తరలించే అవకాశం లేదని స్పష్టం చేసింది. ఇప్పటి వరకూ ఏ దేశానికి చెందిన జట్టు కూడా ఛాంపియన్ ట్రోఫీలో పాల్గొనేందుకు పాకిస్థాన్‌లో పర్యటించేననిమిత్తం వెనుకాడ లేదని, ఇటువంటి పరిస్థితుల్లో ఈ టోర్నీని అక్కడ నుండి మార్చే అవకాశమే లేదని తేల్చిచెప్పింది.

దీంతో ఈ సారి ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు టీమిండియా పాక్‌కు వెళ్లుతుందా లేదా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే పాకిస్థాన్ పర్యటనకు వెళ్లేందుకు భారత్ ఏ మాత్రం సుముఖంగా లేదు. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం నెలకొన్న దృష్ట్యా, భద్రతా కారణాల దృష్ట్యా టీమిండియా చాల ఏళ్లుగా పాకిస్తాన్ పర్యటించ లేదు. అలాగే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నమెంట్‌లో పాక్, భారత్ మధ్య జరిగిన మ్యాచ్‌లన్నీ వేరే దేశంలో హైబ్రిడ్ ఫార్మాట్‌లో జరిగాయి. కానీ ఛాంపియన్ ట్రోఫీకి సంబంధించి హైబ్రిడ్ ఫార్మాట్‌లో పాక్‌తో ఆడేందుకు టీమిండియా ఎటువంటి అభ్యంతరం ఉండదు. ఈ విధానంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌ను నిర్వహిందుకు క్రికెట్ కౌన్సిల్ మాత్రం ఎటువంటి ఏర్పాట్లును ఇంత వరకూ చేయలేదు. మరోపక్క ఈ టోర్నీలో ఆడేందుకు టీమిండియా తమ దేశంలో పర్యటిస్తుందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ టోర్నీలో భారత్ క్రికెట్ జట్టు మినహా మిగిలిన అన్ని జట్లు తమ దేశాన్ని సందర్శించాయని తెలిపింది.

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు భారత్ రాకపోవడానికి బలమైన కారణాలు లేవని పాక్ క్రికెట్ బోర్డు పేర్కొంది. కాగా వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ సహా మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. 2025 ఫిబ్రవరి, మార్చి నెలల మధ్య షెడ్యూల్ చేసిన ఈ టోర్నమెంట్‌లోని అన్ని మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోని కరాచీ, రావల్పిండి, లాహోర్‌లలో జరుగుతాయి. షెడ్యూల్ ప్రకారం భారత్, పాకిస్థాన్ మధ్య ఫిబ్రవరి 27వ తేదీన హై ఓల్టేజ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అలాగే మార్చి 4న ఇంగ్లండ్, భారత్, 7వ తేదీన భారత్, దక్షిణాఫ్రికా మధ్య గ్రూప్ దశ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# ఆసియా ఛాంపియన్స్‌లో ఫైనల్స్‌కు భారత్

## 4-1 తేడాతో దక్షిణ కొరియా చిత్తు



**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ హాకీ జట్టు జైత్రయాత్ర కొన సాగిస్తూ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో ఏకంగా ఆరోసారి ఫైనల్‌కు చేరకుంది. లీగ్ దశలో దూకుడు ప్రదర్శనతో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన భారత్ జట్టు చైనా వేదికగా సోమ వారం జరిగిన సెమీస్‌లో ఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన దక్షిణ కొరియా జట్టును 4-1 తేడాతో చిత్తుగా ఓడించింది. ఆద్యాంతం ప్రత్యర్థిపై పైచేయి సాధిస్తూ గెలుపు జెండా ఎగువేసింది. భారత్ తరపున హర్మన్‌ప్రీత్ రెండు, ఉత్తమ్ సింగ్, జర్మన్‌ప్రీత్ సింగ్ చెరో గోల్ చేశారు. ఆట తొలి క్వార్టర్ చివరలో ఉత్తమ్ భారత్‌కు తొలి గోల్ అందించగా, హర్మన్ రెండో క్వార్టర్‌లో ఆరో నిముషంలో పెనాల్టీ కార్నర్ కిక్‌ను గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత జర్మన్ గోల్ సాధించగా, మూడో క్వార్టర్‌లో హర్మన్ మరోసారి గోల్‌తో అదరగొట్టాడు. ఈ మూడు కూడా ఫీల్డ్ గోల్స్ కావడం విశేషం. అయితే మూడో క్వార్టర్‌లోనే కొరియా గోల్ కొట్టి పుంజుకునేందుకు ప్రయత్నించింది. అయితే భారత్ డిఫెన్స్ వారిని కట్టడి చేయడంతో పరాజయం తప్పలేదు. దక్షిణ కొరియా తరపున ఏకైక గోల్‌ను జిహున్ యాంగ్ చేశాడు. కాగా ఈ టోర్నీలో మూడు సార్లు ఛాంపియన్‌గా అవతరించిన పాకిస్థాన్ జట్టుకు మరో సెమీస్‌లో చైనా గట్టిగా షాక్ ఇచ్చింది. మొదట మ్యాచ్ 1-1తో టై అయింది. దీంతో షూటౌట్ నిర్వహించగా, ఇందులో చైనా 2-0తో పాకిస్తాన్‌ను ఓడించింది. టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తున్న చైనా ఫైనల్‌కు చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం

# న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్‌కు లంక జట్టు ఖరారు

**ఢిల్లీ:** రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా స్వదేశంలో న్యూజిలాండ్‌తో శ్రీలంక తలపడనుంది. ఈ నెల 18న ఈ టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఈ టెస్టు సిరీస్ కోసం 16 మంది సభ్యులతో శ్రీలంక జట్టును సోమవారం ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ సిరీస్‌లో ధనుంజయ డిసిల్వ శ్రీలంకను లీడ్ చేయనున్నాడు. మిడిలార్డర్ బ్యాటర్ ఒషాడా ఫెర్నాండో చాలా కాలం తర్వాత తిరిగి జట్టులోకి వచ్చాడు. దిముత్ కరుణ రత్నే, ఏంజెలో మాథ్యూస్, దినేశ్ చండీమాల్, కుసాల్ మెండిస్ వంటి సీనియర్ సభ్యులు తిరిగి జట్టులో చోటు దక్కించుకున్నారు. సీనియర్లతో పాటు, యువ సంచనాలు పథుమ్ నిస్సంక, కమిందు మెండిస్ తిరిగి జట్టులోకి వచ్చారు. బౌలింగ్ విషయానికి వస్తే ప్రబాత్ జయసూర్య, రమేశ్ మెండిస్‌ల కాంబినేషన్‌తో ఈ విభాగం పటిష్టంగా కన్పిస్తోంది. శ్రీలంక జట్టులో ధనంజయ డిసిల్వా (కెప్టెన్), దిముత్ కరుణ రత్నే, పథుమ్ నిస్సంక, కుసాల్ మెండీస్, ఏంజెలో మాథ్యూస్, దినేశ్ చండీమల్, కమిందు మెండీస్, సదీర సమరవిక్రమ, ఒషాడా ఫెర్నాండో, అసిత ఫెర్నాండో, విశ్వ ఫెర్నాండో, లహిరు కుమార, ప్రభాత్ జయసూర్య, రమేశ్ మెండీస్, జెఫ్రీ వాండర్సే, మిలన్ రత్నాయక్ ఉన్నారు.

# మహిళల టెన్నిస్ టోర్నీలో రన్నరప్‌గా సహజ



**ఢిల్లీ:** డబ్ల్యూ 35 టెన్నిస్ టోర్నమెంట్‌లో తెలంగాణ యువ క్రీడాకారిణి యమల పల్లి సహజ రన్నరప్‌గా నిలిచింది. కరేబియన్ దీవులైన డొమినికన్ రపబ్లికన్ లోని పుంట కానా వేదికగా జరిగిన డబ్ల్యూ35 టెన్నిస్ టోర్నమెంట్ డబుల్స్ విభాగంలో రన్నరప్‌తో సరిపెట్టింది. ఈ మహిళల టెన్నిస్ టోర్నీ డబుల్స్ విభాగంలో సహజ-కజికిస్థాన్‌కు చెందిన కులంబయేవ జోడీ 1-6, 7-5, 8-10తో కెనడాకు చెందిన అరియానా అర్సెనేల్ట్-కైలా క్రాస్ చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టింది. సింగిల్స్ విభాగంలో క్వార్టర్స్‌లోనే నిష్క్రమించిన సహజ డబుల్స్ మాత్రం ఫైనల్‌కు చేరింది.

# డేవిస్ వరల్డ్ కప్‌లో భారత్ వరుస పరాజయం

## స్వీడన్ చేతిలో ఆరోసారి ఓటమి



**ఢిల్లీ:** డేవిస్ వరల్డ్ కప్ టోర్నీలో భారత్ జట్టుకు నిరాశాజన ఫలితం ఎదురైంది. డేవిస్ కప్ ప్రపంచ టీమ్ టెన్నిస్ వరల్డ్ గ్రూప్-1లో పోటీపడ్డ భారత్ టీమ్ పరాజయాన్ని మూటగట్టుకుంది. స్వీడన్ జట్టుతో స్టాక్‌హోమ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ జట్టు 0-4తో ఓటమి పాలైంది. డేవిస్ కప్ టోరీర్న చరిత్రలో స్వీడన్ జట్టు చేతిలో భారత్ జట్టుకు ఇది వరుసగా ఆరో పరాజయం కావడం గమనార్హం. స్వీడన్‌తో పోటీ పడ్డ ఆరు సార్లూ భారత్ టెన్నిస్ క్రీడాకారులు ఓడిపోయింది. అయితే ఈసారి మాత్రం భారత్ ఆటగాళ్లు నాలుగు మ్యాచ్‌లు ఆడినా కనీసం ఒక్క సెట్ కూడా గెలవలేకపోయారు. తొలిరోజు రెండు సింగిల్స్ మ్యాచ్‌ల్లో భారత్ క్రీడాకారులు ఓటమిపాలయ్యారు. ఫలితంగా తదుపరి దశకు అర్హత పొందాలంటే మూడు మ్యాచ్‌ల్లోనూ అంటే డబుల్స్, రెండు రివర్స్ సింగిల్స్‌లో భారత్ ప్లేయర్లు తప్పనిసరిగా గెలావాల్సి ఉంది. అయితే డబుల్స్ మ్యాచ్‌లో బాలాజీ-రామ్‌కుమార్ రామనాథన్ జోడీ 3-6 4-6తో ఆంద్రీ గోరాన్సన్-ఫిలప్ బెర్గెవి జంట చేతిలో ఓటమి పాలైంది. తాంతో స్వీడన్ జట్టు 3-0తో విజయాన్ని ఖరారు చేసుకుని వరల్డ్ గ్రూప్ క్వాలిఫయర్స్‌కు అర్హత పొందింది. ఫలితం లేకపోవడంతో నాలుగో మ్యాచ్‌గా జరిగిన నామమాత్రమైన సింగిల్స్‌లో జాతీయ మాజీ ఛాంపియన్ సిద్దార్ధ్ విశ్వకర్మను బరిలోకి దించారు. డేవిస్ కప్‌లో తొలిసారి భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధార్ధ్ 2-6, 2-6తో ఇలియాస్ యామెర్ చేతిలో ఓడిపోయాడు. ఈ పరాజయంతో భారత్ జట్టు వచ్చే ఏడాది డేవిస్ కప్ వరల్డ్ గ్రూప్-1లో చోటు సంపాదించేందుకు ప్లే ఆఫ్ దశ మ్యాచ్‌లు ఆడనుంది.

# ఉచ్చు బిగించిన విప్రో..

**ముంబై, సెప్టెంబర్ 16:** ప్రపంచ వ్యాప్తంగా మాంద్యం ఛాయలు దాదాపుగా చివరి అంకానికి చేరాయి. ఈ వారం జరగనున్న ఫెడ్ సమావేశంలో వడ్డీరేట్ల తగ్గింపు ఉంటుందనే ఊహాగానాలు ఉన్నాయి. ఇది ఐటి రంగం పునరుద్ధరణను సూచిస్తోంది. గ్లోబల్ మార్కెట్లు తిరిగి గాడిన పడతాయనే సంకేతాలు ఇప్పటికే మొదలయ్యాయి. దీంతో ఐటి కంపెనీలు సైతం తిరిగి భారీగా రిక్రూట్‌మెంట్స్ కొనసాగిస్తున్నాయి. ఇదే సమయంలో టెక్ కంపెనీలు కూడా కఠినంగా వ్యవహరిస్తున్నాయి. భారతీయ టెక్ దిగ్గజసంస్థలు తమ ఉద్యోగులకు కరోనా సమయంలో అందించిన వర్క్ ఫ్రమ్ హోమ్ సౌలభ్యాన్ని ఇప్పటికే తొలగించగా, వ్యాపారాలు బూస్ట్ అవుతున్న వేళ ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు రప్పించేపనిలో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దేశీయ టాప్ టెక్ దిగ్గజాల్లో ఒకటిగా కొనసాగుతున్న విప్రో తన ఉద్యోగులను ఆఫీసులకు రప్పించేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలో టెక్కీలు ఆఫీసు నుంచి పనిచేయడాన్ని సెలవులకు లింక్ చేసింది. నివేదిక ప్రకారం బెంగళూరుకు చెందిన టెక్ మేజర్ తన సిబ్బందికి వారంలో కనీసం మూడు రోజులు కార్యాలయానికి హాజరుకావాలని లేదా హాజరుకాని రోజులకు లీవ్స్ కోల్పోయే ప్రమాదం ఉందని ఉద్యోగులకు మెయిల్ ద్వారా వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇంటి నుంచి పని చేసేందుకు ఉద్యోగుల అభ్యర్థనలకు అనుమతించవద్దని మేనేజ్‌మెంట్ హెచ్ఆర్ బృందానికి సెప్టెంబర్ మొదటి వారంలోనే ఆదేశాలు జారీచేసినట్లు నివేదికలు వెల్లడించాయి. హ్యూమన్ రిసోర్సెస్ టీమ్ వర్క్ ఫ్రమ్ హోమ్ అభ్యర్థనలను వెంటనే రద్దుచేయాలని, ఉద్యోగులను వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయానికి హాజరు కావాలనే విషయాన్ని అన్ని టీమ్స్‌కు మెయిల్ ద్వారా తెలిపినట్లు విప్రో ఉద్యోగి ఒకరు వెల్లడించారు. కొత్త పాలసీ ప్రకారం ఎవరైనా ఉద్యోగి వారంలో మూడు రోజులు ఆఫీసుకు హాజరుకాకపోతే అతడు పనిచేసినప్పటికీ, కార్యాలయంలో భౌతికంగా హాజరుకాని రోజును సెలవుగా పరిగణించబడతాయని స్పష్టంచేసింది.

# ఉద్యోగుల నిరసనతో వెనక్కి తగ్గిన సెబి..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** మార్కెట్ నియంత్రణ సెబి సెప్టెంబర్ 4న విడుదల చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంది. పని విధానంపై కొంతరు ఉద్యోగులు గళమెత్తగా, వారిపై బయటి వ్యక్తుల ప్రోద్బలం ఉందంటూ సెబి ఓ పత్రికా ప్రకటనను వెలువరించింది. దీనిపై ఉద్యోగులు నిరసన వ్యక్తం చేయడంతో వెనక్కి తగ్గింది. ఇకపై ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను అంతర్గతంగానే పరిష్కరించుకుంటామని, సదరు ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లు తాజాగా మరో ప్రకటనను విడుదల చేసింది. ఇటీవల ఉద్యోగ ప్రతినిధులతో సుహృద్భావ వాతావరణంలో సమావేశంలో జరిగిందని తాజా ప్రకటనలో సెబి పేర్కొంది. ఇకపై సంస్థకు సంబంధించిన అంతర్గత వ్యవహారాలు



నిర్ణీత సమయంలో అంతర్గతంగానే పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా నిర్ణయానికొచ్చినట్లు తెలిపింది. భారత సెక్యూరిటీ మార్కెట్‌ను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఘనత ఉద్యోగులకు దక్కుతుందని ఈ సందర్భంగా కొనియాడింది. ఉద్యోగుల సమస్యలపై అంతర్గతంగా పరిష్కరించుకునేం దుకు ఓ విధానం ఏర్పాటు చేయనున్న ట్లు తెలిపింది. సెబి చీఫ్ మాధబి పురీ బచ్‌పై వివాదాలు చుట్టుముట్టిన వేళ ఉద్యోగుల లేఖ ఒకటి బయటికొచ్చిన విషయం విదితమే. సెబి చీఫ్‌గా మాధబి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంస్థ పనివిధానం పూర్తిగా నాశనమైందని ఆరోపిస్తూ కేంద్ర ఆర్థిక శాఖకు కొందరు ఉద్యోగులు ఆగస్టులో లేఖ రాశారు. దీనికి సంబంధించిన వార్తలు మీడియాలో రావడంతో సెబి సెప్టెంబర్ 4న ఓ పత్రికా ప్రకటనను జారీచేసింది. బయటి వ్యక్తుల ప్రోద్బలం ఉందంటూ ఆరోపణలను ఖండిం చింది. దీనిపై భగ్గుమన్న ఉద్యోగులు మరుసటి రోజు ఉదయం సెబి కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసనకు దిగారు. ఆ ప్రకటనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సెబి నుంచి తాజా ప్రకటన వెలువడింది.

# వాణిజ్యం

## 150 మంది శాంసంగ్ ఉద్యోగులు అరెస్ట్

**చెన్నై, సెప్టెంబరు 16:** వేతనాలు పెంచాలని నిరసనకు దిగిన 150 మంది శాంసంగ్ ఉద్యోగులను సోమవారం అరెస్టు చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో కార్మికులు ర్యాలీ నిర్వహించాలని ముందుగా నిర్ణయించుకున్నారు. ఆదివారం రాత్రి మంజూరైన అనుమతులు చివరి నిమిషంలో రద్దు చేశారు. దాంతో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందచేసేందుకు దాదాపు 400కుపైగా కార్మికులు సోమవారం కాంచీపురం కలెక్టరేట్‌కు బయలుదేరారు. కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లిన 150 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. కార్మికులకు మద్దతుగా నిలిచిన ఇండియా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, సిఐటియూ నాయకుడు ముత్తు కుమార్‌ను కూడా అదుపులోకి తీసుకున్నట్లు కార్మికులుతెలిపారు. శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు



వేతన సవరణ కోరుతూ సమ్మెకు దిగారు. ఇప్పటికే సమ్మె ప్రారంభించి ఎనిమిది రోజులు అయింది. అయినా సంస్థ యాజమాన్యం స్పందించకపోవడంతో ర్యాలీ నిర్వహించాలని భావించి కలెక్టర్ అనుమతి కోరారు. చివరి నిమిషంలో అనుమతులు రద్దు చేశారు. సమ్మెలో పాల్గొన్న కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం, కాంచీపురంలోని శాంసంగ్ ప్లాంట్ ప్రారంభమైనప్పటి నుంచి ఇదే తొలి సమ్మె. స్థానికంగా ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్‌ల ఉత్పత్తి జరుగుతోంది. పీ ప్లాంట్‌లో దాదాపు 1,700 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారి వేతనాలు ఇతరసంస్థల్లోని అదేస్థాయి ఉద్యోగుల కంటే చాలాతక్కువగా ఉన్నాయి. 16 సంవత్సరాలుగా ఈకార్మికులకు ఎలాంటిరిజిస్టర్డ్ యూనియన్ లేదు. వేతనాలు సవరించాలని సంస్థకు ఎన్నిసార్లు లేఖలు రాసినా లాభం లేకుండా పోయింది. సంస్థ వేతనాలపై స్పందిం చకపోగా కార్మికులపై పనిభావం మోపుతోంది. శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ పేరుతో సమ్మెకు దిగాం. సంస్థలో 25 శాతం మంది అప్రెంటిస్ కార్మికులున్నారు అని తెలిపారు.

# బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రీమియం లిస్టింగ్




**ముంబై, సెప్టెంబరు 16:** బజాజ్ గ్రూపునకు చెందిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ స్టాక్ మార్కెట్‌లోకి ఘనంగా అడుగుపెట్టింది. సోమవారం లిస్టింగ్‌కు వచ్చిన కంపెనీ షేర్లు 114.29శాతం ప్రీమియంతో అదరగొట్టాయి. షేరు ఇష్యూ ధర రూ.70 కాగా, బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో రూ.150తో లిస్ట్ అయ్యింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1.07 లక్షలకు చేరింది. గతవారం ముగిసిన ఈ ఐపిఒకు విశేష స్పందన లభించింది. ఇష్యూలో భాగంగా రూ.6,560కోట్ల విలువైన 72,75,756 షేర్లను ఆఫర్ చేయగా, 46,27,48,43,832 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. వీటి విలువ రూ.3.8 లక్షల కోట్లు. ఏకంగా 63.6 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపిఓలో భాగంగా రూ.3,560 కోట్ల విలువైన తాజా షేర్లను కంపెనీ జారీ చేయగా, మరో రూ.3వేల కోట్లు విలువైన షేర్లను ఆఫర్ ఫర్‌సేల్ ద్వారా కంపెనీ మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్ విక్రయించింది. కొత్తగా ఇల్లు కొనుగోలు చేసే వారితో పాటు గృహాలు, కమర్షియల్ ప్రాపర్టీల పునరుద్ధరణకు ఈ కంపెనీ రుణ సదుపాయం కల్పిస్తూ ఉంటుంది. 2023-24పూర్తి సంవత్సరానికి బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రూ.1731 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రూ.1,258 కోట్లతో పోలిస్తే 38 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# పెరగనున్న 'ఇవి' టూవీలర్ వాటా

**ముంబై, సెప్టెంబరు 16:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం భారీగా పెరుగుతుంది. సాంప్రదాయ ఇంధన వాహనాల కొనుగోలు తగ్గిపోయి, ఇవిలను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా ఇవి టూవీలర్స్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. తాజాగా పెట్టుబడి బ్యాంకింగ్ సంస్థ జెఫరీస్ ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం 2026-27 నాటికి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనా వాటా 13 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో వీటివాటా 5శాతంగా ఉండగా, సబ్సిడీలు, కొత్త లాంచ్‌ల కారణంగా ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతుతో వీటి స్వీకరణ మరింత పుంజుకుంటుందని నివేదిక పేర్కొంది. వీటీ వాటా 2020-21లో కేవలం 0.4శాతం నుంచి 2023 ప్రారంభంలో 5.4శాతానికి పెరిగింది. అయితే తయారీదారులు తక్కువ ధరకు వాహనాలు లాంచ్ చేసినప్పటికీ, ప్రోత్సాహకాల తగ్గింపు కారణంగా గత 24 నెలల్లో చాలా వరకు వాటా 4-7శాతం మధ్యలో ఉందని జెఫరీస్ వెల్లడించింది. 2024లో 5శాతం, 2025లో 7శాతం, 2026లో 10శాతం, 2027లో 13శాతానికి పెరిగే అవకాశం ఉందని నివేదికలో పేర్కొంది. ఇటీవలే పబ్లిక్‌గా లిస్టెడ్ కంపెనీగా మారిన ఓలా ఎలక్ట్రిక్, భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల మార్కెట్‌లో ప్రబలమైన తయారీదారుగా




అవతరించింది. 2022-23లో దాని మార్కెట్ వాటా 21శాతం నుంచి 2023నాటికి 35 శాతానికిపెరిగింది. 2024-25లో 49శాతానికి చేరుతుందని నివేదికలో అంచనా వేశారు. దేశంలో ఎలక్ట్రిక్‌మొబిలిటీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్నిచర్యలుతీసుకుంటున్న నేపథ్యంలో ఇవిల అమ్మకాలు రాబోయేరోజుల్లో వేగంగా పెరుగుతాయని జెఫరీస్ తెలిపింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిసాయి. అమెరికా ఫెడ్ వడ్డీరేట్లు సవరించే అవకాశం ఉందన్న అంచనాలతో మన సూచీలు రాణించాయి. వడ్డీరేట్లు తగ్గించడం వల్ల విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరుగతాయన్న అంచనాలే ఇందుకు కారణం. దీంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ రికార్డు గరిష్టాల వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 82,985.33 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,832.82-83,184.34 పాయింట్ల మధ్య కదలాడిన సూచి చివరికి 97.84 పాయింట్ల లాభంతో 82,988.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 27.25 పాయింట్ల లాభంతో 25,383.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.88గా ఉంది. ఎన్‌టిపిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు రాణించాయి. బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్, టైటాన్ కంపెనీ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.81 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, రేట్ల కోత అంచనాల నేపథ్యంలో బంగారం దూసుకెళ్లింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.